శుక్రవారం
26-12-2025
హైదరాబాద్ ప్రచురణ
సంపుటి : 10, సంచిక : 95
పేజీలు : 8, వెల: రూ.5.00
Simultaneously published from
Hyderabad,Vijayawada, Visakapatnam,
Kurnool, Tirupathi, Karimnagar, Khammam
www.visalaandhra.com
స్థాపితం : 1952
విశాలాంధ్ర
VISALAANDHRA Regd No.VJ/042/2021-23
అక్షరాక్షరం అభ్యుదయం

హసీనా స్థానం నుంచి హిందూ నేత పోటీ

ఢాకా: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రాతినిధ్యం వహించిన గోపాల్‌గంజ్-3 స్థానం నుంచి ఓ హిందూ నేత పోటీకి సన్నద్ధమవుతున్నారు. న్యాయవాది గోవిందా చంద్ర ప్రామాణిక్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి నిలుస్తారు. బంగ్లాదేశ్ జాతీయ హిందూ మోహజోతే (హిందూ మహాకూటమి)లో కీలక సభ్యుడిగా ప్రామాణిక్ ఉన్నారు. ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారు. పార్టీల ఆదేశాలకు కట్టుబడి కొన్ని ప్రజా సమస్యలను ఎంపీలు లేవనెత్తలేరని, అలాంటి పరిస్థితి వద్దనే స్వతంత్ర పోటీకి సిద్ధమైనట్లు గోవిందా చంద్ర ప్రామాణిక్ వెల్లడించారు.

సౌదీ విమానానికి బాంబు బెదిరింపు

విశాలాంధ్ర-హైదరాబాద్: శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సౌదీ అరేబియా విమానయాన సంస్థ ఫ్లైనాస్‌కు చెందిన విమానంలో ఐదు ఆర్‌డీఎక్స్ బాంబులు అమర్చినట్లు బెదిరింపు ఈమెయిల్ రావడంతో అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆ విమానాన్ని అత్యవసరంగా శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండ్ చేయించారు. విమానం ల్యాండ్ అయిన వెంటనే ప్రయాణికులందరినీ సురక్షితంగా

- మిగతా 2 లో

కే-4 క్షిపణి పరీక్ష విజయవంతం

న్యూదిల్లీ: భారత్ మరో కీలక క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. సుమారు 3,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించే అణ్వాయుధ సామర్థ్య కే-4 క్షిపణిని ఐఎన్ఎస్ అరిఘాట్ జలాంతర్గామి నుంచి ప్రయోగించారు. విశాఖపట్నం తీరంలోని బంగాళాఖాతంలో అణు శక్తితో నడిచే జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాట్ నుంచి ఈ క్షిపణిని విజయవంతంగా పరీక్షించినట్లు రక్షణ శాఖ వర్గాలు మీడియాకు తెలిపాయి. అయితే అధికారికంగా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. కాగా గత ఏడాది ఐఎన్ఎస్ అరిఘాట్

- మిగతా 2 లో

మెరుగైన బంగ్లాదేశ్ నిర్మిద్దాం: తారిక్ రెహమాన్

ఢాకా: హింస, నిరసనలతో అస్థిరంగా మారిన బంగ్లాదేశ్ కోసం తన వద్ద కొత్త ప్రణాళిక ఉన్నదంటూ 17 ఏళ్ల తర్వాత సొంతగడ్డపై కాలుమోపిన బీఎన్‌పీ నేత తారిక్ రెహమాన్ ప్రకటించారు. తన కోసం పూర్వాంచల్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. 'మెరుగైన బంగ్లాదేశ్‌ను కలిసి నిర్మించుకుందాం. అందుకోసం నా దగ్గర ప్లాన్ ఉంది'. అని అన్నారు. తన తల్లి, మాజీ ప్రధాని ఖలీదా జియా అనారోగ్యంపై చింతన వ్యక్తం చేశారు. తాను లండన్‌లో ఉన్నాగానీ మనసంతా అమ్మ దగ్గరే ఉందని అన్నారు. '1971లో ఒకసారి... మళ్లీ 2024 జులైలో స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నాం. మెరుగైన

- మిగతా 2 లో

ఇదీ లోకం!

కమాన్..కమాన్..
స్పీడు..స్పీడు!

కర్నాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

▸ 9 మంది సజీవ దహనం ▸ బస్సును ఢీకొన్న లారీ...ఎగిసిన మంటలు

బెంగళూరు: కర్నాటకలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అధికవేగంతో అదుపు తప్పిన కంటైనర్ లారీ డివైడర్ దాటి ఎదురుగా వస్తున్న ట్రావెల్స్ బస్సును ఢీకొట్టింది. బస్సు డీజిల్ ట్యాంక్ వద్దే లారీ ఢీకొనడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడి బస్సు పూర్తిగా కాలిపోయింది. దీంతో బస్సులో 9 మంది సజీవ దహనమయ్యారు. వారంతా వెనుక భాగంలో ఉన్నవారే. సమాచారం అందుకున్న పోలీసులు, అధికారులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలు

- మిగతా 2 లో

బంగ్లాదేశ్‌లో దారుణం

▸ మరో హిందూ వ్యక్తిని కొట్టి చంపిన ఘటన
▸ దోపిడీలు చేస్తున్నాడని పోలీసుల ఆరోపణ

ఢాకా: అల్లర్లతో రగులుతున్న బంగ్లాదేశ్‌లో మరో దారుణం చోటుచేసుకుంది. మరొక హిందూ వ్యక్తిని కొట్టి చంపిన తాజా ఘటన వెలుగులోకి వచ్చింది. బంగ్లాదేశ్‌లోని రాజ్‌బరి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుందని స్థానిక మీడియా 'డెయిలీ స్టార్' పేర్కొంది. కొన్ని రోజుల్లోనే ఇద్దరు హిందూ వ్యక్తులను కొట్టి చంపడంపై బంగ్లాదేశ్‌లోని హిందువులు ఆందోళన చెందుతున్నారు. అమృత్ మొండల్ (29) అలియాస్ సామ్రాట్‌పై బుధవారం రాత్రి గ్రామస్థులు దాడి చేసినట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఘటనా స్థలికి చేరుకున్న సామ్రాట్‌ను స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ గురువారం వేకువజామున 2 గంటల సమయంలో మృతి చెందాడు. అసాంఘిక

- మిగతా 2 లో

ఒడిశాలో భారీ ఎన్‌కౌంటర్

మావోయిస్టు కీలకనేత గణేశ్ సహా ఆరుగురి మృతి

విశాలాంధ్ర-చింతూరు: ఒడిశాలోని కందమాల్ జిల్లాలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కీలక నేత, కేంద్ర కమిటీ సభ్యుడు పాకా హనుమంతు అలియాస్ గణేశ్ ఉయికే మృతి చెందాడు. భద్రతా దళాలతో జరిగిన ఎదురు కాల్పుల్లో గణేశ్‌తో పాటు మరో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. అందులో మహిళలు కూడా ఉన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, జిల్లాలోని గుమ్మా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్టు సమాచారం అందడంతో పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఆ సమ యంలో ఓ చోట మావోయిస్టులు ఎదురుపడగా పరస్పరం కాల్పులు చోటుచేసుకున్నాయి. మరణించిన వారిలో గణేశ్‌తోపాటు రాజేశ్ తివారీ, చమ్రు, రూప ఉన్నారు. హనుమంతు స్వస్థలం తెలంగాణలోని నల్గొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామం అని అధికారులు తెలిపారు. అతడు కీలకమైన కేంద్ర కమిటీ సభ్యుడు అని, హనుమంతుపై రూ.1.10 కోట్ల రివార్డు ఉందని చెప్పారు. కొన్ని రోజుల క్రితం ప్రభుత్వం రివార్డు ప్రకటించిందని వెల్లడించారు. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు నాయకులలో ఒకరైన హనుమంతు నేడు హతమయ్యాడని చెప్పారు. కాగా, ఘటనాస్థలిలో ఒక రివాల్వర్, పాయింట్ 303 రైఫిల్, ఒక వాకీ-టాకీ సెట్, రెండు ఐఎన్ఎస్ ఏఎస్ రైఫిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా, చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టుల కోసం భద్రతా బలగాల గాలింపు కొనసాగుతోంది. కంధమాల్, గంజాం జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో 20 స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్స్ (ఎస్ఓజీ) బృందాలు, రెండు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్‌పీఎఫ్) బృందాలు, ఒక బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బీఎస్‌ఎఫ్) దళాలతో కూడిన 23 బృందాలు మోహరించాయి.

నక్సల్ రహిత భారతదేశం దిశగా మైలురాయి: అమిత్‌షా

ఒడిశా ఎన్‌కౌంటర్‌ను నక్సల్ రహిత భారతదేశం దిశగా ఒక ముఖ్యమైన మైలురాయిగా కేంద్రం హోంమంత్రి అమిత్‌షా అభివర్ణించారు. "ఒడిశాలోని కంధమాల్‌లో జరిగిన ఒక భారీ ఆపరేషన్‌లో, కేంద్ర కమిటీ సభ్యుడు గణేశ్ ఉయికేతో సహా ఆరుగురు నక్సలైట్లు ఇప్పటివరకు హతమయ్యారు. ఈ కీలక విజయంతో, ఒడిశా నక్సలిజం నుండి పూర్తిగా విముక్తి పొందడానికి అంచున నిలిచింది. 2026 మార్చి 31వ తేదీలోపు నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని అమిత్ షా పోస్ట్ చేశారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుందని పునరుద్ఘాటించారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం

- మిగతా 2 లో

ఏఎంయూ క్యాంపస్‌లో టీచర్ దారుణ హత్య

పాయింట్ బ్లాంక్‌లో కాల్పులు జరిపిన ఇద్దరు దుండగులు

అలీగఢ్: ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ (ఏఎంయూ) క్యాంపస్‌లో ఓ స్కూలు టీచరును గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపారు. ఈ మేరకు పోలీసులు గురువారం వెల్లడించారు. మృతుడిని ఏఎంయూ అనుబంధ ఏబీకే యూనియన్ హైస్కూలు టీచర్ రావు దానిష్ అలీగా గుర్తించారు. హత్య వివరాలను వర్సిటీ ప్రొక్టర్ మహమ్మద్ వసీం అలీ వెల్లడించారు. బుధవారం రాత్రి కెనడీ ఆడిటోరియం వద్ద తన ఇద్దరు సహచరులతో కలిసి నడుచుకుంటూ వెళుతున్న దానిష్ అలీపై మాస్కులు ధరించిన ఇద్దరు దుండగులు పాయింట్ బ్లాంక్‌లో కాల్పులు జరిపారన్నారు. దానిష్ అలీ అక్కడికక్కడే కుప్పకూలిపోయారని, జవహర్ లాల్ నెహ్రూ మెడికల్ కాలేజి హాస్పిటల్‌కు తరలించినా ఫలితం దక్కలేదని, అప్పటికే ఆయన చనిపోయారని వైద్యులు ధ్రువీకరించారని ప్రొక్టర్ అన్నారు. దానిష్ అలీ తన దినచర్యలో భాగంగా రాత్రి 9 గంటలప్పుడు టీ తాగేందుకు ఏఎంయూ క్యాంటీన్‌కు వెళ్లిన సమయంలో ఈ దాడి జరిగిందన్నారు. కాల్పుల ఘటన క్యాంటీన్ వద్ద సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయింది కానీ చీకటి, మంచు కారణంగా ఫుటేజి స్పష్టంగా లేదని తెలిపారు. సమాచారం అందిన వెంటనే ఎస్ఎస్‌పీ నీరజ్ కుమార్

- మిగతా 2 లో

క్రీస్తు బోధనలు ఆచరణీయం

కూనంనేని సాంబశివరావు

విశాలాంధ్ర-కొత్తగూడెం అర్బన్: అహింసా, నీతి, సత్యం, ధర్మ గుణాలతో జీవించాలనే యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని గురువారం కొత్తగూడెం పట్టణం, పరిసర గ్రామాల్లోని అనేక చర్చిల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని క్రైస్తవ కుటుంబాలనుద్దేశించి మాట్లాడారు. సర్వ మతాల్లోని బోధకులు, ప్రవక్తలు, మహనీయులు ప్రజల్లో ఐక్యత, సోదర

- మిగతా 2 లో

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

విశాలాంధ్ర-హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితులందరినీ సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. ప్రణీత్‌రావు, భుజంగరావు, రాధాకిషన్‌రావు, తిరుపతన్నలను పిలిచిన సిట్... వారిని విచారిస్తున్నారు. గురువారంతో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ ముగియనుండటంతో అందరితో కలిపి దర్యాప్తు సిట్ దర్యాప్తు చేస్తోంది. అందులోభాగంగా ఇప్పటికే సిట్ అధికారి రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా సిట్ ఆఫీసుకు చేరుకున్నారు. గురువారంతో ప్రభాకర్ రావు 14 రోజుల విచారణ ముగియనుండగా... శుక్రవారం ఉదయం 10 గంటలకు పోలీస్ కస్టడీ నుంచి విడుదల కానున్నారు. అయితే 14 రోజుల కస్టడీలో ప్రభాకర్‌రావు ఏం చెప్పారనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి అనేక ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానం చెప్పనట్లు తెలుస్తోంది. అంతేకాకుండా ఈ కేసుకు సంబంధించి పెన్ డ్రైవ్‌ను సిట్ అధికారులు కీలక ఆధారంగా భావించారు. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్‌గా పని చేసిన కాలంలో పెన్ డ్రైవ్‌లో ట్యాపింగ్ వివరాలు స్టోర్ చేసినట్లు సిట్ గుర్తించింది. ఈ పెన్ డ్రైవ్ డేటాను ప్రభాకర్ రావు ముందు పెట్టి మరీ సిట్ విచారణ చేసింది. అయితే 6 వేల ఫోన్ నంబర్లు ఉన్నప్పటికీ పెన్ డ్రైవ్‌పై ప్రభాకర్ రావు ఎలాంటి జవాబు ఇవ్వనట్లు సమాచారం.

రేవంత్‌కు కమీషన్లు కొట్టుడే తెలుసు

హరీశ్‌రావు వ్యంగ్యాస్త్రాలు

విశాలాంధ్ర-హైదరాబాద్: క్రైస్తవుల సంక్షేమానికి గత కేసీఆర్ సర్కార్ ఎంతగానో కృషి చేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ అన్ని మతాలను గౌరవించారని, తమ ప్రభుత్వంలో క్రిస్మస్ సందర్భంగా రెండు రోజుల పాటు సెలవులు ఇచ్చామని, క్రిస్మస్ కిట్టు, బతుకమ్మ చీరలు, రంజాన్ తోఫాను తమ ప్రభుత్వంలో అందించామని తెలిపారు. కానీ కాంగ్రెస్ సర్కార్ మాత్రం క్రిస్మస్ కిట్టు ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో హరీశ్ రావు పాల్గొని అందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆనవాయితీగా క్రిస్మస్ వేడుకల్లో ఇక్కడ పాల్గొంటున్నానని, ఏసుప్రభువు ఎంతో మంచి సందేశాన్ని ప్రపంచానికి అందించారని అన్నారు. అలాగే పట్టణంలోని నాసార్‌పుర అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో హరీశ్ రావు పాల్గొన్నారు. విద్యార్థులకు పెట్టే గుడ్లు, బియ్యాన్ని పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తాము పాత బియ్యం ఇచ్చామని, అయితే ఇప్పుడు కొత్త బియ్యం ఇస్తున్నారని... అన్నం మెత్తగా ముద్దలుగా అవుతుందని చెబుతున్నారని అన్నారు. పిల్లలు చలితో చాలా ఇబ్బందులు

- మిగతా 2 లో

మూడేళ్లలో రూ.80 వేల కోట్ల వ్యాపారం

▸ 33 కంపెనీల కొనుగోలు
▸ దిగ్భ్రాంతి కలిగిస్తున్న అదానీ గ్రూప్ లావాదేవీలు
▸ అవినీతి ఆరోపణలెదుర్కొన్న సమయంలోనే అధికం

న్యూదిల్లీ: ప్రజా సంక్షేమాన్ని విస్మరించి... అదానీ, అంబానీ వంటి కార్పొరేట్లకు ప్రయోజనం కలిగించేందుకే కేంద్రంలోని మోదీసర్కారు వ్యవహరిస్తోందన్న వామపక్షాలు దుయ్యబడుతున్న క్రమంలో గత మూడేళ్లలో అదానీ గ్రూప్ వ్యాపార లావాదేవీలను పరిశీలించినట్లయితే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే. ఎందుకంటే జనవరి 2023 నుంచి అదానీ గ్రూప్ తన వివిధ వ్యాపారాలలో 33 కంపెనీలను కొనుగోలు చేసింది. వీటి విలువ దాదాపు రూ.80 వేల కోట్లు (9.6 బిలియన్ డాలర్లు). ఈ కొనుగోళ్లన్నీ అదానీ గ్రూప్‌పై తీవ్రమైన మోసపూరిత ఆరోపణలను వచ్చిన సమయంలో జరగడం విశేషం. అనంతర కాలంలో కంపెనీ ఎటువంటి సంక్షోభాన్ని

- మిగతా 2 లో

సామరస్యమా! విద్వేషమా!

▸ ఓ పక్క చర్చిలో మోదీ ప్రార్థనలు
▸ మరో పక్క క్రైస్తవులపై 'కాషాయ' దాడులు
▸ ప్రధాని క్రిస్మస్ సందేశం హింసేనా? ప్రతిపక్షాల విమర్శ

న్యూదిల్లీ: దేశవ్యాప్తంగా క్రైస్తవ సోదరులు ఉత్సాహంగా క్రిస్మస్ వేడుకలు చేసుకుంటుంటే కాషాయ మూకలు వారి సంతోషానికి భంగం కలిగించే పని చేశారు. వేడుకలను అడ్డుకున్నారు. మనుస్మృతి, వేదాలు మన సంప్రదాయం... క్రిస్మస్ కాదంటూ తమదైన వాదన వినిపించారు. క్రిస్మస్ సందర్భంగా అలంకరణలను ధ్వంసం చేశారు. మరోపక్క తమది సామరస్య పాలన అని చెప్పుకునేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నించింది. క్రిస్మస్ సందర్భంగా న్యూదిల్లీలోని ది కేథడ్రల్ చర్చ్ ఆఫ్ ది రిడెంప్షన్‌కు వెళ్లి, అక్కడ ఉదయం సేవలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్శనను సర్వమత సామరస్యం, దేశ వైవిధ్యతపై గౌరవంగా చిత్రీకరించుకునే ప్రయత్నాన్ని కమలనాథులు చేశారు. కానీ దేశమంతటా క్రైస్తవులపై ద్వేషం, హింసాత్మక వాతావరణం ఉండటాన్ని రాజకీయ ప్రత్యర్థులు, క్రైస్తవ మత పెద్దలు ఎత్తి చూపారు. మోదీ ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని దుయ్యబట్టారు. మోదీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న వేళ దేశంలో క్రైస్తవులపై దాడులు ఆందోళనకర సందేశాన్ని ఇస్తున్నదని ప్రతిపక్ష నాయకుడు, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మోదీ ఇచ్చే క్రిస్మస్ సందేశం ఏమిటి... ప్రేమ? శాంతి? దయ? సామరస్యం? సౌభ్రాతృత్వం? ఏమిటి అంటూ టీఎంసీ నేత డెరెక్ ఓ బ్రెయిన్ ప్రశ్నించారు. మోదీ గురువారం ఉదయం క్రిస్మస్ సేవలో పాల్గొన్నారు. మతాధికారులతో మాట్లాడారు. ఈ సేవ 'ప్రేమ, శాంతి, కరుణ' సందేశమిచ్చారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పేర్కొన్నారు. అయితే దేశవ్యాప్తంగా క్రైస్తవులు, చర్చిలపై దాడులు, హింస, బెదిరింపులపై క్రైస్తవ సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు మండిపడ్డాయి. ఈ దాడులకు పాల్పడిన మతతత్వవాద సంఘాలపై చర్యలను కాథలిక్ బిషప్స్ కాన్ఫరెన్స్ ఆఫ్ ఇండియాతో సహా విమర్శకులు డిమాండ్ చేశారు.

బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మత హింస గణనీయంగా పెరిగిందన్నారు. ప్రధాని మోదీ చర్చిల సందర్శనలను స్వాగతిస్తున్నాం కానీ దేశంలోని క్రైస్తవులందరికీ భద్రత- మత స్వేచ్ఛకు హామీ ఇవ్వాలని కోరారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడం కోసం నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదిలావుంటే, ఉత్తరప్రదేశ్, చత్తీస్‌గఢ్, కేరళ తదితర రాష్ట్రాల్లో హిందూత్వ మూకలు వీరంగం సృష్టించాయి. చర్చిల ఎదుట హనుమాన్ చాలీసా పఠనం చేపట్టడమే కాకుండా బెదిరింపులకు దిగాయి. క్రిస్మస్ వేడుకలను అడ్డుకుంటూ విద్వేషాన్ని రెచ్చగొట్టాయి. ఉత్తరప్రదేశ్ బరేలీ జిల్లాలో, కేరళలోని కొన్ని పాఠశాలల యాజమాన్యాలను మతోన్మాదాలు బెదిరించారు. బరేలీ జిల్లాలో కంటోన్మెంట్ ప్రాంతంలోని ప్రముఖ బిషప్ కాన్రాడ్ స్కూల్ ప్రాంగణంలోని చర్చి వద్దకు బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు నిరసనకు దిగారు. పోలీసుల సమక్షంలోనే చర్చి ఎదుట హనుమాన్ చాలీసా పఠించారు. 'జై శ్రీరామ్' నినాదాలు ఇచ్చారు. చర్చిలో ప్రార్థనల సాకుతో మత మార్పిడులు చేస్తున్నారని ఆరోపించారు. క్రిస్మస్ సందర్భంగా నిర్వహించే

- మిగతా 2 లో

పర్యావరణ సమతుల్యతపై కేంద్రం దాడి

పర్యావరణ పరిరక్షణ చట్టాలను బలహీనపరచడం ద్వారా మోదీ సర్కారు పర్యావరణ సమతు ల్యతపై నిర్ణయాత్మక దాడిని చేస్తోం దని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఆరావళి పర్వతాలపై కేంద్రం ఇచ్చిన కొత్త పునర్నిర్వచనం ప్రకారం 90 శాతం కంటే ఎక్కువ ప్రాంతాలకు రక్షణలో ఉండవని... పైగా ఆ పర్వత శ్రేణులను మైనింగ్, రియల్ ఎస్టేట్, ఇతర కార్యకలాపాలకు ఉపయోగించవచ్చని తెలిపింది.

5 లో

17 ఏళ్ల తర్వాత స్వదేశానికి తారిక్ రెహమాన్

ఢాకా: మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) తాత్కాలిక చైర్మన్ తారిక్ రెహమాన్ 17 ఏళ్ల తర్వాత స్వదేశంలో కాలు మోపారు. ఆయన గురువారం రాజధాని ఢాకా వచ్చారు. రెహమాన్‌కు స్వాగతం పలికేందుకు ఆయన కుటుంబ సభ్యులకు ఢాకా విమానాశ్రయానికి చేరుకున్నారు. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ మద్దతుదారులు కూడా విమానాశ్రయం వద్ద ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు 2026, ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాని రేసులో తారిక్ రెహమాన్ ముందు వరుసలో ఉన్నారు. ఆయన 2008 నుంచి లండన్‌లో ఉన్నారు. తల్లి ఖాలిదా జియా తీవ్ర అనారోగ్యంతో వెంటిలేటర్‌పై ఉండటంతో రెహమాన్ బంగ్లాదేశ్ వచ్చారు. అయితే ఎన్నికలకు నెల రోజుల ముందు ఆయన రాకకు ప్రాధాన్యత ఏర్పడింది. గతంలో షేక్ హసీనా హయాంలో రెహమాన్‌పై అవినీతి కేసులు నమోదయ్యాయి. ఆయన దోషిగా కూడా తేలారు. 2007లో అరెస్టు అయ్యారు. జైలులో అనారోగ్యానికి గురైన ఆయనకు వైద్యం కోసం బెయిల్ ఇచ్చారు. మెరుగైన చికిత్స కోసం రెహమాన్ లండన్ వెళ్లారు. 2008 నుంచి అక్కడే ఉన్నారు. అక్కడ నుంచే బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ కార్యకలాపాలు పర్యవేక్షిస్తున్నారు. బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతల దృష్ట్యా ఢాకాలో హైఅలర్ట్ కొనసాగుతోంది. రెహమాన్ కోసం మూడు లక్షల మంది బీఎన్‌పీ మద్దతుదారులు పది ప్రత్యేక రైళ్లలో ఢాకాకు చేరుకున్నట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. ఈ పరిస్థితుల్లో జమాత్, బీఎన్‌పీ మధ్య ఘర్షణకు అవకాశం ఉండొచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఇదిలావుంటే, 6,314 రోజుల తర్వాత బంగ్లాదేశ్ గడ్డపై కాలు మోపానంటూ రెహమాన్ ఓ పోస్టు పెట్టారు. కుటుంబ సమేతంగా స్వదేశానికి చేరుకున్నారు. అయితే ఆయన రావడం భారత్‌కు కలిసి వస్తుందా అన్న చర్చ ప్రస్తుతం మొదలైంది. షేక్ హసీనా నాయకత్వంలో రెండు దేశాల మధ్య సాన్నిహిత్యం ఉండేది కానీ యూనస్ హయాంతో సంబంధాలు బీటలువారాయి. భారత్‌కు దూరంగా, పాక్‌కు దగ్గరగా యూనస్ సర్కారు వ్యవహరిస్తోంది. ఈ పరిణామాల క్రమంలో బంగ్లాదేశ్‌లో బీఎన్‌పీ అధికారంలోకి వస్తే పరిస్థితులు మారుతాయని, భారత్‌లో బంధం మెరుగవుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు రెహమాన్ రావడం పార్టీ కార్యకర్తల్లో జోష్ నింపింది. 'ఢిల్లీ... రావల్పిండి కాదు. బంగ్లాదేశ్ ముందు' అని పిలుపునిచ్చిన రెహమాన్.... భారత్, పాక్‌తో సమదూరం పాటించవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

కువైట్ వీసాలపై కొత్త ఫీజులు

దుబాయ్: కువైట్‌లో పర్యటించడం (విజిటింగ్), ప్రవేశించడం (ఎంట్రీ) కోసం వీసాలపై కొత్త ఫీజులు అమలయ్యాయి. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ఇటీవల జారీ అయింది. ఈనెల 23వ తేదీ నుంచి వీసాలపై నెలకు 10 కువైటీ దినార్ల ఫీజు చెల్లించాలని ఆదేశాలు పేర్కొన్నాయి. కొత్త నిబంధనలు విజిటర్లు, ఇన్వెస్టర్లు, ఉద్యోగులు, రెసిడెంట్స్‌కు వర్తిస్తాయని కువైట్ హోం శాఖ తెలిపింది. వీసా కేటగిరీల్లో నివాస ప్రక్రియను క్రమబద్ధీకరించే లక్ష్యంతో ఈ ఫీజులు విధించినట్లు వెల్లడించింది. విదేశీయులు తమ జననాల్ని నమోదు చేసుకోవడానికి 4 నెలల సమయం ఇచ్చారు. అది దాటితే జరిమానాలు విధించనున్నారు. మొదటి నెలలో రోజుకు 2 కువైటీ దినార్లు... అనంతరం రోజుకు 4 కువైటీ దినార్లు చెల్లించాల్సి ఉంటుందని అధికార ఉత్తర్వులు పేర్కొన్నాయి. ఇంటి పనివారికి సంబంధించిన నిబంధనలను కూడా క్రమబద్ధీకరించారు. 21-60 మధ్య వయస్సు ఉండాలని, యజమాని అభ్యర్థన మేరకు ప్రవేశ అనుమతులు జారీ అవుతాయని ఉత్తర్వులు వెల్లడించాయి. రెసిడెన్సీ పర్మిట్‌గల వర్కర్లకు 4 నెలల అనుమతి ఉంటుంది. ఆ తర్వాత స్పాన్సర్ ... ఆబ్సెన్స్ పర్మిట్ కోసం దరఖాస్తు చేయాలి... లేదంటే రెసిడెన్సీ రద్దవుతుందని ఉత్తర్వులు వెల్లడించాయి.

పెరూ అధ్యక్ష బరిలో 34 మంది

లిమా: పెరూ రాజకీయ అనిశ్చితి వేళ అధ్యక్ష ఎన్నికలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఏకంగా 34 మంది ఈ అత్యున్నత పదవి కోసం పోటీకి సిద్ధం కావడం ఒక రికార్డు. 2026లో జరగబోయే అధ్యక్ష ఎన్నికలకు 34 మంది అభ్యర్థిత్వాన్ని నమోదు చేసుకున్నట్లు ఎలక్టోరల్ ఆఫీసు తాజాగా వెల్లడించింది. 2026, ఏప్రిల్ 12న ఎన్నికలు జరుగుతాయి. అభ్యర్థుల్లో ప్రముఖ హాస్యకారుడు, మాజీ సాకర్ క్రీడాకారుడు, మాజీ అధ్యక్షుడు అల్బెర్టో ఫుజిమోరి కుమార్తె కైకో ఫుజిమోరి వంటి వారున్నారు. ఫుజిమోరి నాల్గోసారి పోటీకి సిద్ధమయ్యారు. 2021లో జరిగిన చివరి అధ్యక్ష ఎన్నికల్లో 18 మంది పోటీ చేశారు. కాగా, వచ్చే ఏడాది మార్చి 14న అభ్యర్థుల తుది జాబితా విడలవుతుందని ఎన్నికల అధికారి రాబర్టో బుర్నియో తాజా విలేకరుల సమావేశంలో తెలిపారు. అభ్యర్థల విషయంలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా తమ దృష్టికి తేవచ్చన్నారు. అభిశంసనలు, రాజీనామాలు, అవినీతి ఆరోపణలతో అధ్యక్షుల పదవీ కాలం ఇటీవలకాలంలో కోతపడింది. పదవీ కాలం పూర్తి కాకుండానే బాధ్యతల్లో నుంచి తప్పుకున్న వరుసగా ఆరవ అధ్యక్షులుగా దీనా బొలువర్టే నిలిచారు. పూర్తి పదవి కాలం అనుభవించిన చివరి అధ్యక్షుడిగా ఓలాంటా హుమాలా ఉన్నారు. ఆయన 2011-16 వరకు పదవిలో ఉన్నారు. ఆయనకు ఈ ఏడాది మనీలాండరింగ్ కేసులో 15ఏళ్ల శిక్ష పడింది.

క్రీస్తు బోధనలు ఆచరణీయం

(మొదటిపేజీ తరువాయి)

భావం, శాంతి సమాజం కోసమే బోధిస్తారని తెలిపారు. అన్ని మతాల గమ్యం సమాజంలో శాంతిని నెలకొల్పి మానవ సంబంధాలను మెరుగుపర్చడమేనన్నారు. పండుగ సందర్భంగా క్రైస్తవ కుటుంబాలు పేదలకు తమవంతు సహకారం అందించి... కులమతాలకతీతంగా అందరినీ చర్చిలకు ఆహ్వానించి మతసామరస్యాన్ని చాటడం అభినందనీయమన్నారు. ఇలాంటి ఆచారాన్ని భవిష్యత్‌లో కొనసాగించాలని కోరారు. సమాజంలో శాంతిని, పేదల ప్రగతిని నెలకొల్పేందుకు చర్చిలు, క్రైస్తవ మిషనరీలు దోహదపడుతున్నట్లు చెప్పారు. చర్చిల పాస్టర్ల సంక్షేమ కోసం ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు ప్రకటించి అమలు చేయాలని సూచించారు. ఉత్సవాలకు ఆహ్వానించిన చర్చి కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కూనంనేని వెంట సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.వీరస్వామి, దుర్గారాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి ఉన్నారు.

'బోండీ' వీరుడికి శౌర్య పురస్కారం

సిడ్నీ: ఆస్ట్రేలియా, సిడ్నీలో యూదుల ఉత్సవంపై దాడి జరిగినప్పుడు తన ప్రాణాలను లెక్కచేయకుండా ముష్కరులను పోరాడి, గాయపడిన అహ్మద్ అల్ అహ్మద్‌ను అక్కడి ప్రభుత్వం శౌర్య పురస్కారం ప్రకటించింది. ఈనెల 14న బోండీ బీచ్‌లో జరిగిన కాల్పుల క్రమంలో గాయపడిన అహ్మద్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు అరుదైన గౌరవం అందిస్తూ ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. సాహసోపేతంగా ఉగ్రవాదిని నిలువరించేందుకు ప్రయత్నించిన అహ్మద్‌కు గో ఫండ్ మీ అనే సంస్థ 2.5 మిలియన్ డాలర్లు (రూ.14.84 కోట్లు) నజరానా అందించింది. ఆసుపత్రిలో అహ్మద్‌ను కలిసి చెక్కును సంస్థ ప్రతినిధులు అందజేశారు. ప్రపంచవ్యాప్తంగా 43 వేల మంది దాతల నుంచి ఈ డబ్బు సేకరించినట్లు తెలిపారు. వారికి అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు.

భారత్-చైనా బంధానికి
అమెరికా అడ్డుపుల్లలు

బీజింగ్: భారత్‌తో తమ బంధాన్ని చెడగొట్టేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని చైనా ఆరోపించింది. రెండు దేశాల మధ్య రక్షణ విధానానికి అడ్డుపుల్లలు పెడుతోందంటూ గురువారం ఒక ప్రకటనలో బీజింగ్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ పేర్కొన్నారు. అమెరికా, భారత్ మధ్య బంధం మరింత బలపడకుండా భారత్‌తో సరిహద్దు వివాదాలను పరిష్కరించుకోవాలని చైనా భావిస్తున్నట్లు వెల్లడించారు. వ్యూహాత్మకంగా, దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉండే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటామని తెలిపారు. సరిహద్దు వివాదం భారత్, చైనాకు సంబంధించిన అంశమని,, ఇందులో వేరొకరి జోక్యాన్ని ఒప్పుకోమని తేల్చిచెప్పారు. అమెరికా, భారత్ బంధం బలపడకుండా నివారించడం కోసం ద్వైపాక్షిక సంబంధాలను సుస్థిరపర్చుకోవడం కోసం ఉద్రిక్తతలు తగ్గించేందుకు చైనా ప్రయత్నించవచ్చు అంటూ పెంటగాన్ ఇటీవల నివేదిక ఇచ్చింది.

షేక్ హసీనా పార్టీపై నిషేధం

ఢాకా: బంగ్లాదేశ్‌లో అనిశ్చితి వేళ అక్కడి ఆపద్ధర్మ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీని నిషేధించింది. దీంతో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఈ పార్టీ కోల్పోయింది. అవామీ లీగ్ విషయంలో ప్రభుత్వ వైఖరి స్పష్టంగా ఉందని ప్రధాన సలహాదారునికి ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఆలం తెలిపారు. ఈ విధంగా ఓ పార్టీని ఎన్నికల్లో పోటీ చేయనివ్వకుండా నిషేధించడమన్న 1971 తర్వాత బంగ్లాదేశ్ చరిత్రలో మొదటిసారి జరిగింది. కాగా, తీవ్ర అనారోగ్యంతో ఉన్న మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ తాత్కాలిక చైర్మన్ తారిక్ రెహమాన్ దాదాపు 17 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్‌కు తిరిగొచ్చిన వేళ యూనస్ ప్రభుత్వం ఈ మేరకు ప్రకటన విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది.

రేవంత్‌కు కమీషన్లు కొట్టుడే తెలుసు

(మొదటిపేజీ తరువాయి)

పడుతున్నారని... దుప్పట్లు పంపిణీ చేశామని, కానీ ఐదు నెలల నుంచి విద్యార్థులకు కాస్మొటిక్ చార్జీలు రావడం లేదని తెలిపారు. మెస్ బిల్లులు ఐదు నెలల నుంచి ఎందుకు రావడం లేదని రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గ్రీన్ చానెల్ ద్వారా డబ్బులు ఇస్తామని చెప్పారని... ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. 20 శాతం కమీషన్ ఇచ్చే వాళ్లకు డబ్బులు విడుదల చేస్తున్నారని, కమీషన్ ఇవ్వని వాటికి డబ్బులు ఇవ్వడం లేదని హరీశ్ రావు ఆరోపించారు. రేవంత్‌రెడ్డి చిల్లర మాటలు మాని పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి దగ్గరే విద్యాశాఖ ఉండి కూడా అనాథ పిల్లలకు అన్నం పెట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి మళ్లీ గెలుస్తానని శపథాలు చేస్తున్నారని విమర్శించారు. కమీషన్లు కొట్టుడు... చిల్లర మాటలు మాట్లాడటం... పార్టీలు మారడం... సీట్లు కొనడం మాత్రమే రేవంత్ రెడ్డికి అలవాటని మండిపడ్డారు.

టాంజానియాలో హెలికాప్టర్ కూలి ఐదుగురి మృతి

దొడోమా: ఆఫ్రికాలోనే ఎత్తైన శిఖరం కిలిమంజారో పర్వతంపై హెలికాప్టర్ కుప్పకూలింది. ఐదుగురు మరణించారు. ఈ మేరకు టాంజానియా పౌర విమానయాన శాఖ ప్రకటించింది. పర్వతంలోని బరాపు శిబిరం సమీపంలో ఈ ఘటన జరిగినట్లు తెలిపింది. మృతుల్లో గైడ్, వైద్యుడు, పైలట్, ఇద్దరు విదేశీ పర్యాటకులు ఉన్నట్లు పేర్కొంది. సమాచారం అందించిన వెంటనే అధికారులు అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారని ప్రకటన వెల్లడించింది. కిలిమంజారో పర్వతం సముద్ర మట్టానికి 6,000 మీటర్ల ఎత్తులో ఉంటుంది. ఏటా 50 వేల మంది పర్యాటకులు ఈ పర్వతాన్ని అధిరోహిస్తారు. తాజా ఘటనపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.

సౌదీ విమానానికి బాంబు బెదిరింపు

(మొదటిపేజీ తరువాయి)

బయటకు దింపి ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. విమానాశ్రయ పరిసరాలను పూర్తిగా భద్రతా వలయంలోకి తీసుకుని, అనుమానా స్పద కదలికలు జరగకుండా కట్టుదిట్ట చర్యలు అమలు చేశారు. సమాచారం అందుకున్న బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో పాటు ఇతర భద్రతా బృందాలు విమానాన్ని పూర్తిస్థాయిలో తనిఖీ చేస్తున్నాయి. ప్రయాణికులు, విమాన సిబ్బందికి ఎలాంటి ప్రమాదం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటన కారణంగా కొంతసేపు విమానాశ్రయంలో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, ఇతర విమానాల రాకపోకలపై కూడా స్వల్ప ప్రభావం పడింది. తనిఖీలు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విమానాశ్రయ అధికారులు తెలిపారు.

ఒడిశాలో భారీ ఎన్‌కౌంటర్

(మొదటిపేజీ తరువాయి)

ఎటువంటి చర్చలు జరపదని, ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామని తెలిపారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని, ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు.

బంగ్లాదేశ్‌లో దారుణం

(మొదటిపేజీ తరువాయి)

కార్యకలాపాలు, డబ్బులు వసూలు చేయడం కోసం 'సామ్రాట్ బహిన్' పేరిట సామ్రాట్ ఓ క్రిమినల్ గ్యాంగ్‌ను నడుపుతున్నాడని పోలీసులు తెలిపారు. ఒక హత్యానేరం సహా రెండు కేసులు అతడిపై ఉన్నాయని పేర్కొన్నారు. షేక్ హసీనా దేశం వీడిన తర్వాత సామ్రాట్ కొద్ది రోజులు అజ్ఞాతం గడిపాడని, ఇటీవలే గ్రామానికి తిరిగి చేరుకున్నాడని వెల్లడించారు. బుధవారం రాత్రి అదే గ్రామానికి చెందిన షాహిదుల్ ఇస్లామ్ ఇంటికెళ్లి డబ్బు డిమాండ్ చేయడంతో, కుటుంబ సభ్యులు గట్టిగా కేకలు వేశారని, దీంతో గ్రామస్థులు సామ్రాట్‌ను చుట్టుముట్టి దాడికి పాల్పడ్డారని తెలిపారు. గ్యాంగ్‌లోని ఇతర అనుచరులు పారిపోయారని, మొహమ్మద్ ఒక్కడే తమకు చిక్కాడని పేర్కొన్నారు. కాగా మైమెన్‌సింగ్‌లోని భలుకాలో 27 ఏళ్ల హిందూ వస్త్ర కార్మికుడు దిపు చంద్ర దాస్‌ను కొట్టి చంపిన కొద్ది రోజుల్లోనే మరో హిందూ వ్యక్తి సామ్రాట్‌ను జనం కొట్టి చంపారు. వరుస సంఘటనల నేపథ్యంలో బంగ్లాదేశ్‌లోని హిందువులు ఆందోళన చెందుతున్నారు.

సంగారెడ్డిలో జంట హత్యల కలకలం

విశాలాంధ్ర-హైదరాబాద్: జంట హత్యల ఘటన సంగారెడ్డి జిల్లాలో కలకలం సృష్టించింది. జిల్లాలోని తెల్లాపూర్ ప్రాంతంలో చోటుచేసుకున్న ఈ జంట హత్యలు మొత్తం జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వివరాల్లోకి వెళ్తే.. మహిళతో పాటు 13 ఏళ్ల బాలుడిని శివరాజ్ అనే వ్యక్తి హత్య చేశాడు. అనంతరం ఆయన తన గొంతు కోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఐదు రోజుల క్రితం తెల్లాపూర్‌కు శివరాజ్, చంద్రకళ అనే ఇద్దరు వచ్చి తమను తాము భార్యాభర్తలుగా పరిచయం చేసుకున్నారు. వీరితో పాటు 13 ఏళ్ల బాలుడు కూడా వచ్చాడు. ఈ క్రమంలో గురువారం శివరాజ్.. చంద్రకళను, ఆమెతో పాటు వచ్చిన 13 ఏళ్ల బాలుడిని హత్య చేశాడు. అనంతరం తన గొంతు కోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని శివరాజ్‌ను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. చంద్రకళ, బాలుడి హత్యలకు సంబంధించిన కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సంగారెడ్డి పోలీసులు తెలిపారు.

టీచర్ దారుణ హత్య

(మొదటిపేజీ తరువాయి)

సహా కొందరు పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొన్నారు. దుండగుల కోసం గాలింపులు చేపట్టారు. ఈ హత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. ఇదే క్రమంలో బాధితుడి కుటుంబ సభ్యులతో, సహచరులతో మాట్లాడినట్లు ఎస్ఎస్‌పీ కుమార్ వెల్లడించారు. ఘటనా స్థలానికి చుట్టుపక్కలున్న సీసీటీవీల ఫుటేజి పరిశీలిస్తున్నట్లు చెప్పారు. దుండగుల జాడ కోసం ప్రయత్నిస్తున్నామన్నారు. దానిష్ అలీ గత 11 ఏళ్లుగా ఏబీకే హైస్కూలులో కంప్యూటర్ సైన్స్ బోధిస్తున్నారు. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు దానిష్ అలీ, ఆయన ఇద్దరు సహచరులను తుపాకులతో బెదిరించి, ఆపై మూడు సార్లు కాల్పులు జరిపారని, దానిష్ అలీ తల భాగంలో రెండు బుల్లెట్లు తగిలాయని ప్రొక్టర్ చెప్పారు. కాల్పులు జరిపే ముందు 'నేను ఎవరో మీకు తెలియదు... కానీ ఇప్పుడు తెలుస్తుంది' అని దానిష్ అలీతో సాయుధుడు చెప్పినట్లు తెలిసింది. కాగా, రాష్ట్రంలో శాంతి భద్రతలు మెరుగైనట్లు బీజేపీ ఫైర్‌బ్రాండ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రకటించున్న కొన్ని గంటల్లోనే ఈ హత్య జరిగింది.

మెరుగైన బంగ్లాదేశ్ నిర్మిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

బంగ్లాదేశ్ నిర్మించేందుకు, శాంతిని తీసుకొచ్చేందుకు బీఎన్‌పీ అవిశ్రాంతంగా పనిచేస్తుంది. ఈ ప్రయాణంలో అన్ని వర్గాలను కలుపుకొని ముందుకెళతాం. ఉస్మాన్ హదీ (ఇటీవల హత్యకు గురైన విద్యార్థి నాయకుడు) ప్రజాస్వామ్య బంగ్లాదేశ్ కోసం కలలు కన్నారు. ఆయన కల సాకారం చేసేందుకు బీఎన్‌పీ కట్టుబడి ఉంది' అని రెహమాన్ ఉద్ఘాటించారు. ప్రసంగం అనంతరం తన తల్లిని చూసేందుకు ఆయన ఆసుపత్రికి వెళ్లారు. అంతకుముందు పార్టీ శ్రేణులు ఆయనను చుట్టుముట్టగా, వారిని అదుపు చేయడం కోసం భద్రతా సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సివచ్చింది.

కే-4 క్షిపణి పరీక్ష విజయవంతం

(మొదటిపేజీ తరువాయి)

జలాంతర్గామి నుంచి తొలిసారి కే-4 క్షిపణిని పరీక్షించారు. తాజాగా రెండోసారి ఈ క్షిపణి పరీక్ష నిర్వహించారు. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్డీవో) కే-4 క్షిపణిని అభివృద్ధి చేసింది. అణుశక్తితో నడిచే జలాంతర్గాముల్లో మోహరించేందుకు ఈ క్షిపణులను పరీక్షిస్తున్నారు.

కర్నాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, చిత్రదుర్గం జిల్లా జవరగుండనహల్లి శివారులోని సిరా-హిరియూరు మధ్య జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున ప్రమాదం జరిగింది. ప్రైవేటు ట్రావెల్ బస్సు బెంగళూరు నుంచి గోకరం వెళ్తోంది. ప్రమాదానికి గురైన వాహనాన్ని సీబర్డ్ ట్రావెల్స్ బస్సుగా గుర్తించారు. ప్రమాదం తర్వాత కంటైనర్ లారీ, బస్సు రెండూ మంటల్లో చిక్కుకున్నాయి. బస్సు పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో బస్సులో 32 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదంలో గాయపడిన వారిని పోలీసులు, అధికారులు స్థానిక ఆస్పత్రులకు తరలించారు. సిరా, హిరియూరులోని ఆస్పత్రుల్లో వారికి చికిత్స అందిస్తున్నారు. గాయపడిన 12 మంది హిరియూర్ ఆసుపత్రిలో, 9 మంది సిరా ఆసుపత్రిలో, ముగ్గురు తుమకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా కాలిన గాయాలతో బెంగళూరులోని విక్టోరియా ఆసుపత్రికి ఒక ప్రయాణికుడిని తరలించారు. విక్టోరియా ఆసుపత్రికి తరలించిన ప్రయాణికుడితో పాటు, మొత్తం 24 మంది సురక్షితంగా బయటపడ్డారు. మృతుల్లో ఒక చిన్నారి సహా 8 మంది ఉన్నారని తెలిసింది.

స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం

ఈ ప్రమాదం జరిగిన సమయంలోనే టి. దాసరహళ్లి నుంచి దండేలికి వెళ్తున్న ఒక పాఠశాల బస్సు కూడా సమాంతరంగా ప్రయాణిస్తున్న క్రమంలో కాలిపోయిన బస్సును ఢీకొట్టింది. అదృష్టవశాత్తు, ఆ బస్సులో ఉన్న 48 మంది విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఆ పాఠశాల బస్సు డ్రైవర్ ఈ మొత్తం సంఘటనకు ప్రత్యక్ష సాక్షి. అతడి వాంగ్మూలాన్ని కూడా నమోదు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఘటనపై ముర్ము, మోదీ విచారం

ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు. "ప్రాణనష్టం జరగడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాం. ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 50,000 చొప్పున పరిహారం అందజేస్తున్నాం" అని మోదీ తెలిపారు. "చిత్రదుర్గలో జరిగిన బస్సు ప్రమాద ఘటన విషాదకరం. ఆ వార్తను తెలుసుకొని నేను ఆవేదనకు గురయ్యాను. 9 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. బాధిత కుటుంబాలకు నా సంతాపాలు. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని నేను ప్రార్థిస్తాను" అని ఎక్స్ వేదికగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ట్వీట్ చేశారు.

మూడేళ్లలో రూ.80 వేల కోట్ల వ్యాపారం

(మొదటిపేజీ తరువాయి)

ఎదుర్కోవడం లేదని, సంస్థలో నిధుల కొరత లేదని వివిధ కంపెనీలను కొనుగోలు చేయడం ద్వారా పెట్టుబడిదారులకు అదానీ గ్రూప్ సంకేతాలు ఇచ్చింది. అదానీ గ్రూప్ మూడేళ్లలో కొనుగోలు చేసిన సంస్థలలో ఓడరేవుల రంగం సుమారు రూ.28,145 కోట్ల విలువైన కొనుగోళ్లతో ముందుంది. తర్వాత సిమెంట్ రంగం- రూ.24,710 కోట్లతో, విద్యుత్ రంగం -రూ.12,251 కోట్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. కొత్త, అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలలో రూ.3,927 కోట్ల విలువైన కొనుగోళ్లను సంస్థ జరిపింది. అలాగే సంస్థ అధ్వర్యంలో ప్రసార, పంపిణీ రంగంలో రూ.2,544 కోట్ల విలువైన ఒప్పందాలు చేసుకుంది. జేపీ గ్రూప్ రూ.13,500 కోట్ల కొనుగోలు ఈ జాబితాలో లేదు. అలాగే ఈ జాబితాలో ఇంకా ఖరారు చేయని కొన్ని ఒప్పందాలు కూడా మినహాయించారు. అదానీ గ్రూప్ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని తిరిగి పొందడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో ఈ కొనుగోళ్లు జరిగాయని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. 2023 ప్రారంభంలో ప్రస్తుతం పనిచేయని అమెరికన్ షార్ట్-సెల్లర్ సంస్థ అయిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్, అదానీ గ్రూప్‌పై అకౌంటింగ్ మోసం, స్టాక్ మానిప్యులేషన్ ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణలను గ్రూప్ నిరంతరం ఖండించింది. అనంతర కాలంలో పోర్టుల నుంచి ఇంధనం వరకు విస్తరించి ఉన్న ఈ సంస్థ ఆ సంక్షోభం నుంచి తిరిగి పుంజుకుంది. దాని బ్యాలెన్స్ షీట్‌ను మెరుగుపరిచింది, అలాగే పెట్టుబడిదారుల విశ్వాసాన్ని తిరిగి పొందడానికి ఇతర రంగాలలోకి కూడా విస్తరించింది. నగదు ప్రవాహం, బలమైన లాభాలను స్వీకరించడానికి పోర్టులు, సిమెంట్, విద్యుత్ వంటి ప్రధాన వ్యాపారాలలో కొనుగోళ్లు చేస్తూనే, రుణ తగ్గింపు, ఈక్విటీ పెట్టుబడులు, మూలధన కేటాయింపులను కఠినతరం చేయడానికి ప్రాధాన్యతనిచ్చింది. మార్కెట్ డేటా ప్రకారం.. గత మూడేళ్లలో ముగిసిన 33 ఒప్పందాలలో అతిపెద్ద ఒప్పందం ఆస్ట్రేలియాలోని నార్త్ క్వీన్స్‌ల్యాండ్ ఎక్స్‌పోర్ట్ టెర్మినల్ (ఎన్‌క్యూఎక్స్‌టి)ని ఈ ఏడాది ఏప్రిల్‌లో అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్స్ లిమిటెడ్ రూ.21,700 కోట్లకు కొనుగోలు చేయడం. అలాగే ఆగస్టు 2023లో అదానీ గ్రూప్ అంబుజా సిమెంట్స్, రవి సంఘీ కుటుంబం నుంచి రూ.5 వేల కోట్లకు సంఘీ ఇండస్ట్రీస్‌లో 56.74 శాతం నియంత్రణ వాటాను కొనుగోలు చేసింది. జనవరి 2024లో ఏసీసీ , ఆసియన్ కాంక్రీట్స్ & సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను రూ.775 కోట్లకు కొనుగోలు చేసింది. ఆ తర్వాత ఏప్రిల్‌లో తమిళనాడులోని మై హోమ్ గ్రూప్‌కు చెందిన టుటికోరిన్ గ్రైండింగ్ యూనిట్‌ను రూ.413.75 కోట్లకు కొనుగోలు చేసింది. అదే ఏడాది జూన్‌లో పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్‌ను రూ.10,422 కోట్లకు కొనుగోలు చేశారు. ఆ తర్వాత అక్టోబర్ 2024లో ఓరియంట్ సిమెంట్‌ను రూ.8,100 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఐటీడీ సిమెంటేషన్‌పై నియంత్రణ సాధించడానికి ప్రస్తుత ప్రమోటర్ల నుంచి 46.64 శాతం వాటాను రూ.3,204 కోట్లకు, ఆపై పబ్లిక్ షేర్ హోల్డర్ల నుంచి 26 శాతం వాటాను కొనుగోలు చేసింది. ఈ మొత్తం ఒప్పంద విలువ రూ.5,757 కోట్లకు చేరుకుంది. ఓడరేవు రంగంలో అదానీ గ్రూప్ ఏప్రిల్ 2023లో కరైకల్ ఓడరేవును రూ.1,485 కోట్లకు, మార్చి 2024లో గోపాల్‌పూర్ ఓడరేవును రూ.3,080 కోట్లకు, ఆగస్టు 2024లో ఆస్ట్రో ఆఫ్‌షోర్‌ను రూ.1,550 కోట్లకు కొనుగోలు చేసింది. మే 2024లో తాన్జానికి చెందిన దార్ ఎస్ సలాం ఓడరేవును రూ.330 కోట్లకు కొనుగోలు చేయడం ద్వారా విదేశీ కొనుగోలును కూడా స్టార్ చేసింది. అదానీ గ్రూప్ విద్యుత్ రంగంలో జరిగిన కొనుగోళ్లలో లాంకో అమర్‌కంటక్‌ను రూ.4,101 కోట్లతో,

విదర్భ ఇండస్ట్రీస్‌ను రూ.4 వేల కోట్లతో కొనుగోలు చేసింది. కోస్టల్ ఎనర్జెన్ ప్రైవేట్ లిమిటెడ్‌ను రూ.3,335 కోట్లతో అదానీ గ్రూప్‌లో చేర్చుకుంది. అలాగే డేటా సెంటర్, విద్యుత్, రోడ్లు, రియల్ ఎస్టేట్ రంగాలలో కూడా ఇతర ఒప్పందాలు జరిగాయి. ఈ సంస్థ మెరుగైన లివరేజ్ మెట్రిక్స్, స్థిరమైన పనితీరు రుణదాతలు, పెట్టుబడిదారులలో విశ్వాసాన్ని తిరిగి సంపాదించడంలో సహాయపడిందని, అలాగే అదానీ గ్రూప్ బ్యాలెన్స్ షీట్ రిస్క్ నియంత్రణలో ఉందనే భావనను బలోపేతం చేశాయని విశ్లేషకులు చెబుతున్నారు.

సామరస్యమా! విద్వేషమా!

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమాలను అడ్డుకున్నారు. పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించడం విమర్శలకు తావిచ్చింది. అయితే పరిస్థితి చేయి దాటే క్రమంలోనే ఉన్నతాధికారులు స్పందించారు. అదనపు బలగాలను మోహరించారు.

అదే విధంగా చత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లోని షాపింగ్ మాల్‌లో క్రిస్మస్ అలంకరణను హిందూత్వవాదులు ధ్వంసం చేశారు. మాగ్నెటో మాల్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యింది. 80 మందికి పైగా మాల్‌లో వీరంగం సృష్టించారు. సిబ్బంది అడ్డుకునేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అక్రమ మతమార్పిడులను నిరసిస్తూ ఇచ్చిన పిలుపు మేరకు 'చత్తీస్‌గఢ్ బంద్'ను ఉల్లంఘించారంటూ క్రిస్మస్ వేడుకలను అడ్డుకుంటూ హిందూత్వ సభ్యులు రెచ్చిపోయారు. కేరళలోని కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించకుండా ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలు బెదిరింపులకు పాల్పడ్డాయి. దీంతో కొన్ని పాఠశాలలు వేడుకలను రద్దు చేసుకున్నాయి. ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థల తీరును ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్రంగా ఖండించారు. లౌకిక రాష్ట్రంలో మతవానికి చోటు లేదని, ఇలాంటి దుశ్చర్యలను సహించబోమని తేల్చిచెప్పారు.

మత వివక్షను ప్రోత్సహించే పాఠశాల యాజమాన్యాలపై, వేడుకలను అడ్డుకొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని విజయన్ హెచ్చరించారు. పాలక్కాడ్‌లో క్రిస్మస్ బృందంపై దాడులను ఆక్షేపించారు. మత సామరస్యాన్ని దెబ్బతీసే ఊరుకోమని తేల్చిచెప్పారు.

హరితాంధ్రప్రదేశ్ లక్ష్యం

పచ్చదనం అభివృద్ధికి సర్కారు ప్రత్యేక కార్యాచరణ

అమరావతిలో ప్రకృతి అందాలకు మరింత రక్షణ

విశాలాంధ్ర-సచివాలయం: వృక్షో రక్షతి రక్షితః... చెట్లను మనం కాపాడితే అవి మనల్ని కాపాడి, జీవనాధారంగా ఉంటాయన్న మూల సూత్రాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం, హరితాంధ్ర ప్రదేశ్ లక్ష్యంతో కార్యాచరణను అమలు చేస్తోంది. పచ్చదనం అభివృద్ధికి తీసుకునే చర్యల ఫలితంగా జీవ వైవిధ్యానికి నిలయంగా రాష్ట్రం మారుతున్నది. 2047 నాటికి పచ్చదనాన్ని 50 శాతం మేర పెంచాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు పోతోంది. రాజధానిలో హరిత విప్లవం రాబోతోంది. ప్రకృతి అందాలతో పాటు గ్రీన్ సిటీగా అమరావతిని మల్చేందుకు సీఎం చంద్రబాబు సరికొత్త ఆలోచన చేస్తున్నారు. రాజధాని నిర్మాణంలో భాగంగా తొలగిస్తున్న చెట్లను మరో ప్రాంతంలో నాటేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రాజధాని పరిధి ప్రకృతి అందాలకు మరింత భద్రత కల్పించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. రాజధానిలో నిర్మాణ పనులు ఊపందుకున్నాయి. రోడ్లకు ఇరువైపులా పచ్చదనం కూడా అంతే వేగంగా పరుగు తీస్తోంది. రాజధాని పరిధిలో గ్రామాలలో సుమారు 56 వేల ఎకరాల భూములున్నాయి. ప్రస్తుతం 33 వేల ఎకరాల పరిధిలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. ప్రధానంగా వివిధ టవర్ల నిర్మాణం, జాతీయ రహదారుల నిర్మాణం తదితర ప్రక్రియలను అత్యంత వేగవంతంగా చేపడుతోంది. తొలగిస్తున్న

చెట్లకు క్షేమంగా భద్రపరిచి మరో ప్రాంతంలో వాటికి జీవం పోసేందుకు ప్రత్యేక సిబ్బంది పని చేస్తున్నారు. మొట్టమొదటిసారి ట్రీ ట్రాన్స్ ప్లాంటేషన్, ట్రీ ట్రాన్స్ లోకేషన్ పద్ధతి అనుసరిస్తున్నారు. రోడ్ల నిర్మాణాలకు అడ్డుగా ఉన్న వందలాది చెట్లను మరో చోటుకు తరలిస్తున్నారు. ఈ ప్రక్రియ ద్వారా చెట్టు 90 శాతానికిపైగా బతికే అవకాశాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. జూన్ 2025 నాటికి 1,62,923 చదరపు కిలోమీటర్ల మేర పచ్చదనాన్ని 30.05 శాతానికి పెంచారు. దీనిని 2029 నాటికి 37 శాతానికి, 2047 కల్లా 50 శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 662.24 లక్షల విత్తనాలను వివిధ ప్రాంతాల్లో నాటడం ద్వారా 96,799 హెక్టార్ల పరిధిలో మొక్కల పెంపకం చేపట్టి అటవీ విస్తీర్ణం పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. గ్రీన్ క్లైమేట్ ఫండ్ ప్రాజెక్టులో భాగంగా రూ.63.17 లక్షలతో దాదాపు 468 హెక్టార్లలో మడ అడవులను పునరుద్ధరించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుంది. 2024-25లో ఎంజీఎన్ఆర్ ఈజీఎస్ పథకం ద్వారా 26 జిల్లాల పరిధిలో 540.14 లక్షల విత్తనాలు సేకరించారు. ఆయా జిల్లాల పరిధిలో మొక్కల పెంపకానికి వీటిని వినియోగించేలా చర్యలు తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో 61 కొత్త నగర వనాల ఏర్పాటుకు పట్టణాల్లో పచ్చదనంతో పాటుగా ఆహ్లాదం పెంచేందుకు చర్యలు తీసుకున్నారు. వీటి కోసం మొత్తం రూ.11,220.09 లక్షలు వ్యయం చేసినట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ నిధుల నుంచి వనాల అభివృద్ధి కోసం రూ.9,913.93 లక్షలు విడుదల చేసినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు. మరో 20 నూతన నగర వనాల ఏర్పాటుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపారు. వన విహారి పథకం ద్వారా ఎకో టూరిజం ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారు. రాష్ట్ర అటవీ విస్తీర్ణం 37,421 కిలో మీటర్లు కాగా, అటవీ ప్రాంతానికి వెలుపల పచ్చదనాన్ని మరింతగా పెంచేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. 2025లో 1,80,000 హెక్టార్లలో 55.8 మిలియన్ మొక్కలు పెంచే లక్ష్యంతో ముందుకెళుతోంది.

అప్పలరాజుపై పీడీ చట్టం కేసు ఎత్తివేయాలి

10 వామపక్ష పార్టీల డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో - అమరావతి: రైతు సంఘం అనకాపల్లి జిల్లా కార్యదర్శి, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజుపై అక్రమంగా బనాయించిన పీడీ చట్టం కేసును వెంటనే ఉపసంహరించి విడుదల చేయాలని 10 వామపక్ష పార్టీల నేతలు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సీపీఐ, సీపీఎం రాష్ట్ర కార్యదర్శులు గుజ్జుల ఈశ్వరయ్య, వి.శ్రీనివాసరావు, పి.ప్రసాద్-సీపీఐ (యంఎల్) న్యూడెమోక్రసీ, జాస్తి కిషోర్‌బాబు-సీపీఐ (ఎంఎల్), కాటం నాగభూషణం-ఎంసీపీఐ(యు), బీ బంగార్రావు-సీపీఐ (ఎంఎల్) లిబరేషన్, ఎం.రామకృష్ణ - సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, బి.ఎస్.అమర్‌నాథ్-ఎస్‌యూసీఐ(సి), వి.వి.సుందరరామరాజు (ఫార్వర్డ్‌బ్లాక్), జానకి రాములు (రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ) ఈ ప్రకటనపై సంతకాలు చేశారు. అనకాపల్లి ప్రాంత ప్రజా సమస్యలపై కృషిచేస్తున్న అప్పలరాజుపై తప్పుడు కేసులు బనాయించి చట్టవిరుద్ధంగా నిర్బంధించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అప్పలరాజు అరెస్టుకు ఇచ్చిన ఆర్డర్‌లో 2013 మే నుండి డిసెంబర్ 10 2025 వరకు మొత్తం 19 కేసుల్లో నిందితునిగా పేర్కొంది. అందులో రెండు కేసుల్లో నిర్దోషిగా తేల్చగా 12 కేసులు మూసివేయబడ్డాయి. మరో నాలుగు కేసులు దర్యాప్తులో ఉన్నాయి. కేసుల్లో అత్యధికభాగం 151 సెక్షన్ కేసులే. వీటినిబట్టి ప్రజల ప్రయోజనాలు, ముఖ్యంగా భూములు కోల్పోతున్న పేద రైతులు, అందునా అసైన్డ్ భూములు సాగుచేస్తున్న దళిత, గిరిజన బలహీనవర్గాల వారికోసం, అలాగే వృత్తి, ఉపాధి కోల్పోయే వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులు, ఇతర వృత్తిదార్ల ప్రయోజనాలు కోసం ప్రజాస్వామ్య యుతంగా, శాంతియుత పద్ధతుల్లో పోరాడుతున్న ప్రజలను భయభ్రాంతులను చేసేందుకే అప్పలరాజుపై దురుద్దేశ్యంతో అక్రమ పీడీ చట్టం కేసు నమోదు చేశారని స్పష్టం అవుతోంది. ఫార్మా ల్యాబ్, కార్పొరేట్లకు కొమ్ముగాసి... వారిని సంతృప్తిపర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి నిరంకుశ చర్యలకు పాల్పడడం గర్హనీయం. కార్పొరేట్ల లాభాలకోసం సముద్రతీరాన్ని, పర్యావరణాన్ని విధ్వంసం చేస్తున్న ప్రయత్నాలను ఎండగట్టి రాజ్యాంగం, చట్ట ప్రకారం ప్రభుత్వం వ్యవహరించాలని ప్రజలను సమీకరిస్తున్నారనే తప్ప ఆయన ఏ రకంగాను ఎవరిపైనా గూండా గిరి చేయలేదు. ఇటీవల కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి భూసేకరణకు అడ్డుపడేవారిపై పీడీ యాక్టు ప్రయోగించమని ఆదేశించారు. ఆ స్ఫూర్తితో కలెక్టర్ కనీసం ఆయనపై ఇప్పటి వరకున్న నేర చరిత్రను కూడా పరిశీలించకుండానే సంతకం పెట్టి ఆర్డర్ జారీ చేయడం అనుమానం. ఇప్పటికైనా చట్టవిరుద్ధంగా అప్పలరాజుపై అక్రమంగా బనాయించిన పీడీ చట్టం కేసును ఉపసంహరించాలని నేతలు డిమాండ్‌చేశారు.

సమానత్వ భావన దెబ్బతీస్తున్న బీజేపీ

డేగా ప్రభాకర్

విశాలాంధ్ర ఏలూరు: రాష్ట్రాలు, భాషలు, మతాల మధ్య ఉన్న సమానత్వ భావనను బీజేపీ తూట్లు పొడుస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ విమర్శించారు. గురువారం సీపీఐ ఒకటవ డివిజన్ కార్యదర్శి అధ్యక్షుడు లక్ష్మీ ఇందిర అధ్యక్షతలో సీపీఐ శత వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డేగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, సమానత్వం కోసం సీపీఐ ఎన్నో ఉద్యమాలు నిర్వహించిందన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే కమ్యూనిస్టులు మరింత బలపడాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య, సమాఖ్య వ్యవస్థ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కాపాడగల శక్తి కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు. కనీస వేతనం, ఉద్యోగ భద్రత, కార్మికుల హక్కుల వంటివి అన్నీ పోరాడి సాధించుకున్నవేనని గుర్తు చేశారు. ఈ హక్కులన్నీ హరించేలా కార్మిక కోడ్లు ఉన్నాయన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం అన్ని ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ

సంస్థల సహకారంతో రాజకీయ అధికారాన్ని సుస్థిరం చేసుకునేందుకు ఈడీ, సీబీఐ, ఈసీ లను జేబు సంస్థలుగా మార్చుకుందని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడమే లక్ష్యంగా బీజేపీ పాలకులు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ సంపదను కొల్లగొట్టడం, దోపిడీదారులకు కాపలా కాయడమే ధ్యేయంగా మోదీ పాలన కొనసాగుతోందన్నారు. లౌకిక ప్రజాస్వామ్యానికి ముప్పుగా పరిణమిస్తున్న మతవాద శక్తులను సీపీఐ ధీటుగా ఎదుర్కొంటుందన్నారు. శత వార్షికోత్సవ ప్రజాప్రస్థానం భవిష్యత్తు ఉద్యమాలకు పునాది కావాలని ఆకాంక్షించారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే శత వార్షికోత్సవాల ముగింపు సభకు సీపీఐ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏలూరు ఏరియా కార్యదర్శి సభ్యులు పాయనాలిఖష్ కుమార్, ఏలూరు ఏరియా కౌన్సిల్ సభ్యులు కొండేటి రాంబాబు, వేదురుపర్తి శరత్, వి.లక్ష్మి, ఎ.హైమావతి, ఎ.లక్ష్మి, లక్కోజు జగదీశ్వరి, ఎ. నారాయణమ్మ, ఎస్.సుబ్బలక్ష్మి, డి.అమ్మాజీ, జె. రాజరాజేశ్వరి, ఆర్.రంగమ్మ,.కె.ఉమా, జేటీ సరోజిని పాల్గొన్నారు.

చంద్రబాబుది దుర్మార్గ పాలన: పొన్నవోలు

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: రాష్ట్రంలో దుర్మార్గ పాలన సాగుతోందని, సీఎం చంద్రబాబు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ సొంత కేసులు కొట్టేయించుకుంటున్నారని వైసీపీ ప్రధాన కార్యదర్శి, మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి విమర్శించారు. 'కింగ్ కెన్ డూ నో రాంగ్' అని ఇంగ్లీష్ న్యాయ నిపుణుడు విలియం బ్లాక్ స్టోన్ చెప్పినట్లు... నియంత చేష్టలే చేత అధిష్టిస్తున్నట్లు ఉన్నారని వ్యాఖ్యానించారు. చంద్రబాబుపై కేసులు, ఆయన కుంభకోణాలు, మోసాలు గత ప్రభుత్వంలో కానీ, అంతకు ముందు కానీ ఎప్పుడూ జరగలేదన్నారు. వేల కోట్ల రూపాయల కుంభకోణాలు బయటపడ్డాయన్నారు. ఈ కేసుల్ని ఎవరైతే పెట్టారో వారే ఇప్పుడు చంద్రబాబుపై ఏ కేసు లేదంటున్నారని పోలీసులు, సిట్ అధికారులు, సీఐడీని ఉద్దేశించి దుయ్యబట్టారు. దీన్ని ప్రశ్నించే వాళ్లు లేరని అన్నారు. చంద్రబాబు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ఇప్పటికీ పెండింగ్‌లో ఉంది. కేసుల రద్దుపై సుప్రీంకోర్టును ఆశ్రయించబోతున్నామని పొన్నవోలు తెలిపారు. అధికారంలో ఉన్న వారు ఇలా తమ కేసుల్ని కొట్టేయించుకుంటే ఇక సామాన్యుడి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. చంద్రబాబుకు రాజ్యాంగం ప్రత్యేక అధికారాలు, ప్రివిలేజ్‌లు ఇవ్వలేదని, ఒక్కడ రాజు, పేదకు ఒకటే న్యాయమన్నారు. చంద్రబాబుకు ఇచ్చిన బెయిల్ షరతుల్లో సాక్ష్యుల్ని ప్రభావితం చేయరాదని ఉందని, దాన్ని ఉల్లంఘించినందుకు బెయిల్ రద్దయ్యే అవకాశమున్నట్లు తెలిపారు.

శతాబ్ది ఉత్సవానికి తరలి రండి

డి.జగదీశ్ పిలుపు

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: సీపీఐ శత జయంత్యుత్సవాన్ని పురస్కరించుకొని జనవరి 18న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీశ్ పిలుపునిచ్చారు. అనంతపురం రూరల్ మండలంలోని మన్నీల గ్రామంలో సీపీఐ స్థూపాన్ని పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జునతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం సీపీఐ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిందని, 2025 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుందని జగదీశ్ తెలిపారు. నాటి నుంచి నేటి వరకు అనేక సమరశీల పోరాటాలు చేసిందని గుర్తుచేశారు. తూటాలను, ఉరి కంబాలను లెక్క చేయకుండా జనంలో, జైలులో పోరాటాలు చేసిన ఘన చరిత్ర సీపీఐకి ఉందని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఉద్యమించిందని చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎందరో వీరులు ప్రాణ త్యాగాలు చేశారన్నారు. బ్యాంకుల జాతీయీకరణ, రాజా భరణాల రద్దు, భూ సంస్కరణ చట్టం సాధించడంతో పాటు కార్మికులకు 8 గంటల పని, కనీస వేతన చట్టం, ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం, ఆహార భద్రతా చట్టం కోసం పోరాడిందన్నారు. రాజకీయ సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటాలు చేసిందన్నారు. జనవరి 18న జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని జగదీశ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి పద్మావతి, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి జి.నరేష్, గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి వైపుల్ రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వన్నూరెడ్డి, అనంతపురం రూరల్ మండలం సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్, మన్నీల వెంకటే, రాముడు, నూరి, శారద, అజయ్, ఓబులేసు, వంశీ, నారాయణస్వామి, హరీశ్, ఓబులయ్య, శంకరయ్య, రామకృష్ణ, ఆంజనేయులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదుల్లా... సైకోలా

వైసీపీపై అశోక్ బాబు ఆగ్రహం

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: మాజీ సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలను వేట కొడవళ్లతో నిర్వహిస్తూ సైకోల మాదిరిగా వైసీపీ వర్గీయులు రెచ్చిపోతున్నారని మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ పుట్టిన రోజు సందర్భంగా రక్తదానం లేదా సేవా కార్యక్రమాలు చేపడతారు కానీ కత్తులు, తల్వార్లతో వేడుకలను నిర్వహిస్తారా అని ప్రశ్నించారు. జగన్ అభిమానులది ఉగ్రవాదుల మనస్తత్వమని విమర్శించారు. తల్వార్లతో కేకులు కట్ చేయడం ఏమిటి? సమాజాన్ని ఏం చేయాలని అనుకుంటున్నారు? అని ప్రశ్నించారు. మీడియా ముందుకొచ్చి గావుకేకలు పెడుతున్న మాజీ ఏజీ పొన్నవోలు సుధాకర్‌కు ఆయుధాల చట్టం గురించి తెలుసా? అని నిలదీశారు. అల్లర్లు ప్రేరేపించేలా కత్తులు, తల్వార్లతో వీరంగం సృష్టించారన్నారు. మహిళపై దాడి చేసిన అజయ్... వైసీపీకి చెందిన వాడు కాకపోతే జగన్ పుట్టిన రోజు వేడుకల్లో ఎందుకు పాల్గొన్నారని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం తలుచుకుంటే వైసీపీ కార్యకర్తలు బయటికి రాలేరని హెచ్చరించారు. చంద్రబాబుపై పెట్టిన కేసుల్లో ఆధారాలు లేవని హైకోర్టే చెప్పిందని అన్నారు.

వాజ్‌పేయి దేశభక్తి, పాలనా నైపుణ్యం దేశానికే ఆదర్శం

కేంద్ర వ్యవసాయమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

విశాలాంధ్ర - సచివాలయం: మాజీ ప్రధాని వాజ్‌పేయి దేశభక్తి, పరిపాలనా నైపుణ్యం యావత్ దేశానికి ఆదర్శమని, అమరావతిలో విగ్రహం ఏర్పాటు చేయడం ఆనందకరమని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. రాజధాని అమరావతి వెంకటపాలెంలో వాజ్‌పేయి కాంస్య విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు శివరాజ్ సింగ్ చౌహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుపరిపాలన దినోత్సవం పేరుతో బహిరంగ సభలో వాజ్ పేయి ప్రత్యేక పోస్టల్ స్టాంప్ ను కేంద్రమంత్రి శివరాజ్ ఆవిష్కరించారు. అనంతరం అటల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన, శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు మొక్కను నాటారు. సభా ప్రాంగణంలో వాజ్‌పేయి జీవిత విశేషాలతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్మృతి వనం ను సందర్శించారు. అనంతరం బహిరంగ సభలో శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి అన్ని రంగాల్లో తనకు ప్రేరణ అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. పోఖ్రాన్ అణ్వాయుధ పరీక్షలు చేశారని, అమెరికా ఆంక్షలు విధించినా పట్టించుకోలేదని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. గ్రామ వికాసం, స్వర్ణ చతుర్భుజికి పెద్ద పీట వేశారని చెప్పారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఎదిరించాలని చెప్పేవారని తెలిపారు. నరేంద్ర మోదీ, చంద్రబాబు నాయుడు ఇద్దరు కలిసి వికసిత్ భారత్ కు మార్గదర్శకత్వం వహిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌ను ఐటీ రాజధానిగా చేసిన చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ ను క్వాంటం

వ్యాలీ కి రూపకల్పన చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రధాని సహకారం అందిస్తున్నారని, ఆంధ్ర ప్రదేశ్ ఆనంద ఆంధ్ర ప్రదేశ్ గా రూపాంతరం చెందాలని ఆకాంక్షించారు. కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ వాజ్‌పేయి సుజల ధార, వాజ్‌పేయి కాలనీలు, కిసాన్ క్రెడిట్ కార్డుల వంటి చాలా కార్యక్రమాలు తీసుకువచ్చారన్నారు. రోడ్లు, రహదారులు, విమాన సర్వీసులు అనుసంధానం చేయడంలో చొరవ చూపారని అన్నారు. కేంద్ర కమ్యూనికేషన్స్, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్ర శేఖర్ మాట్లాడుతూ జాతీయ స్ఫూర్తిని జ్వలింపజేసిన నేత అటల్ బిహారీ వాజ్ పేయి అన్నారు. కార్యదక్షత కలిగిన వ్యక్తి యని కొనియాడారు. అంతర్జాతీయంగా ఆయన దౌత్య దృక్పథం గొప్పదన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ వాజ్ పేయి అజాత శత్రువని.. అనేక కార్యక్రమాలకు వాజ్ పేయి శ్రీకారం చుట్టారని తెలిపారు. విలువలకు రాజకీయాలు చేశారని చెప్పారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ అద్భుత పాలన అందించిన రాజనీతిజ్ఞుడు వాజ్ పేయి అన్నారు. వివిధ రంగాల్లో గొప్ప సంస్కరణలు తీసుకువచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, ఎంపీ సి.ఎం.రమేష్, ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, నసీర్ అహ్మద్, ధూళిపాటి నరేంద్ర కుమార్, బూర్ల రామాంజనేయులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కోటేశ్వర రావు ఎన్ రమేష్ నాయుడు., కృష్ణయ్య జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఇతర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

రాబడిలో అరటిదే అగ్రస్థానం

- తర్వాతి స్థానాల్లో మిరప, మామిడి, మల్లి, టమాటా
- క్లస్టర్ సాగు, నిర్వహణ వ్యయంలో 50 శాతం సబ్సిడీ
- వ్యవసాయ రంగంలో 16.47 శాతం వృద్ధిరేటు ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-సచివాలయం: రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఊతంగా పనిచేస్తున్న ఉద్యాన పంటల విస్తరణ, దిగుబడిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రంలో ఏటా అన్ని రకాల పండ్ల ఉత్పత్తులు దాదాపు 200 లక్షల మెట్రిక్ టన్నులైతే అందులో అరటి పండ్ల ఉత్పత్తి మాత్రమే దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల దాకా ఉంటుంది. ఆ అరటి ఉత్పత్తుల్లో వాణిజ్యపరమైన డిమాండ్ ఎక్కువగా ఉన్న జి9 రకం పండ్లలో 50 శాతం రాయలసీమ ప్రాంతంలోనే పండుతుంది. అందుకు తగినట్లుగానే రాయలసీమలో ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం కడప జిల్లాల్లో పండే అరటిలో 60 శాతం దేశ విదేశాలకు ఎగుమతులు అవుతుంటాయి. ఈ ఏడాది ఉమ్మడి కడప, అనంతపురం జిల్లాల్లో 70 వేల ఎకరాలకు పైగా అరటి సాగు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం వ్యవసాయరంగంలో 16.47, 6,02,728 కోట్లతో 35.19 శాతం స్థూల విలువ జోడింపును లక్ష్యంగా నిర్దేశించింది. ఉద్యాన పంటలే కీలకంగా మారనున్నాయి. ఉద్యానవన రంగం నుంచే జీవీఏ ఎక్కువగా రానుండటంతో, ఈ ఏడాది ఈరంగంలో 16 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది. ఉద్యానవన రంగ జీవీఏలో 15 జిల్లాలు నుంచే రూ.1,41,498 కోట్లతో 80 శాతం జీవీఏ సాధిస్తుంది. అనంతపురం, సత్యసాయి, కర్నూలు, కడప, ఎన్ ఆర్ జిల్లాలు అగ్రస్థానం లో నిలిచాయి. మిగిలిన 15 జిల్లాలు కూడా జీవీఏ వృద్ధి సాధనలో పురోగతి దిశగా ముందుకు వెళుతున్నాయి. ఉద్యానవన రంగంలో 22 రకాల ప్రధాన పంటల నుంచే అత్యధికంగా జీవీఏ వస్తోంది. వాటిలో అరటి, మిరప, మామిడి, మల్లి, టమాటాలు అగ్రస్థానంలో ఉన్నాయి. ఒక్క అరటి పంట రూ. 31,656 కోట్లతో 17.84 శాతం జీవీఏ అందిస్తోంది. మిరప శాతం ఎండుమిర్చి రూ.22,474 కోట్లతో 12.67 శాతం,మామిడి 14,641 కోట్లతో 8.25 శాతం, మల్లె 10,749 కోట్లతో 6.06 శాతం, టమాట రూ.9,573 కోట్లతో 5.4 శాతం జీవీఏ సాధిస్తున్నాయి. మామిడి రైతులకు మామిడి కవర్లు అందించి, నాణ్యత బాగుండేలా రైతులను ప్రోత్సహిస్తే మరింత ఎక్కువ జీవీఏ సాధించవచ్చు. పాలు, మాంసం, గుడ్డు ఉత్పత్తిలో కూడా జిల్లాలు గణనీయమైన వృద్ధి సాధించవచ్చని దానికి తగ్గట్లు వ్యూహాత్మకంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అదేవిధంగా ఉద్యాన పంటల సాగులో క్లస్టర్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. మామిడి బొప్పాయి, అరటి, కూరగాయలు, పూలు తదితర పంటలను విస్తారంగా సాగుచేసేప్రాంతాలను ఎంపిక చేసి క్లస్టర్ విధానాన్ని

పాటించడం ద్వారా రైతులకు అధికంగా ప్రయోజనాలు కలిగేలా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఒక్కొక్క క్లస్టర్ లో కనిష్టంగా 1000 ఎకరాలు.. ఆ పైన రెండు వేల ఎకరాల విస్తీర్ణం ఉంటుంది. క్లస్టర్ లో 150 నుంచి 250 మంది రైతుల భాగస్వామ్యం ఉంటుంది. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, సహకార సంఘాలు స్వచ్ఛంద సంస్థలు క్లస్టర్ నిర్వహణలో, మార్కెటింగ్ లో కీలక భూమిక పోషించనున్నాయి. క్లస్టర్లలో భాగస్వామ్యం కావల్సిన ఔత్సాహిక రైతులను ఎంపిక చేసే ప్రక్రియ కొనసాగుతుంది. జాతీయ ఉద్యాన బోర్డు క్లస్టర్ విధానంలో ఉద్యానసాగుకు అనేక ప్రోత్సాహకాలు అందిస్తోంది. విత్తనం ఎంపిక నుంచి సాగులో మెళకువలు, మట్టి నమూనాల అధ్యయనం ద్వారా పాటించాల్సిన విధి విధానాలు, ప్రాసెసింగ్, బ్రాండింగ్ తదితర అనేక అంశాల్లో క్లస్టర్లకు అవసరమైన పూర్తి సహకారాన్ని నేషనల్ హార్టికల్చర్ బోర్డు అందించనుంది. క్లస్టర్ లో పండించే అన్ని రకాల ఉద్యాన పంటలకు ఆధారితంగా జోడించడం ద్వారా దేశీయ, విదేశీ మార్కెటింగ్ కోసం ముందుగానే వివిధ కంపెనీలతో ఎఫ్ పీవోలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. నేపథ్యం లో ఉద్యాన పంటల సాగు అత్యధికంగా ఉన్న రాయలసీమ జిల్లాల్లో ఎంపిక చేసిన ప్రాంతాల్లో క్లస్టర్ల సాగును రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఇప్పటికే క్లస్టర్లలో భాగ స్వామ్యం కుదుర్చుకున్న రైతుల వివరాలను జాతీయ ఉద్యాన బోర్డుకు పంపించినట్లు సమాచారం. జాతీయ ఉద్యాన బోర్డు ఆమోదించిన క్లస్టర్లకు మొత్తం సాగు, ఇతర నిర్వహణ వ్యయంలో 50 శాతం రాయితీ వర్తించేలా నిధి విధానాలు రూపొందించారు. దీనిపై ఉద్యానశాఖ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రభుత్వం ఆదేశించింది.

సంపాదకీయం

నిప్పుకణిక!

నిప్పుకణిక చిన్నదే. అది రగిలిస్తే అగ్నిజ్వాలలే... హోమ జ్వాలల భగభగలే... అగ్నికిరీటపు ధగధగలే... ఈరోజు కాకపోతే రేపు... రేపు కాకపోతే ఎల్లుండి... ఏదో ఒక రోజున విరామ మెరుగక మ్రోగుతుంది... మరో ప్రపంచపు కంచునగారా! అది ఖాయం! నిశ్చయం! ఈనాటి భారత కమ్యూనిస్టు పార్టీని చూసి, చిక్కిశల్యమైపోయిందని భయపడాల్సిన పనిలేదు, ఆందోళన అనవసరం. ఏదో ఒకనాడు సమసమాజ నిర్మాణం జరుగుతుంది, దానికి సీపీఐ నాయకత్వం వహిస్తుంది! సీపీఐ–ఓ మహోద్యమం, విప్లవ గమనం, అసమాన త్యాగం. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఏర్పడి వందేళ్లు పూర్తి చేసుకోవడం భారత రాజకీయ ముఖచిత్రంలో ఒక చారిత్రక ఘట్టం. 1920 అక్టోబర్ 17 న తాష్కెంట్‌లో, ఆ తర్వాత 1925 డిసెంబర్ 26 న కాన్పూర్‌లో జరిగిన సమావేశాల ద్వారా ఈ ఉద్యమం వేళ్లూనుకుంది. ఈ శతాబ్ద కాల ప్రస్థానంలో దేశ గమనాన్ని ప్రభావితం చేసిన కీలక సంఘటనలు, నేటి తరానికి స్ఫూర్తినిచ్చే అంశాలూ కోకొల్లలు. అవి సీపీఐ అందించిన విప్లవ జ్యోతులు. కమ్యూనిస్టు పార్టీ చరిత్ర కేవలం రాజకీయాలకే పరిమితం కాలేదు, అది అణగారిన వర్గాల పోరాటాల చరిత్ర కూడా. స్వాతంత్ర్య పోరాటంలో రాటుదేలిన పార్టీ ఏదైనా ఉందంటే అది కమ్యూనిస్టు పార్టీనే. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా కార్మికులను ఏకం చేస్తున్న కమ్యూనిస్టులను అణచివేయడానికి 'ముజఫర్‌పూర్ కుట్రకేసు (1908), ఢిల్లీ కుట్రకేసు (1912), పెషావర్ కుట్రకేసు (1912–1927), కాన్పూర్ బోల్షివిక్ కుట్రకేసు (1924), కకోరి కుట్రకేసు (1925), మీరట్ కుట్ర కేసు (1929)లు ఎన్ని మోపినా వెనుకడుగు వేయని ధీర చరిత్ర దాని సొంతం. అంతర్జాతీయ స్థాయిలో భారత స్వాతంత్ర్య కాంక్షను చాటిచెప్పిన ఏకైక పార్టీ. తెలంగాణలో వెట్టిచాకిరి, నిజాం అరాచక పాలనపై సీపీఐ నాయకత్వంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాటం (1946–51) ప్రపంచ స్థాయి దృష్టిని ఆకర్షించింది. దాదాపు 3000 గ్రామాలను విముక్తం చేసి, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడం ఒక అద్భుతమైన విప్లవాత్మక చర్య. వేలాది మంది కమ్యూనిస్టు విప్లవయోధులు అసువులు బాసిన మహా యుద్ధమిది. బెంగాల్‌లో కౌలు రైతుల హక్కుల కోసం సాగిన తేభాగా ఉద్యమం, కేరళలో భూస్వామ్యానికి వ్యతిరేకంగా జరిగిన పున్నప్ర–వాయలార్ పోరాటాలు భారత రైతాంగ చరిత్రలో మైలురాళ్లు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఏర్పడిన తొలి కమ్యూనిస్టు ప్రభుత్వ (1957) ఆవిర్భావం ఓ మూలమలుపు. కేరళలో ఈఎంఎస్.నంబూద్రిపాద్ నాయకత్వంలో ప్రపంచంలోనే తొలిసారిగా బ్యాలెట్ బాక్స్ ద్వారా కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడటం ఒక సంచలనం. భూసంస్కరణల రుచి చూపించిన పార్టీ యిది. పశ్చిమ బెంగాల్ (ఆపరేషన్ బర్గా), కేరళలో అమలు చేసిన భూసంస్కరణలు కమ్యూనిస్టుల పాలనా దక్షతకు నిదర్శనాలు. నేడు అమలవుతున్న ఎన్నో సంక్షేమ పథకాలు కమ్యూనిస్టు పార్టీ పోరాటాల సత్ఫలితాలు.

మారుతున్న కాలానికి అనుగుణంగా నేటితరం మారుతుంది. కమ్యూనిస్టు కార్యకర్తలూ మారుతున్నారు. అయినా, నాటి మహామహుల త్యాగాలు, నిబద్ధత ఈ తరానికి స్ఫూర్తిదాయకం. కమ్యూనిస్టు నేతలు పుచ్చలపల్లి సుందరయ్య, చండ్ర రాజేశ్వరరావు వంటి వారు తమ ఆస్తులను వదులుకుని సామాన్య జీవితం గడిపిన క్షణాలు మరువలేం. ఈ 'నిరాడంబరత' నేటి రాజకీయాల్లో అరుదైన అంశం కావచ్చు. కాకపోతే అత్యంత అవసరమైన గుణం. కమ్యూనిస్టు సిద్ధాంత బలం గొప్పది. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, ఎన్నికల్లో ఓడినా తమ సిద్ధాంతాన్ని వీడకుండా ప్రజాపక్షాన నిలబడటం గొప్ప ప్రేరణ. కేవలం ఆర్థిక సమానత్వమే కాకుండా, కుల వివక్షకు వ్యతిరేకంగా, సామాజిక సమానత్వం కోసం రాజీలేని పోరాటం చేయడం సొంతం సీపీఐ సొంతం. క్షేత్రస్థాయి నుంచి కేడర్‌ను నిర్మించడం, క్రమశిక్షణతో కూడిన కార్యకర్తల వ్యవస్థను కలిగి ఉండటం నేటికీ ఇతర రాజకీయ పార్టీలకు ఒక పాఠం. భారతదేశంలో ప్రభుత్వరంగ సంస్థల రక్షణ, కార్మిక హక్కులు, లౌకికవాదం కాపాడటంలో కమ్యూనిస్టుల పాత్ర వెలకట్టలేనిది. సంఖ్యాపరంగా ప్రస్తుతం తగ్గుముఖం పట్టినట్లు కనిపించినా, ప్రజల గొంతుకగా నిలవడంలో వారి ప్రాధాన్యత తగ్గలేదు, తగ్గదు కూడా. అది ముమ్మాటికీ నిజం! సువిశాల ప్రపంచం సాంకేతిక ఎదుగుదలతో చిన్నబోయింది. కృత్రిమ మేథ (ఏఐ) వంటి ఆవిష్కరణలు తిరిగి మనిషి మేధస్సునే ప్రశ్నిస్తున్నాయి. యంత్రం కార్మికుల సంఖ్యనుకుదించినా, కార్మికశక్తి మాత్రం సరికొత్త రూపాన్ని సంతరించుకుంటోంది. పెట్టుబడిదారీ వ్యవస్థ పతనం అంచుకు చేరింది. ఈ వ్యవస్థ చేతుల్లో మూలుగుతున్న ప్రభుత్వాల అవినీతి విశృంఖలమయింది. పెరిగిన నిరుద్యోగం, అరాచక పాలనకు విసిగివేసారిన యువత కొత్తబాటలో పయనిస్తోంది. అవినీతి, నిరుద్యోగం మాత్రమేకాదు, ఆర్థిక అస్థిరత, ధరలు, ద్రవ్యోల్బణం, పన్నులు, రిజర్వేషన్లు, స్వేచ్ఛకు భంగం...ఇలా అపసవ్య విధానాలపై యువత నిప్పులు చెరిగే సమయం ఆసన్నమైంది. అరచేతిలో అలరారుతున్న సామాజిక మాధ్యమాలు ఏడుసముద్రాలను ఏడుక్షణాల్లో దాటించేస్తున్నాయి. వర్షకాభ్రముల ప్రళయఘోషలాగ భావ వేగమున ప్రసరించేస్తున్నాయి. జెన్ (జనరేషన్ జెడ్) సారథ్యం విప్లవ ముఖాన్ని మార్చేసింది. ఉన్నపళంగా ఉప్పందిస్తే ఉప్పెన, నిప్పందిస్తే జనజ్వాలలే. క్షణాల్లో ప్రభుత్వాల పతనాలే. అది నేపాల్ కావచ్చు, బంగ్లాదేశ్, శ్రీలంక, మడగాస్కర్ కావచ్చు, కెన్యా, ఇండోనేషియా, మొరాకో, ఫిలిప్పీన్స్ కావచ్చు. రేపొద్దున ఇంకొన్నిదేశాలు. అందులో భారతదేశమూ ఉండవచ్చు. అందుకు అమెరికా మినహాయింపేమీకాదు. భారత్‌లో ఫాసిస్టులు రాజ్యమేలుతున్నారు. మనువు మళ్లీ పలకరిస్తున్నాడు. భారతదేశాన్ని ఆరువందల శతాబ్దాల వెనకటికి మోసుకుపోతున్న ప్రయత్నాలు విచ్చలవిడిగా మారాయి. ప్రభుత్వాలు సంఘ్‌పరివార్, కార్పొరేట్ల చేతుల్లోకి వెళ్లిపోయాయి. ఓవైపు సాంస్కృతిక, చారిత్రక విధ్వంసం, మరోవైపు ప్రభుత్వరంగ సంస్థల విచ్ఛిన్నం యథాలాపంగా సాగుతోంది. ఉపాధి నిర్వచనం మారిపోయింది. నిరుద్యోగ రక్కసి వికటాట్టహాసం చేస్తోంది. అవినీతి జడలు విప్పారింది. ఇవన్నీ నేటి తరం చూస్తూ ఊరుకుంటుందని భావించలేం. భక్తి, భజన పేరుతో యువతను దారి తప్పించి, పబ్బం గడుపుకోవాలని మతతత్వ శక్తులు చేస్తున్న ఆగడాలు ఇంకెన్నాళ్లో సాగవు. ఆకలి వారిని అరిచేలా చేస్తుంది. మతోన్మాదుల మెడలు వంచుతుంది. కార్పొరేట్ల తోలు వలుస్తుంది. హోరెత్తే ప్రభంజనం కళ్లముందు కన్పిస్తోంది. అది నేడా, రేపా...లేదా ఇంకాస్త సమయానా...! మరో ప్రపంచపు కణకణమండే త్రేతాగ్ని కన్పిస్తోంది! అతి సమీపంలోనే! ఎన్నో తిట్లూ, రాట్లూ, ఆట్లూ, ఇంకెన్నో పోట్లూ, పాట్లూ తిని, కరుడుగట్టిపోయిన భారత కమ్యూనిస్టు పార్టీ ఈ మహోద్యమానికి నాయకత్వం వహిస్తుంది! దారిపొడుగునా గుండెనెత్తురులు తర్పణచేస్తూ ముందుకు సాగే సమయం ఆసన్నమైంది!

కమ్యూనిస్టుల వందేళ్ల పండుగ

భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి ఈ నెల 26 వ తేదీ నాటికి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా కమ్యూనిస్టులు ఆనందంగా ఒక ఉత్సవంగా భావించడం సహజం. ఇదే సమయంలో గతాన్ని కూడా గుర్తుకు తెచ్చుకోవడం అవసరం. గతంలో ప్రజల కోసం ఏర్పడ్డ ఈ పార్టీకి ఓట్ల పరంగా ప్రజలు నేడు దూరం కావడం గురించి ఆలోచించడం సబబుగా ఉంటుంది. పార్టీ ఏర్పడ్డ నాటి నుంచి ప్రజలంతా తమ పార్టీగా భావించి ఏ కష్టమొచ్చిన అధికారంలో ఉన్న నాయకుల దగ్గరకు గాని పోలీసుస్టేషనుకుగాని వెళ్లకుండా నిత్యం ప్రజల్లో తిరిగే కమ్యూనిస్టు నాయకులవద్దకే వెళ్లేవారు. ఆనాడు సమాజంలో అసమానతలు తక్కువగా ఉన్నరోజుల్లో కమ్యూనిస్టుపార్టీ బలంగాఉంది. ఈనాడు అసమానతలు పెరిగి సామాన్య ప్రజలు అనేక ఇక్కట్లు పడుతున్న ఈ సమయంలో కమ్యూనిస్టు పార్టీలు బలహీనపడటం నిజంగా సామాన్య ప్రజల దురదృష్టం. నిజాం నవాబు పాలన నుంచి ప్రజలకు స్వేచ్ఛ లభించడానికి కారణం కమ్యూనిస్టులు చేసిన పోరాటమే. 1962 లో రష్యా చైనాల మధ్య వచ్చిన భేదాల వల్ల మన దేశంలో 1964 లో పార్టీ రెండుగా చీలడం ఆ తరువాత మరికొన్ని చీలికల వల్ల పార్టీపై ఆధారపడి నమ్ముకున్న ప్రజలకు అయోమయంలో ఒక రకమైన నైరాశ్యం భయంతో అధికారంలో ఉన్న కాంగ్రెసుకు వంత పాడటం తప్పనిసరైంది. కాని పాత తరం ఈనాటికి కమ్యూనిస్టు పార్టీపై మమకారంతో కమ్యూనిస్టులందరు కలిసి ఒకే పార్టీగా ఏర్పడి ప్రజలకు దగ్గర కావాలని కోరుకుంటున్నది.

కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబరు 26 వ తేదీన మన దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీగా ఏర్పడింది. దేశ నలుమూలల నుంచి మార్క్సిస్టు

భావాలున్న వారు ఎక్కువ మంది సమావేశమయ్యారు. ఎక్కువమంది కాంగ్రెసు లోనే ఉండి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. తమిళనాడుకు చెందిన సింగారవేలు చెట్టియార్ కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటుకు చొరవ తీసుకున్నారు. దక్షిణ భారతదేశంలో పార్టీ విస్తరణకు విశేష కృషి చేశారు. 1917 లో సోవియట్ లో బోల్షివిక్ విప్లవం విజయవంతమైన నేపథ్యంలో అనేక దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు ఏర్పడి సమాజంలో అణగారిన వర్గాల కోసం పని చేశాయి. 1962 లో రష్యా చైనాల మధ్య యుద్ధం జరగటంతో భారతదేశంలో విభేదాలతో 1964లో పార్టీ చీలికకు దారితీసి రెండుగా విడిపోయి సుందరయ్య నేతృత్వంలో మార్క్సిస్టు పార్టీగా రూపొందింది. మరల 1967 లో ఏలూరు సభలో తరిమెల నాగిరెడ్డి, చండ్ర పుల్లారెడ్డి నేతృత్వంలో మరల విడిపోవడం ఆ తరువాత నక్సలైటు ఉద్యమాన్ని సపోర్టు చేయడం జరిగింది. 1952లో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీ చీలికల వల్ల పార్లమెంట్‌లో సీట్లపరంగా నష్టపోయింది. 1940 నుంచి 1960 వరకు కాంగ్రెసు ప్రభుత్వ దమనకాండకు కమ్యూనిస్టులు అనేక ఇబ్బందులు పడ్డారు. కాంగ్రెసు ప్రభుత్వం కేరళలోని మలబారు పోలీసును రప్పించి ప్రతి కమ్యూనిస్టు కుటుంబాన్ని జల్లెడపట్టి నాయకులనే గాక సానుభూతిపరులను కూడా అరెస్టు చేసి చిత్రహింసలకు గురిచేశారు. చివరకు యలమర్రు కాటూరు గ్రామంలో కమ్యూనిస్టులు దొరకకపోవడంతో పోలీసులు స్త్రీలను వివస్త్రలను చేసి యలమర్రులో గాంధీ విగ్రహం చుట్టూ తిప్పి కమ్యూనిస్టు కుటుంబాలను భయభ్రాంతులకు గురి చేశారు. ఎన్నో ఇబ్బందులు పడి ఆనాటి కాంగ్రెసు ప్రభుత్వ దమనకాండను ఎదుర్కొని ప్రజల కోసం కమ్యూనిస్టులు నిలబడ్డారు. గతంలో బ్రిటీషు వారి పాలనలోను ఆ తర్వాత కాంగ్రెసు పాలనలోను కమ్యూనిస్టు కుటుంబాలు తల్లడిల్లిపోయాయి. కాని నమ్మిన సిద్ధాంతం కోసం అన్ని భరించి ప్రాణాలకు తెగించి కమ్యూనిస్టు పార్టీ కోసం నిలబడ్డారు. కాని పార్టీ ఇలా చీలిపోయి ప్రజలకు దూరమవుతుందని గతంలో త్యాగం చేసిన కమ్యూనిస్టు నాయకులుగాని సామాన్య ప్రజలుగాని ఆనాడు ఊహించలేదు.

మార్క్సును ఆయన అందించిన యిజం ఒంటపట్టించుకున్న కమ్యూనిస్టు నాయకులు సమాజంలోవస్తున్న మార్పులకు అనుగుణంగామారుతూ పనిచేశారు. మార్క్స్ కూడా ఆనాటి పరిస్థితులనుబట్టి ఆయన రాసినా మారుతున్న పరిస్థితులను బట్టి మారుతూ అంతిమంగా కమ్యూనిజం సాధించడమే లక్ష్యం కావాలన్నారు. ముఖ్యంగా 1940 నుంచి 1960 వరకు గ్రామంలో ఒక్క కమ్యూనిస్టు కుటుంబం ఉన్నా ఆ ఇంటిపై ఎర్రజెండా ఎగిరేది. గ్రామం మొత్తం కాంగ్రెసు వారయినా ఆ కుటుంబం జోలికి రావడానికి భయపడేవారు. నేను కమ్యూనిస్టునని గర్వంగా చెప్పుకున్న రోజులలోగ్రామాల్లో పార్టీ సభ్యులకు రాత్రి పాఠశాలలు నడిపేవారు. కర్ర సాము నేర్పేవారు. శత్రువుని ఎదుర్కోవడానికి అన్ని నేర్పి మనోధైర్యం కల్గించేవారు. ముఖ్యంగా ఆ రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలన్ని కృష్ణాజిల్లా దివి తాలూకాలో మాలెంపాటి బాలభాస్కరరావు చూసేవారు. సాంస్కృతిక కార్యక్రమాలలో యువతను తీర్చిదిద్దేవారు. పార్టీ సభ్యత్వం కావాలంటే ఎటువంటి దురలవాటు ఉన్నా ఇచ్చేవారు కాదు. ఒక్కమాటలో చెప్పాలంటే పార్టీ సభ్యుడంటే పవిత్రుడుగా భావించి గ్రామస్తులంతా మర్యాదగా చూసేవారు. కాని ప్రస్తుతం అన్ని సడలింపులతో పార్టీ నడపటంతో పార్టీలో అన్ని రకాల వారు చేరడంతో ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకం తగ్గి ఇతర పార్టీల వైపు చూస్తున్నారు. పైగా పార్టీ నడపడం ప్రస్తుతం డబ్బుతో కూడుకున్నదిగా మారింది. గతంలో ప్రజలే వరికోతలు కోసి ఆ సొమ్ము పార్టీకి ఇచ్చేవారు. ప్రస్తుతం నిధులు కోసం డబ్బున్న వారిపై ఆధారపడటంతో కూడా సామాన్య ప్రజలు పార్టీకి దూరమవుతున్నారు. ఈ స్థితిలో నాయకులకు పార్టీ నడపడం కష్టంగా మారింది. గతంలో ప్రతి పల్లెలో సెంటరులో చెట్టుపై ఎర్రజెండాలు ఎగురవేసి చెట్టు కింద కార్యక్రమాలు జరిగిన నాడు ప్రజలంతా తమ పార్టీగా భావించివారే చందాలిచ్చేవారు. ప్రస్తుతం పట్టణాల్లో తప్ప గ్రామాల్లో కార్యక్రమాలు కరువయ్యాయి. కాని ఏది ఏమైనా ఆనాటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై గొంతెత్తి పోరాటం చేసేది మాత్రం కమ్యూనిస్టులే. అందుకే ఇప్పటికి ఆ పార్టీని మరువలేక కమ్యూనిస్టు పార్టీలన్ని ఒకే పార్టీగా మారి గతంలోని వైభవాన్ని పార్టీకి తెచ్చి సామాన్యులకు అండగా నిలవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

సెల్: 9885569394

వామపక్ష ఇంద్రధనుస్సు

ఆర్వీ రామారావ్

పార్లమెంటరీ రాజకీయాలలో వామపక్షాలు బలహీనపడడం మొదలైనప్పటి నుంచి ఇక వామపక్షాల పనైపోయింది అని ఖర్చు ఖాతాలో రాసేవారు పెరిగిపోతున్నారు. వామపక్షాలు ప్రస్తుతం మూడు ప్రధాన భాగాలుగా కనిపిస్తున్నాయి. ఒకటి: పార్లమెంటరీ రాజకీయాలలో పాల్గొనే వామపక్ష పార్టీలు. రెండు: పార్లమెంటరీ రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటూ కేవలం సాయుధ పోరాటాన్నే నమ్ముకున్న వామపక్ష పార్టీలు. మూడు: ఏ వామపక్ష పార్టీతోనూ సంబంధం లేకుండా అంతర్లీనంగా వామపక్ష భావజాలంతో సామాజిక ఉద్యమాలు నడుపుతున్న బృందాలు. ఇవి ఒక రకంగా సామాజిక కార్యకర్తల బృందాలు.

వీటి సంఖ్య కూడా క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఇదివరకు నేషనల్‌అలయన్స్ ఆఫ్ పీపుల్స్ మూవ్‌మెంట్, నేషనల్ ఫిష్ వర్కర్స్ ఫోరం, ఆల్ ఇండియా యూనియన్ ఆఫ్ ఫారెస్ట్ వర్కింగ్ పీపుల్, మజ్దూర్ కిసాన్ శక్తి సంఘటన్, ఇండియన్ సోషల్ ఆక్షన్ ఫోరం, న్యూట్రేడ్ యూనియన్ ఇనిషియేటివ్, శ్రామిక్ ముక్తిదళ్, న్యూ సోషలిస్ట్ ఇనిషియేటివ్, రాడికల్ సోషలిస్ట్ కాంపేన్ ఫర్ సర్వైవల్ అండ్ డిగ్నిటీ లాంటివి తమ తమ పరిమితప్రాంతాలలో చురుకుగా ఉండేవి. ఇప్పుడు ఆ పరిస్థితీ లేదు. అయితే పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేస్తున్న మేధాపాట్కర్ లాంటి వారు వామపక్ష పార్టీలతో సంబంధం లేకుండా భావ సారూప్యం గల కొద్దిమందిని వెంట బెట్టుకుని పనిచేసేవారు. ఇప్పుడు ఆ ఉద్యమమూ చల్లబడినట్టుంది. వామపక్ష భావజాలం ఉన్నప్పటికీ కమ్యూనిస్టు పార్టీలకు దూరంగా ఉంటూ వామపక్ష సైద్ధాంతిక వాసనలున్న మేధావి వర్గం ఉంది. ఇందులో కవులు, పత్రికా రచయితలు, కళాకారులు, రచయితలు ఉన్నారు. వామపక్ష పార్టీల పేర మిగిలింది భారత కమ్యూనిస్టుపార్టీ (సీపీఐ), మార్క్సిస్టు పార్టీ (సీపీఐ–ఎం), రెవల్యుషనరీ సోషలిస్టుపార్టీ, ఫార్వర్డ్ బ్లాక్‌తో పాటు ఇటీవల పార్లమెంటరీ రాజకీయాలలో కొనసాగుతున్న కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్–లెనినిస్ట్–లిబరేషన్), సోషలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా(కమ్యూనిస్టు) లాంటివి ఉన్నాయి. వీటికి తోడు వివిధ నక్సలైట్ పార్టీలు ఉన్నాయి.

2026 మార్చికల్లా నక్సలిజం ఆనవాళ్లే లేకుండా చేస్తానని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రతిన బూనారు. అజ్ఞాతంగా ఉంటూ పనిచేస్తున్న అనేకమంది నక్సలైట్లను పిట్టలను కాల్చేసినట్టు కాల్చేస్తున్నారు. దీనిని ఆపరేషన్ కగార్ అంటున్నారు. ఈ ఒత్తిడికి తట్టుకోలేక వివిధ నక్సలైట్ బృందాలకు చెందిన ప్రధానమైన నాయకులు కూడా భారీ సంఖ్యలోనే లొంగిపోతున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే మావోయిస్టు ఉద్యమం కూడా అంతమవుతోంది అని వాదించే వారికి కొదవేలేదు. మన దేశంలో వామపక్ష భావజాలం ఏ రూపంలోనైతేనేమి చాలా బలంగానే ఉంది. చీలికలు వాలికలై ఉన్నందు వల్ల ఆ సైద్ధాంతిక ప్రభావం ప్రస్ఫుటంగా కనిపించడం లేదు. చట్టసభల్లో సీట్లను బట్టే వామపక్షాల బలాన్ని లెక్కకట్టే విచిత్ర పద్ధతి కొనసాగుతోంది. అసమానతలు అంతకంతకూ పెరగడం, హిందుత్వ రాజకీయాలు నయాదారవాద పెట్టుబడిదారీ విధానాలను అడ్డూఆపూ లేకుండా అమలు చేయడం లాంటి పరిస్థితులన్నీ వాస్తవానికి వామపక్షాలు బలంగా ఉండడానికి తోడ్పడాలి. కానీ వాస్తవం దానికి పూర్తివిరుద్ధంగా ఉంది.

గతంలో కాంగ్రెస్‌లోనూ వామపక్షం వైపు మొగ్గేవారు గణనీయంగా ఉండేవారు. రాంమనోహర్ లోహియా వంటి వారు అనుసరించింది వామపక్ష భావజాలమే. అంబేద్కర్ నాయకత్వంలోని రిపబ్లికన్ పార్టీ, దళిత్ ఫాంథర్స్ పార్టీ అలాంటివే. ఇంద్రధనుస్సు లాంటి వామపక్షాల ప్రభ క్రమంగా తగ్గుతూ వచ్చింది. సోషలిస్టు పార్టీ నామరూపాలు లేకుండా పోయింది. ములాయంసింగ్ యాదవ్, నితీశ్‌కుమార్ లాంటి వారు సోషలిస్టులన్న ఇంగువ గుడ్డలో భాగమని కూడా అనుకోలేం. వారి నాయకత్వంలోని పార్టీలు కుల సమీకరణల్లో కూరుకుపోయాయి. కుల సమీకరణల్లోనూ బీజేపీ ఆరితేరి పోతోంది. వామపక్షాలు అస్తిత్వం కోల్పోకూడదని ఆ భావ జాలాన్ని ఈసడించుకునే కొందరు కూడా కోరుకుంటున్నారు. నిజజీవితంలో ఎదురవుతున్న తిరోగమన రాజకీయాలే ఈ ఆకాంక్షకు కారణం. వామపక్షాలు బలహీనపడడానికి బలమైన కారణం ఏదోఉండి ఉండాలి. పార్లమెంటరీ రాజకీయాలే వామపక్ష పార్టీలకు అంతిమం కాదు. దానికి తోడు ప్రజోద్యమాలు కూడా శక్తిమంతంగా నిర్వహించాలి. అలాంటి పని ఎంత అరుదుగా జరిగినా జనం సమర్థిస్తూనే ఉన్నారు.

వామపక్ష పార్టీలు మతతత్వ రాజకీయాలు, మతోన్మాదం వల్ల ముంచుకొచ్చే ముప్పు గురించి దశాబ్దాలుగా హెచ్చరిస్తూనే ఉన్నాయి. ఆ ప్రమాదం గత పదిపన్నెండేళ్ల నుంచి వాస్తవమై కూర్చుంది. కానీ మతోన్మాదానికి వ్యతిరేకంగా ఆచరణలో వామపక్ష పార్టీలు నిర్వహిస్తున్న ఉద్యమాలే బలహీనంగా ఉన్నాయి. మతోన్మాదాన్ని సైద్ధాంతికగా ఎదుర్కోవడానికి జనానికి కావలసిన ఆయుధాలను వామపక్షాలు సమకూరుస్తున్న దాఖలాలు లేవు.

చట్టసభల్లో అంతో ఇంతో ప్రాతినిధ్యం ఉండాలన్న వామపక్షాల ఆశ ప్రజాపోరాటాలకు దూరమయ్యేలా చేసింది. అలాంటి పోరాటాలు బొత్తిగా చేయడం లేదనికాదు. కానీ వాటి వాడి తగ్గింది. దేశమంతటా కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వామపక్షాలు ఆ పార్టీని గద్దె దించడానికి ప్రయత్నించాయి. ఆ క్రమంలో కాంగ్రెస్‌కు బీజేపీకి సమాన దూరం పాటిస్తామన్నాయి. అయితే మొదటి నుంచీ ఈ దూరం పాటించనేలేదు. ఉదాహరణకు 1967లో అప్పటి జనసంఘం కూడా భాగస్వామ్యం ఉన్న సంయుక్త విధాయక్‌దళ్ మంత్రి వర్గాలలో సీపీఐకి కూడా ప్రాతినిధ్యం ఉండడం ఓ వైపరీత్యమే. వరదెత్తి పోయిన తరవాత ఆనకట్ట కట్టినట్టు ఎమర్జెన్సీలో సీపీఐ కాంగ్రెస్‌ను సమర్థించడం, ఆ తరవాత తప్పుఒప్పుకోవడం వల్ల ఒరిగిందేమీ లేదు. చట్ట సభల్లో సీపీఐ బలం తగ్గడం అప్పుడే మొదలైంది. వామపక్షాలు ఎంత బలహీనంగా ఉన్నాయన్నది సమస్య కానేకాదు. వామపక్షాలది ఉద్యమం కనక అందులో ఎగుడు దిగుళ్లు తప్పవు. జనం ఆకాంక్షల్లా వామపక్షాలు బలపడాలనే. వామపక్షాల బలం పుంజుకోవడం ఎంత అవసరమో, ఐక్యంగా ఉండడమూ అంతకన్నా ఎక్కువ అవసరం. ఇదే అంతిమ లక్ష్యం కావాలి. వామపక్షాల ఐక్యతే ప్రజాతంత్ర శక్తులు కలిసి రావడానికి ప్రాతిపదిక అవుతుంది.

భారత కమ్యూనిస్టు ఉద్యమచరిత్ర ఉత్కృష్టమైనది

టి. లక్ష్మీనారాయణ

భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, అమూల్యమైన త్యాగాలు, వర్ణనాతీతమైన సమరశీల పోరాటాలు – ఉద్యమాలతో నిండిన మహోన్నతమైన చరిత్ర. వందేళ్ల ఘనమైన చరిత్రతో శత వార్షికోత్సవాలను సీపీఐ జరుపుకుంటున్నది. స్వాతంత్ర్య సముపార్జన, ఆంధ్ర రాష్ట్ర సాధనలో సీపీఐ ముఖ్యభూమిక పోషించింది. విశాలాంధ్ర నినాదంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 1956 లో సాధించడంలో ముందుంది. 1969, 1972 లో సమైక్య రాష్ట్ర పరిరక్షణకు నడుంకట్టి, ఎదురొడ్డి నిలిచింది.

కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర నేటి, భావితరాలకు మార్గనిర్దేశం చేసే మహాగ్రంథం. మార్క్సిజం – లెనినిజం సిద్ధాంతం – అధ్యయనం – ఆచరణ, వీరోచిత పోరాటాలు – ఉవ్వెత్తున ఎగసిపడిన ఉద్యమాలు – అపారమైన త్యాగాలు – అనుభవాలు, ప్రజల ఆశాకిరణంగా ఎదుగుదల – సంక్షోభాల ఆటుపోట్లు – విజయాలు – పరాజయాలు, దేదీప్యమానంగా ప్రకాశిస్తూ ఉత్తేజాన్ని నింపడం – డీలాపడడం, పెరగడం – తగ్గడం, ఉద్యమం ఎత్తుపల్లాలు, కమ్యూనిస్టు నైతికతను బోధించే వర్గపోరాటల చరిత్ర. సమాజ మార్పు కోసం ఉద్యమించే ఉద్యమకారులకు మార్గదర్శకంగా నిలుస్తుంది. కమ్యూనిస్టు ఉద్యమం పునరుజ్జీవం పొందడానికి భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రను మార్క్సిస్టు – లెనినిస్టు దృక్కోణంలో సమగ్రంగా అధ్యయనం చేసి పాఠాలు నేర్చుకోవడమే ఏకైక మార్గం. బ్రిటీష్ సామ్రాజ్యవాదుల వలస పాలనపై కన్నెర్రజేస్తూ, దోపిడీరహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా, ఎర్రజెండాను సమున్నతంగా ఎగరేస్తూ, ఆవిర్భవించిన పార్టీ, సీపీఐ. స్వాతంత్ర్యం కోసం, అటుపై దేశ ఐక్యత, లౌకిక ప్రజాస్వామ్యం – సమాఖ్య వ్యవస్థ పరిరక్షణ, మార్క్సిస్టు – లెనినిస్టు సైద్ధాంతిక పునాదులపై సోషలిస్టు సమాజ నిర్మాణం కోసం, పోరుసల్పిన ఘనమైన చరిత్ర కమ్యూనిస్టు ఉద్యమానిది. అంతర్జాతీయంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న ప్రజలకు అండగా, సోషలిస్టు దేశాలతో మైత్రి సంబంధాలు పటిష్టం చేసుకుంటూ అలీనోద్యమాన్ని బలోపేతం చేయడానికి జాతీయ ప్రభుత్వానికి నికార్సుగా మద్దతిచ్చింది. ప్రగతిశీల రాజకీయ శక్తిగా దేశ రాజకీయాల్లో క్రియాశీలక మైన పాత్ర పోషించింది. కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థి–యువజన, వివిధ తరగతుల ప్రజానీకం జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి సాటిలేని పోరాటాలు –ఉద్యమాలు నిర్వహించి, త్యాగాలతో పునీత మైన ఉజ్వల చరిత్ర. 1977 లో శాస్త్రీయ విద్యా విధానం కోసం, నిరుద్యోగసమస్యకు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్–ఏఐవైఎఫ్ సంయుక్తంగా ఢిల్లీలో గొప్పర్యాలీ నిర్వహించింది. అటు తర్వాత ఎర్రకోట, రాంలీలా మైదాన్, పార్లమెంటుకు ఎదురుగా ఉన్న విశాలమైన బోట్ క్లబ్ మైదానంలో సీపీఐ, ప్రజాసంఘాలు లక్షలాది మంది శ్రమ జీవులు, మహిళలు, విద్యార్థి – యువజనులు పాల్గొన్న మహాప్రదర్శన ఎందరికో స్ఫూర్తి నిచ్చింది. ప్రభుత్వ విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసి, ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపే విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా 2000 ఆగస్టు 28 న హైదరాబాదులోని బషీర్‌బాగ్‌లో యాభైవేల మందికి పైగా పాల్గొన్న మిలిటెంట్ పోరాటం జరిగి ఇరవైఐదేళ్లు గడిచాయి. అలాంటి "మిలిటెంట్ స్ట్రగుల్" దేశంలో మరొకటి జరగలేదు. విద్యార్థి ఉద్యమంలో, సీపీఐ ఏఐటీయూసీ నిర్వహించిన ఉద్యమాలెన్నింటిలోనో ప్రత్యక్షంగా భాగస్వామిని. ఉద్యమాల మధురానుభూతులు నా స్మృతిపథంలో పదిలంగా ఉన్నాయి. అవి వర్ణనాతీతం. వందేళ్ల సుదీర్ఘ ప్రయాణంలో సీపీఐ తప్పొప్పులు, తప్పటడుగులు లేవా అంటే ఉన్నాయి. వాటిపై మార్క్సిస్టు చరిత్రకారులు పరిశోధన చేసి, సహేతుకమైన నిర్ధారణలు చేయవచ్చు.

సీపీఐ పుట్టుక నేపథ్యం: ప్రపంచ పరిణామాలను మూల మలుపు తిప్పిన1917 రష్యన్ మహత్తర అక్టోబర్ సోషలిస్ట్ విప్లవం నుంచి ప్రేరణపొందిన భారతీయులు అనేకమంది దేశవ్యాపితంగా కమ్యూనిస్టు భావజాలంవైపు ఆకర్షితు లయ్యారు. మార్క్సిజాన్ని–రష్యన్ విప్లవోద్యమాన్ని అధ్యయనంచేశారు. మన దేశంలో కమ్యూనిస్టు ఉద్యమనిర్మాణానికి ఉద్యుక్తులయ్యారు. కొంతమంది భారతీయులు విదేశాలలో నివసిస్తూనే ఉద్యమ నిర్మాణానికి రహస్యంగా కృషిచేశారు. స్వదేశంలో, విదేశాల్లో వివిధ స్రవంతులు కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి చేసిన కృషి చరిత్ర పుటల్లో నిక్షిప్తమై ఉన్నది. 1958 ఏప్రిల్ 6నుంచి 13వరకు అమృత్ సర్‌లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ ప్రత్యేక మహాసభలో ఆమోదించిన పార్టీ నిబంధనావళి ముందుమాటలో, "మన దేశ విముక్తి పోరాటంలో, అక్టోబరు మహావిప్లవం ప్రేరణతో స్వాతంత్ర్యం సాధించడానికి కొత్త మార్గాలను అన్వేషిస్తున్న భారతీయ విప్లవకారుల ప్రయత్నాల ఫలితంగా భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్భవించింది" అని పేర్కొన్నారు. దేశం లోపల, దేశంవెలుపల సంభవించిన చరిత్రాత్మక పరిణామాల ఫలితమే సీపీఐ పుట్టుక. దేశంలో చెల్లాచెదురుగా ఉన్న కమ్యూనిస్టులు, వివిధ కమ్యూనిస్టుగ్రూపుల ప్రతినిధులు మొట్ట మొదటిసారి పారిశ్రామిక నగరమైన కాన్పూరులో 1925 డిసెంబరు26 నుంచి 29వరకు సమావేశమై, అధికారికంగా భారత కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటుచేసి, మొదటికేంద్ర కమిటీని, కామ్రేడ్ ఎస్వీ ఘాటేను ప్రప్రథమ ప్రధానకార్యదర్శిగా ఎన్నుకున్నారు.

- మిగతా 5 లో

కంటి చూపు కోల్పోయిన దగ్గు మందు బాధిత బాలుడు

భోపాల్: విషపూరిత దగ్గు మందు కారణంగా మూత్రపిండాలు దెబ్బతిన్న ఆ చిన్నారి మూడు నెలలకు పైగా ప్రాణాలతో పోరాడాడు. అయితే ప్రాణాలు దక్కించుకున్నప్పటికీ కంటిచూపు, కదలికను కోల్పోయాడు. చింద్వారా జిల్లాలోని జాతచ్చపర్ గ్రామానికి చెందిన ఐదేళ్ల కునాల్ యదువంశి ఆగస్ట్ 24న జ్వరం, దగ్గుతో బాధపడ్డాడు. డాక్టర్ సూచన మేరకు 'కోల్డ్‌రిఫ్' దగ్గు సిరప్‌ను తల్లిదండ్రులు తాగించారు.

కాగా, ఆ తర్వాత బాలుడు కునాల్ ఆరోగ్యం క్షీణించింది. విషపూరిత దగ్గు మందు వల్ల ఆ చిన్నారి రెండు మూత్రపిండాలు దెబ్బతిన్నట్లు వైద్యపరీక్షల్లో నిర్ధారణ అయ్యింది. బాలుడి ఆరోగ్య పరిస్థితి మరింత దిగజారడంతో ఆగస్టు 30న నాగ్‌పూర్‌కు రిఫర్ చేశారు. ఎయిమ్స్ నాగ్‌పూర్‌తో సహా అనేక ఆసుపత్రుల్లో కునాల్‌ను అతడి తండ్రి చేర్చాడు. ఆ బాలుడు బతికే అవకాశాలు చాలా తక్కువ అని వైద్యులు చెప్పారు. మరోవైపు బాధాకరమైన రోజువారీ డయాలసిస్‌ను నెలరోజులపాటు కునాల్‌కు కొనసాగించారు. 115 రోజుల ఇంటెన్సివ్ చికిత్స తర్వాత ఆ బాలుడు మృత్యువును జయించి ఇంటికి తిరిగి చేరుకున్నాడు. అయితే దగ్గు సిరప్ విష ప్రభావం వల్ల కంటిచూపు కోల్పోయాడు. అలాగే నాడీ వ్యవస్థపై ప్రభావం వల్ల సరిగ్గా నడవలేకపోతున్నాడు. అయితే మృత్యువును జయించిన మాదిరిగానే దీర్ఘకాలిక వైద్య సంరక్షణ, పునరావాసంతో ఆ బాలుడి నడక మెరుగుపడవచ్చని వైద్యులు, తల్లిదండ్రులు ఆశిస్తున్నారు.

పర్యావరణ సమతుల్యతపై కేంద్రం దాడి

- మైనింగ్, రియల్ ఎస్టేట్ కోసమే ఆరావళి పర్వతాలపై కొత్త భాష్యం
- తీవ్రంగా విమర్శించిన కాంగ్రెస్



న్యూదిల్లీ: పర్యావరణ పరిరక్షణ చట్టాలను బలహీనపరచడం ద్వారా మోదీ సర్కారు పర్యావరణ సమతుల్యతపై నిర్ణయాత్మక దాడిని చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఆరావళి పర్వతాలపై కేంద్రం ఇచ్చిన కొత్త పునర్నిర్వచనం ప్రకారం 90 శాతం కంటే ఎక్కువ ప్రాంతాలకు రక్షణలో ఉండవని... పైగా ఆ పర్వత శ్రేణులను మైనింగ్, రియల్ ఎస్టేట్, ఇతర కార్యకలాపాలకు ఉపయోగించవచ్చని తెలిపింది. ఈ మేరకు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా వ్యాఖ్యానించారు. పర్యావరణ పరిరక్షణ చట్టాలను బలహీనపరచడం, కాలుష్య నిబంధనలను సడలించడం ద్వారా ప్రభుత్వం పర్యావరణ సమతుల్యతపై దాడి చేస్తోందని జైరాం రమేశ్ విమర్శించారు. మోదీ సర్కార్ ఇప్పుడు 100 మీటర్ల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న ఆరావళి పర్వతాలను మాత్రమే రక్షించబోతోందని... నిజానికి ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా గణాంకాలను పరిశీలించినట్లయితే ఆరావళి కొండలలో 8.7 శాతం మాత్రమే 100 మీటర్ల కంటే ఎత్తైనవి ఉన్నాయన్నారు. కేంద్రం కొత్త నిర్వచనం ప్రకారం ఆరావళి పర్వతాల్లో 90 శాతానికి పైగా రక్షణలో ఉండవన్నారు. ఇప్పటికే నాశనమైన పర్యావరణ వ్యవస్థను మరింత దెబ్బతీసే మైనింగ్, రియల్ ఎస్టేట్, ఇతర కార్యకలాపాలకు వాటిని వాడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతటి పచ్చి నిజాన్ని కప్పిపుచ్చలేరని ఎద్దేవా చేశారు. కేంద్రంలోని మోదీ సర్కారు కాలుష్య ప్రమాణాలను సడలించడం, పర్యావరణం, అటవీ చట్టాలను బలహీనపరచడం, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్, పర్యావరణానికి సంబంధించిన ఇతర సంస్థలను నిర్వీర్యం చేయడం వంటి పనులు చేస్తోందని... పర్యావరణ సమతుల్యతపై దాడి చేసిందనడానికి ఆరావళి పర్వతాలు మరొక ఉదాహరణగా పేర్కొన్నారు. పర్యావరణ సమస్యల విషయానికి వస్తే ప్రధాని మోదీ ప్రపంచ చర్చకు, ఆయన లోకల్ వాక్‌కు మధ్య ఎలాంటి సంబంధం లేదని జైరాం రమేశ్ స్పష్టం చేశారు. ఆరావళి పర్వత శ్రేణుల్లో రాష్ట్రాలు కొత్తగా మైనింగ్ లీజులేవీ ఇవ్వకుండా నిషేధం విధిస్తున్నట్లు బుధవారం కేంద్ర ప్రకటించిన సంగతి విదితమే. గుజరాత్ నుంచి జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వరకూ విస్తరించి ఉన్న ఆ శ్రేణుల సమగ్రతను పరిరక్షించేందుకు, గనుల అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ క్రమంలోనే సంబంధిత రాష్ట్రాలైన హర్యానా, రాజస్థాన్, గుజరాత్ ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులకు మంత్రిత్వ శాఖ ఒక లేఖ రాసింది. టి.ఎన్. గోదావర్మన్ తిరుముల్పాద్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో రిట్ పిటిషన్ (సివిల్) నెం.202/1995కు సంబంధించి 2025 నవంబర్ 20 నాటి తీర్పులో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశానికి అనుగుణంగా, అరావళి పర్వత శ్రేణుల్లో కొత్త మైనింగ్ లీజుల మంజూరుపై నిషేధం, కొనసాగుతున్న మైనింగ్ కార్యకలాపాలపై కఠినమైన నియంత్రణ గురించి ఈ లేఖలో ప్రస్తావించింది. సుస్థిర మైనింగ్ నిర్వహణ ప్రణాళిక (ఎంపీఎస్ఎం) సిద్ధమయ్యే వరకు ఆరావళి ప్రాంతంలో కొత్త మైనింగ్ లీజులను మంజూరు చేయొద్దని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఇందులో గుర్తు చేసింది. మరోవైపు, ఆరావళి శ్రేణుల్లో ఇంకా ఏయే ప్రాంతాలు, జోన్లలో తవ్వకాలను నిషేధించడం అవసరమో గుర్తించాలని భారత అటవీ పరిశోధన, విద్యా మండలి (ఐసీఎఫ్ఆర్ఈ)కి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ లేఖ రాసింది.

చైనాలో నన్ను నిర్బంధించారు

భారత వ్లాగర్ ఆరోపణ

న్యూదిల్లీ: చైనాలో అక్కడి అధికారులు తనను నిర్బంధించారని భారతదేశానికి చెందిన ఒక వ్లాగర్ ఆరోపించాడు. అరుణాచల్ ప్రదేశ్ తమ భూభాగమే అని మాట్లాడే భారతీయులను చైనా వేధింపులకు గురి చేస్తోంది. ఇటీవలే షాంఘై విమానాశ్రయంలో లేఓవర్ సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన ఓ భారతీయ మహిళను చైనా అధికారులు వేధించినట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఓ వ్లాగర్‌ను చైనా నిర్బంధించింది. అనంత్ మిత్తల్ 'ఆన్ రోడ్ ఇండియన్' పేరుతో యూట్యూబ్ ఛానల్ నడుపుతున్నాడు. ట్రావెల్ వ్లాగ్స్ చేస్తూ వీడియోలను యూట్యూబ్‌లో పోస్టు చేస్తుంటాడు. ఇటీవలే అతడు చైనా వెళ్లాడు. అయితే, అక్కడ తనకు ఎదురైన అనుభవాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించాడు. గ్వాంగ్‌జౌ ఎయిర్‌పోర్టులో ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ సమయంలో కొందరు అధికారులు తనను పక్కకు తీసుకెళ్లినట్లు చెప్పాడు. ఓ ప్రాంతంలో నిర్బంధించినట్లు వివరించాడు. ఆ సమయంలో కనీసం ఆహారం కూడా ఇవ్వలేదని పేర్కొన్నాడు. అక్కడి భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించేందుకు కూడా అనుమతించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తన లగేజీని మొత్తం తనిఖీలు చేశారని... ఐప్యాడ్ మినహా తన దగ్గరున్న ఎలక్ట్రానిక్ పరికరాలన్నింటినీ స్వాధీనం చేసుకున్నట్లు వివరించాడు. దాదాపు 15 గంటల పాటు తనను నిర్బంధంలోనే ఉంచినట్లు పేర్కొన్నాడు. విచారణ అనంతరం విడుదల చేసినట్లు వెల్లడించాడు. ఈ ఘటన తనను తీవ్రంగా బాధించిందని ఆవేదన వ్యక్తం చేశాడు. అరుణాచల్ ప్రదేశ్ విషయంలో తాను తీసుకున్న వైఖరి వల్లే ఈ సమస్య వచ్చిందని అతడు పేర్కొన్నాడు. కాగా, ట్రాన్సిట్ హాల్ట్ సందర్భంగా తన భారతీయ పాస్‌పోర్టును గుర్తించడానికి నిరాకరించిన చైనా ఇమిగ్రేషన్ అధికారులు షాంఘై విమానాశ్రయంలో తనను 18 గంటలపాటు బంధించి తీవ్ర వేధింపులకు గురి చేశారని అరుణాచల్ ప్రదేశ్ మహిళ థోంగ్‌దోక్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నెల 21న లండన్ నుంచి జపాన్ ప్రయాణిస్తూ మూడు గంటల పాటు షాంఘై ఎయిర్‌పోర్టులో లే ఓవర్ నిమిత్తం ఆమె ఆగారు. పాస్‌పోర్టులో తన పుట్టిన ప్రదేశం అరుణాచల్ ప్రదేశ్ అని ఉన్న కారణంగా తన పాస్‌పోర్టు చెల్లదని ఇమిగ్రేషన్ కౌంటర్ అధికారులు ప్రకటించారని ఆమె ఆరోపించారు. ఈ వేధింపులపై ఆమె ప్రధాని మోదీకి కూడా లేఖ రాసినట్లు చెప్పారు.

(4వ పేజీ తరువాయి)

భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర ఉత్కృష్టమైనది

స్వాతంత్రోద్యమంలో మొదటగా "సంపూర్ణ స్వాతంత్ర్యం" డిమాండ్‌ను బహిరంగంగా లేవనెత్తి, 1921 లో అహమ్మదాబాద్‌లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలో ఒక ప్రత్యేక తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ఘనత కమ్యూనిస్టులదే. ఆ సభలో తిరస్కరించినప్పటికీ, ఆ డిమాండును ప్రజల్లోకి తీసుకెళ్లి, మద్దతు కూడగట్టారు. అటుపై 1927 లో మద్రాసులో జరిగిన కాంగ్రెస్ మహాసభ ఆమోదించింది. 1930 తర్వాత సంపూర్ణ స్వాతంత్ర్యం నినాదం యావత్తు భారత జాతి రణన్నినాదమయ్యింది. రైతులు, ఇతర శ్రమజీవులను, విద్యార్థులు, కవులు, కళాకారులు, మేధావులను సంఘటితపరచి స్వాతంత్రోద్యమంలో భాగస్వాములను చేసిన ఖ్యాతి కమ్యూనిస్టులదే. 1936 లో ఆల్ ఇండియా కిసాన్ సభ, అఖిల భారత విద్యార్థి సమాఖ్య, ప్రోగ్రెసివ్ రైటర్స్ అసోసియేషన్ ద్వారా కవులను, ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ ద్వారా కళాకారులను, మేధావులను ఆకర్షించి సామ్రాజ్యవాద వ్యతిరేక, సోషలిస్ట్ భావాలను విస్తృతంగా వ్యాప్తి చేశారు. ఈ ప్రజాసంఘాలు స్వాతంత్ర్య సమరంలో క్రియాశీలకంగా భాగస్వాములయ్యాయి. కార్మిక హక్కులు, భూస్వామ్య వ్యతిరేక డిమాండ్లను, జమీందారీ వ్యవస్థ రద్దు వంటి వర్గ సమస్యలు, విద్యార్థి- యువజన సమస్యలపై చైతన్యపరచి, ఉద్యమబాట పట్టించింది.

బ్రిటీష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో గుబులు రేపింది: కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణాన్ని మొగ్గలోనే నలిపేయాలని బ్రిటీష్ సామ్రాజ్యవాదులు కమ్యూనిస్టులపై అక్రమంగా కుట్ర కేసులు బనాయించి, అరెస్టులు చేసి, జైళ్లలో నిర్బంధించి, విచారణలు- అణచివేతకు పూనుకున్నారు. ఎంఎన్ రాయ్, అబనీ ముఖర్జీ, వారి సహచర వలస భారతీయ యువకులు 1920 అక్టోబరులో తాష్కెంట్ (పూర్వ సోవియట్ యూనియన్) పట్టణంలోని "ఇండియన్ హౌస్" లో సమావేశమై భారతీయ కమ్యూనిస్టు గ్రూపుగా ఏర్పడ్డారు. అందులో సభ్యులుగా చేరిన వారిలో ఎక్కువ మంది ముజాహిర్యువకులు (ముహాజీర్ అంటే అణచివేత నుంచి తప్పించుకోవడానికి తమ దేశాన్ని విడిచిపెట్టే వారిని సూచించడానికి ఉపయోగించే అరబిక్ పదం) కాబూల్ మీదుగా రహస్యంగా సోవియట్ యూనియన్‌కు వెళ్లి, ఎంఎన్ రాయ్ సహకారంతో తాష్కెంట్ మిలిటరీ స్కూల్‌లో శిక్షణ పొందుతున్నవారు. ఏడాది గడవక ముందే ఆ స్కూల్‌ను మూసేస్తే, మాస్కో వెళ్లి కమ్యూనిస్టు విశ్వవిద్యాలయంలో కొంత కాలం రాజకీయ శిక్షణ పొంది, భారతదేశానికి తిరిగొస్తున్న యువకులపై (1922-23) పెషావర్ కుట్ర కేసు పెట్టి, జైలు శిక్షలు విధించింది బ్రిటీష్ వలస ప్రభుత్వం. భారత కార్మిక వర్గానికి సమరశీల పోరాట వేదికగా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 1920 లో ఉద్భవించింది. నాడు వివిధ ప్రాంతాల్లో కమ్యూనిస్టులు చెల్లాచెదురుగా ఉండేవారు. కాన్పూర్ బోల్షివిక్ కుట్ర కేసును 1924 లో బనాయించి, ప్రముఖ కమ్యూనిస్టు, కార్మిక నాయకులను జైళ్లలో పెట్టి, విచారణ పేరుతో నిర్బంధకాండకు గురిచేశారు. బ్రిటీష్ ఇండియా సార్వభౌమత్వాన్ని రాజు, చక్రవర్తికి లేకుండా హరించాలని కుట్ర చేశారని మీరట్ కుట్ర కేసు (1929-33) ను 29 మంది (వారిలో ముగ్గురు ఆంగ్లేయులు కూడా ఉన్నారు) పై బనాయించింది. ఇది ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. మార్క్సిస్ట్ భావజాలం వ్యాప్తి చెందితే బ్రిటీష్ పాలనకు నూకలు చెల్లుతాయన్న భయంతో నాయకులపై కేసు పెట్టి, ఇరవైఏడు మందిని దోషులుగా నిర్ధారించి, కఠిన శిక్షలు వేసింది. కమ్యూనిస్టు క్రియాశీలతను అరికట్టాలని బ్రిటీష్ సామ్రాజ్యవాదులు భావిస్తే, విచారణను కమ్యూనిస్టులు శక్తిమంతమైన ప్రజావేదికగా మలచుకున్నారు. ఇది భారత రాజకీయాల్లో సీపీఐ స్థానాన్ని బలోపేతం చేయడానికి సహాయపడింది. ఈ కుట్ర కేసులు కమ్యూనిస్టుల అచంచలమైన విశ్వాసాన్ని బలహీనపరచలేక పోయాయి. పైపెచ్చు, సైద్ధాంతిక ఆలోచనలకు పదును పెట్టేలా చేశాయి. కమ్యూనిస్టుల ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాయి.

మీరట్ కుట్ర కేసు ముద్దాయిలలో ఒకరైన అమీర్ హైదర్‌ఖాన్ బ్రిటీష్ పోలీసులకు దొరకకుండా తప్పించుకుని, వివిధ దేశాల మీదుగా మాస్కోకు వెళ్లి, తిరిగొచ్చి, 1931 లో మద్రాసులో అజ్ఞాతవాస జీవితం గడుపుతూ, దక్షిణ భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి బీజాలు నాటారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య, కామ్రేడ్ కంభంపాటి సత్యనారాయణను మార్క్సిస్టు భావజాలం వైపు ఆకర్షించి, పార్టీలోకి తీసుకొచ్చిన ప్రముఖ విప్లవకారుడు అమీర్ హైదర్‌ఖాన్. దేశ విభజన తర్వాత పాకిస్థాన్‌లో ఉండేవారు. 1988 లో దిల్లీకి వచ్చారు. సీపీఐ కేంద్ర కార్యాలయం అజయ్ భవన్‌లో కొద్ది రోజులు ఉన్నారు. గులాం హుస్సేన్ అనే అతను హిజారత్ ఉద్యమంలో కాబూల్ మీదుగా సోవియట్ యూనియన్‌కు వెళ్లి, ప్రాచ్యదేశ విద్యార్థి కమ్యూనిస్టు విశ్వవిద్యాలయంలో కొంత కాలం శిక్షణ పొందిన మీదట తిరిగొచ్చిన గులాంహుస్సేన్ ఇచ్చిన సమాచారంతో పోలీసులు తనను అరెస్టు చేశారని అమీర్ హైదర్‌ఖానే వెల్లడించారు. 1931 మార్చి 23 న భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లను లాహోర్ జైలులో ఉరితీశారని, దేశ ప్రజల్లో, ప్రత్యేకించి యువతలో భావోద్వేగం పెల్లుబుకిందని చెప్పారు. విప్లకారుల త్యాగాల చరిత్ర అజరామరమైనది. పార్టీ పుట్టుక మొదలు పదిహేడు సంవత్సరాల పాటు అత్యంత కఠినమైన పరిస్థితుల్లో రహస్యంగానే పని చేసింది. స్వాతంత్ర్య సాధనే లక్ష్యంగా, విభిన్న రాజకీయ పక్షాల వారికి విశాలమైన ఉద్యమ వేదికగా ఉన్న నాటి కాంగ్రెసులో ఒక భాగంగా ఉండి పని చేసింది. సైద్ధాంతిక, రాజకీయ ఎత్తుగడలు, పోరాట రూపాలపై విధాన నిర్ణయాలు- ఆచరణలో భిన్న వైఖరులు ఉన్నా చారిత్రకంగా ఐక్యతావసరాన్ని గుర్తించి, 1945 వరకు కాంగ్రెసులో ఉండి పనిచేసిన కమ్యూనిస్టులు ఐక్యంగా ఎందుకు ఉండలేక పోయారో! సీపీఐ సైద్ధాంతిక - రాజకీయ, సంస్థాగత కార్యకలాపాలు, పుట్టుక-ఎదుగుదల, అభివృద్ధి - క్షీణత లోతుపాతుల్లోకి వెళ్లే సందర్భం కాదు. 1920 కి ముందు- తర్వాత, పార్టీ ఆవిర్భవించిన 1925 నుంచి పార్టీ చీలిన 1964 వరకు నాలుగు దశాబ్దాల చరిత్ర ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర. దానికి కమ్యూనిస్టులు అందరూ వారసులే.

స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో కమ్యూనిస్టులకు ఎదురైన అగ్నిపరీక్ష: భారత స్వాతంత్ర్య సమరం ఉచ్ఛస్థితిలో కొనసాగుతున్న పూర్వరంగంలో రెండవ ప్రపంచ యుద్ధం 1939 సెప్టెంబరు 1 న పోలెండ్‌పై ఫాసిస్టు హిట్లర్ నేతృత్వంలోని నాజీ జర్మనీ దండయాత్రతో మొదలయ్యింది. యుద్ధం ప్రారంభమైన ఏడాదికి, 1940 సెప్టెంబర్ 27 న బెర్లిన్‌లో నాజీ జర్మనీ, ఫాసిస్ట్ ఇటలీ, ఇంపీరియల్ జపాన్ అధినేతలైన అడాల్ఫ్ హిట్లర్, బెనిటో ముస్సోలినీ, నోబుసుకే కిషి సమావేశమై ప్రపంచ ఆధిపత్యాన్ని సాధించాలన్న లక్ష్యంతో త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకున్నారు. ఫాసిస్ట్ దేశాల కూటమి ఏర్పడింది. 1945 మే 9 న సోవియట్ యూనియన్ "రెడ్ ఆర్మీ" చేతుల్లో ఘోరమైన ఓటమి చవిచూసిన మీదట నాజీ జర్మనీ లొంగిపోవడంతో ముగిసింది. కానీ, అత్యంత బలహీన స్థితిలోకి నెట్టబడ్డ సామ్రాజ్యవాద జపాన్‌లోని హిరోషిమా - నాగసాకిపై అమెరికన్ సామ్రాజ్యవాదులు ప్రపంచ ఆధిపత్యం కోసం 1945 ఆగస్టు 6 న అణు బాంబులు వేసి, రెండు లక్షల మంది ప్రాణాలు బలిగొన్నారు. అణు బాంబుల దాడులతోనే సెప్టెంబరు 2 న జపాన్ అధికారికంగా లొంగిపోవడంతో రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిందని ప్రచారం చేసుకున్నారు. 1939-1941 మధ్య జరిగిన యుద్ధం సామ్రాజ్యవాద దేశాల మధ్య యుద్ధంగా పరిగణించి సీపీఐ వ్యతిరేకించింది. ఎప్పుడైతే ఫాసిస్టు హిట్లర్ సైన్యం 1941 జూన్ 22 న ప్రప్రథమ సోషలిస్టు దేశమైన సోవియట్ యూనియన్‌పై దాడి చేసిందో, యుద్ధం స్వభావం మౌలికంగా మారిపోయిందని ప్రపంచ ప్రజలు భావించారు. మన దేశ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రపంచంపై విరుచుకుపడ్డ ఫాసిజం నిజ స్వరూపాన్ని పసిగట్టిన సీపీఐ అంతర్జాతీయ కార్మికవర్గ దృక్పథంతో ఆ యుద్ధ దశను "ఫాసిస్టు వ్యతిరేక ప్రజా యుద్ధం" గా అభివర్ణించి, సోవియట్ యూనియన్‌కు మద్దతుగా నిలిచి, ప్రజలను కూడగట్టింది. ఆ యుద్ధంలో నాజీ జర్మనీ-ఇటలీ - జపాన్‌కు వ్యతిరేకంగా బ్రిటీష్ సామ్రాజ్యవాదం, తన దేశ రక్షణ కోసం సోవియట్ యూనియన్‌తో చేతులు కలిపింది. ఆ సందర్భంలోనే సీపీఐపై ఉన్న నిషేధాన్ని 1942 జూలైలో తొలగించింది. 1942 ఆగస్టు 8 న జాతీయ కాంగ్రెస్ "క్విట్ ఇండియా" తీర్మానాన్ని ఆమోదించింది. ఆ తీర్మానంలో పరస్పర వ్యతిరేక దృక్పథాలున్నాయంటూ సీపీఐ భిన్నాభిప్రాయం వ్యక్తం చేసింది. జైళ్లలో నిర్బంధించిన జాతీయ నాయకులను విడుదల చేయాలని, జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న డిమాండ్లతో 1942-45 మధ్య కాలంలో సీపీఐ దేశ వ్యాపితంగా ఆందోళనలు నిర్వహించి, కార్మికులను, రైతులను, విద్యార్థులను పెద్ద ఎత్తున భాగస్వాములను చేసింది. అయినా, కాంగ్రెసులోని కమ్యూనిస్టు వ్యతిరేకులు కాంగ్రెస్ నాయకత్వానికి ఫిర్యాదులు చేయడం, మీపై ఆరోపణలు ఉన్నాయంటూ అపనింద మోపి, కాంగ్రెస్‌లో ఉన్న కమ్యూనిస్టులను బయటకు పంపారు. "ఆగస్టు ఉద్యమం- కమ్యూనిస్టులు, కాంగ్రెసు కార్యవర్గానికి కమ్యూనిస్టుల జవాబు" అన్న శీర్షికతో నాటి సీపీఐ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పీసీ జోషి పేరుతో ప్రచురించిన పుస్తకంలో స్వాతంత్ర్య వాంఛ - ఫాసిస్టు వ్యతిరేక వైఖరితోనే ఉద్యమాన్ని కొనసాగించామని గట్టి సమాధానం ఇచ్చారు. హిట్లర్, ముస్సోలినీలతో జట్టు కట్టిన జపాన్ మనకు స్వాతంత్ర్యం సంపాదించి పెడుతుందని కొందరు భ్రమలు పెట్టుకొని, వారికి కొమ్ముకాశారని, వారిని ఎందుకు ఉపేక్షిస్తున్నారని నిగ్గదీశారు. 1942 ఏప్రిల్ 6 న జపాన్ విశాఖపట్నంపై బాంబు దాడి కూడా చేసింది. సీపీఐ జాతీయ, అంతర్జాతీయ బాధ్యతలను మేళవించి పోరాడింది. అయినా, చరిత్రహీనులు కొందరు తరచూ దానిపై కువిమర్శలు చేస్తూనే ఉంటారు. అది కూడా స్వాతంత్ర్యం కోసం పోరాడిన చరిత్రలేని వారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలకు తెగించి పోరాడుతూ, అండమాన్ దీవుల్లో పదహారు సంవత్సరాలు బ్రిటీష్ జైళ్లలో మగ్గిన బాబా సోహన్‌సింగ్ భాక్నా, గుర్‌ముఖ సింగ్, పృథ్వీసింగ్ ఆజాద్ (1986 ఆగస్టు 12 న లక్నోలో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ స్వర్ణోత్సవాలను ప్రారంభించడానికి ఆజాద్‌ని ఆహ్వానించే అవకాశం నాకు లభించింది.), సోహన్‌సింగ్ జోష్, చిట్టగాంగ్, గదర్ సాయుధ పోరాట విప్లవకారులు, సర్దార్ భగత్‌సింగ్ సహచరులు, అనేక మంది విప్లవకారులు,

సమరయోధులు, స్వాతంత్ర్యం కోసం నికార్సుగా రాజీలేని పోరాటం చేసిన పార్టీగా సీపీఐని ప్రేమించారు. యుద్ధ కాలంలోను, యుద్ధం తర్వాత జైళ్ల నుంచి నేరుగా కలకత్తాలోని సీపీఐ కార్యాలయానికి వచ్చి పార్టీలో చేరారు. అంతకంటే మించిన సర్టిఫికెట్ సీపీఐకి ఎవరి నుంచి కావాలి. హిట్లర్ ఫాసిజంపై సోవియట్ యూనియన్ ఘన విజయం సాధించడంతో బ్రిటీష్ సామ్రాజ్యవాదులతో పాటు ప్రపంచ సామ్రాజ్యవాద శక్తులు బలహీనపడ్డాయి. ఫలితంగానే మన దేశంతో పాటు మిగతా ప్రపంచ దేశాలు స్వేచ్ఛా స్వాతంత్ర్యం పొందగలిగాయి.

1946-1947 లో పశ్చిమబెంగాల్‌లో తేభాగా రైతాంగ పోరాటం,1946 లో ట్రావెన్‌కోర్ సంస్థానంలో పున్నప్రా-వాయలార్ తిరుగుబాటు, 1946-51 మధ్య కాలంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, సీపీఐ నిర్వహించిన ఈ భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు చరిత్రాత్మకమైనవి. పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు కీలకమైనవి. ఎన్నికలు కూడా కమ్యూనిస్టులకు ఒక పోరాట రూపమే. ఒకవైపున పోరాటాలు చేస్తూనే, ఎన్నో అవరోధాలు ఎదురౌతున్నా, 1951-52 లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసి, పార్లమెంటులో రెండవ పెద్ద పార్టీగా నిలిచింది. మొదటి ప్రతిపక్ష పార్టీగా రికార్డు సృష్టించింది. అనేక రాష్ట్రాల శాసన సభల్లో బలమైన రాజకీయ శక్తిగా ఎదిగింది. 1957 లో కేరళ శాసనసభ ఎన్నికలలో విజయదుందుభి మోగించి, దేశంలో మొట్టమొదట ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన కాంగ్రెసేతర ప్రభుత్వం, కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కామ్రేడ్ ఈఎంఎస్ నంబూద్రిపాద్ ముఖ్యమంత్రిగా ఏర్పాటు చేసి, చరిత్ర సృష్టించింది. నాటి కాంగ్రెస్ గుత్తాధిపత్యానికి ప్రత్యామ్నాయంగా ప్రజల గుర్తింపు పొందింది. ఆ ప్రభుత్వాన్ని నాడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 1959 లో ఆర్టికల్ 356 ను ప్రయోగించి అప్రజాస్వామికంగా రద్దు చేసింది. ఆ దుర్మార్గాన్ని ఎండగడుతూ దేశ వ్యాపితంగా భారీ స్థాయిలో ఉద్యమం నిర్వహించింది.

చీలిక వినాశకరం-ఐక్యతే బలం: అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో భిన్నాభిప్రాయాలు పొడచూపి, సోవియట్ యూనియన్ - చైనా భిన్న ధృవాలుగా మారడం, కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అనుసరించాల్సిన వైఖరి, విప్లవ పంథాపై భిన్న దృక్పథాలు, ఆలోచనల మధ్య సంఘర్షణ, ఆంతరంగిక చర్చల నేపథ్యంలోనే 1962 లో భారతదేశంపై చైనా దాడితో తలెత్తిన భిన్నాభిప్రాయాలు చిలికిచిలికి తుపానుగా పరిణమించాయి. ఆ సైద్ధాంతిక, రాజకీయ విభేదాల మూలంగా 1964 లో పార్టీ రెండుగా చీలిపోయింది. పార్టీ చీలిక ప్రజా సంఘాలలో చీలికకు దారి తీసింది. అటుపై ఇంకా చీలికల వైపు ఉద్యమం ప్రయాణించి, ఒక బలహీనమైన స్థితికి నెట్టబడింది. 1990 తర్వాత సోవియట్ యూనియన్‌తో పాటు ఇతర సోషలిస్టు దేశాల పతనం, అంతర్జాతీయ- జాతీయ పరిణామాలు, పెట్టుబడిదారీ ప్రపంచీకరణ విధానాలు, మతోన్మాద శక్తులు- బడా కార్పొరేట్ శక్తుల కలయిక కమ్యూనిస్టు ఉద్యమానికి తీవ్ర సవాలుగా పరిణమించిన పూర్వ రంగంలో వామపక్షాలు ఐక్య ఉద్యమాల ఆలోచనలకే పరిమితమయ్యాయి. ప్రగతిశీల శక్తుల శ్రేయోభిలాషులు, శ్రామిక ప్రజలేమో కమ్యూనిస్టు ఉద్యమం ఒక్కటైతే దేశానికి మేలు జరుగుతుందని ఆశాభావంతో ఎదురు చూస్తున్నారు. కమ్యూనిస్టు ఉద్యమం ప్రతిష్ట, పూర్వస్థితిని తిరిగి సంపాదించుకోవడం మొత్తం ఉద్యమ ప్రక్షాళనపై ఆధారపడి ఉంటుంది.

స్వాతంత్ర్య పోరాటంలో సీపీఐ విలక్షణమైన పాత్ర పోషించింది. సామ్రాజ్యవాద వ్యతిరేక, జాతీయంగా సామాజిక, ఆర్థికాంశాలతో కూడిన విప్లవ లక్ష్యాలను మిళితం చేసి ప్రజలను, ప్రత్యేకంగా శ్రామిక ప్రజలను చైతన్యపరచి, సంఘటితంచేసి, ఉద్యమంలో భాగస్వాములను చేసింది. స్వాతంత్ర్యానంతరం సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధించలేదన్న అంశంపై కొంత కాలం తర్జనభర్జనపడ్డా మొదటి మూడు సార్వత్రిక ఎన్నికలలో, 1951-52, 1957, 1962 లో మంచి విజయాలు సాధించి, జాతీయ స్థాయిలో ప్రతిపక్ష పార్టీగా అత్యంత ముఖ్యమైన పాత్ర పోషించింది. ప్రజాస్వామ్య హక్కుల కోసం, ఆర్థిక విధానం, విదేశీ సంబంధాలు, ప్రజానుకూల చట్టాల రూపకల్పనలో, మార్క్సిజం - లెనినిజం సిద్ధాంతంపై లోతైన పరిజ్ఞానం ఉన్న మేధావులు, ఉద్యమకారులు, కమ్యూనిస్టు నైతికత ఉన్న వారు పార్లమెంటుకు ఎన్నికై దేశానికి, కమ్యూనిస్టు ఉద్యమానికి అపారమైన సేవలందించారు. భూస్వామ్య వ్యవస్థ రద్దు, భూ సంస్కరణల చట్టం, రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ, ప్రభుత్వ రంగం, సామ్రాజ్యవాద వ్యతిరేక దృక్కోణంతో అలీన విదేశాంగ విధానాన్ని రూపొందించడం, సోవియట్ యూనియన్, ఇతర సోషలిస్ట్ దేశాలతో దృఢమైన స్నేహ సంబంధాల కోసం కృషి చేసిన చరిత్ర ఉంది.

ఎమర్జెన్సీ నుంచి గుణపాఠం నేర్చుకోవాల్సింది సీపీఐ ఒక్కటేనా!: అవినీతి - అప్రజాస్వామిక పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య సమరయోధులు, ప్రముఖ సోషలిస్టు నేత జయప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో మొదలైన ఆందోళన, సంపూర్ణ విప్లవం నినాదంతో ఉధృతమవుతున్న పూర్వరంగంలోనే 1975 జూన్ 12 న నాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఎన్నికను రద్దుచేస్తూ అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇచ్చింది. దాంతో ఇందిరాగాంధీ రాజీనామా చేయాలన్న డిమాండ్ బలంగా ముందుకు వచ్చింది. ఇందిరాగాంధీ 1975 జూన్ 25 న ఆంతరంగిక అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) ని ప్రకటించారు. 1977 మార్చి 3 న ఎమర్జెన్సీని ఎత్తివేశారు. మితవాదులు, మతోన్మాదుల నుంచి దేశానికి ప్రమాదం ఎదురౌతున్నదన్న అంచనాతో సీపీఐ మొదట ఎమర్జెన్సీని సమర్థించింది. అంతర్జాతీయంగా సామ్రాజ్యవాదం, దేశీయంగా మితవాద - అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా విస్తృత ప్రాతిపదికన ప్రజలను కూడగట్టే లక్ష్యంతో అఖిల భారత ఫాసిస్టు వ్యతిరేక మహాసభ పట్నాలో 1975 డిసెంబరు 4-7 తేదీల్లో నిర్వహించారు. ఎముకలు కొరికే చలిని లెక్కచేయకుండా లక్షల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. సీపీఐ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఎస్ఏ డాంగే అధ్యక్షతన సభ జరిగింది. విదేశీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. ఆ మహాసభకు తిరుపతి ఇస్కస్ శాఖ ప్రతినిధిగా నేను వెళ్లాను. ఎమర్జెన్సీ అధికారాలను దుర్వినియోగం చేస్తూ కేంద్ర ప్రభుత్వం అప్రజాస్వామిక, విధ్వంసకర పాలన సాగించింది. దానికి వ్యతిరేకంగా దేశ వ్యాపితంగా సీపీఐ శ్రేణులు ఆందోళనలు చేశాయి. ఆ రోజుల్లో తిరుపతిలో డిగ్రీ చదువుతున్న నేను ఉద్యమ సహచరులతో కలిసి రోజు మార్చి రోజు పరీక్షా విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గోడరాతలు రాస్తుంటే ఎమర్జెన్సీ నిబంధనలను ఉల్లంఘించామని పోలీసులు అరెస్టు చేశారు. దేశంలో పౌరహక్కులు, ప్రజాస్వామ్య హక్కులు - పత్రికా స్వేచ్ఛ, అన్నీ కాలరాశారు. ఆ దారుణాలను చూసిన మీదట సీపీఐ అగ్రనేత, ప్రముఖ పార్లమెంటేరియన్ భూపేష్‌గుప్తా దేశ రాజధానిలో దిల్లీ గేట్ దగ్గర బుల్డోజర్స్‌కు అడ్డుగా పడుకుని నిరసన తెలిపారు. "ఐక్యత - పోరాటం" రాజకీయ ఎత్తుగడలు వికటించాయి. ఉద్యమం కోలుకోలేని నష్టానికి గురయ్యింది. కమ్యూనిస్టు నైతికత, ఆత్మస్థైర్యం ఉన్న నాటి నాయకత్వం భటిండా జాతీయ మహాసభ వేదికగా ఆత్మవిమర్శ చేసుకున్నది. ఎమర్జెన్సీని బలపరచడం తప్పని బహిరంగంగా ఒప్పుకున్నది. అది నాయకత్వం పరిపక్వతకు, ఔన్నత్యానికి నిదర్శనం. మాతృభూమిని ప్రేమించడంలో కమ్యూనిస్టులకు మరెవ్వరూ ధీటుగా నిలవలేరన్నది సుస్పష్టం.

1925 లో స్థాపించిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్.) స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనలేదు. భారతీయ జన్‌సంఘ్ పార్టీ 1951 లో పుట్టింది. 1951-52 సార్వత్రిక ఎన్నికల్లో మూడు లోక్‌సభ స్థానాల్లో గెలిచింది. జయప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో జరిగిన ఆందోళనలో పాల్గొన్నది. ఆ ఆందోళన నుంచి 1977 లో పుట్టుకొచ్చిన జనతా పార్టీలో కలిసిపోయింది. జనతా పార్టీ సభ్యులు, పార్టీలో ఉంటూ ఆర్ఎస్ఎస్‌లో సభ్యులుగా ఉండడానికి వీల్లేదన్న షరతు అంటే "ద్వంద్వ సభ్యులు"గా ఉండటాన్ని నిషేధించింది. పర్యవసానంగా పూర్వ జన్‌సంఘ్ పార్టీ సభ్యులు 1980 లో భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ని ఏర్పాటు చేసుకున్నారు. మహాత్మాగాంధీని గాడ్సే హత్య చేసిన తర్వాత ఆర్ఎస్ఎస్ పట్ల దేశ ప్రజల్లో ఏహ్యాభావం ఉండేది. ఈ రాజకీయ పరిణామాల తర్వాత ఆ భావన క్రమేపీ పలచనయింది. ఒకనాటి జన్‌సంఘ్ లాగా కాకుండా బీజేపీ స్వభావాన్ని మార్చుకుని, అధికారమే పరమావధిగా పని చేసింది. వివిధ పార్టీల నుంచి బయటికి వచ్చిన అసంతృప్తివాదులను అక్కున చేర్చుకుంది. అతిపెద్ద పార్టీగా ఎదిగింది. అధికారంలోకి వచ్చింది.

నేడు మోదీ నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం నాటి ఎమర్జెన్సీని మైమరపించే రీతిలో పాలన సాగించడమే కాదు, రాజ్యాంగంపైనే ముప్పేట దాడి చేస్తున్నది. వ్యవస్థలన్నీ బలహీన స్థితికి నెట్టబడ్డాయి. లౌకిక ప్రజాస్వామ్య సమాఖ్య వ్యవస్థకే ముప్పు వాటిల్లిందన్న తీవ్ర ఆందోళన నేడు సర్వత్రా వ్యక్తమవుతున్నది.

మతోన్మాద శక్తుల నుంచి ముంచుకొస్తున్న ప్రమాదాన్ని గుర్తించి ఏఐఎస్ఎఫ్ - ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో "సేవ్ ఇండియా - ఛేంజ్ ఇండియా" నినాదంతో 1987 జనవరి 1 నుంచి మార్చి 26 వరకు కన్యాకుమారి నుంచి దిల్లీకి సైకిల్ జాతా నిర్వహించాం. ఆ జాతాకు నేను ప్రత్యక్షంగా నాయకత్వం వహించాను. మార్చి 23 న సర్దార్ భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు సమాధుల వద్ద ఘనంగా నివాళులర్పించి హుస్సేనీవాలా నుంచి డిల్లీకి జీప్ జాతా నిర్వహించి, 26 న పార్లమెంటుకు ఎదురుగా బోట్ క్లబ్ మైదానంలో పదుల వేల మంది యువజన - విద్యార్థులతో ర్యాలీ, బహిరంగసభ నిర్వహించాం. నేడు సీపీఐ ప్రధాన కార్యదర్శిగా ఉన్న డి. రాజా, ఆనాడు ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, నేను ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నాను. బీజేపీ నేతృత్వంలోని కూటమి నేతగా నరేంద్ర మోదీ ప్రధాన మంత్రిగా పదకొండేళ్లుగా సాగిస్తున్న దుష్టపాలనను, దేశం దుస్థితిని చూస్తున్నాం. చెవులతో వింటున్నాం. స్వయంగా అనుభవిస్తున్నాం. ప్రగతిశీల - ప్రజాతంత్ర - లౌకిక శక్తుల ముందున్న తీవ్ర సవాళ్లను సైద్ధాంతికంగా, రాజకీయంగా, ఐక్యంగా దీటుగా ఎదుర్కోవడానికి సన్నద్ధం కావడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదు.

ఉద్యమ పునరేకీకరణకు పరితపించిన చీలిక నాటి తరం నేతలు: నాకు దగ్గరగా కనిపించిన కామ్రేడ్ ఎద్దుల ఈశ్వరరెడ్డి నుంచి పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు వరకు అంతా నిరాడంబరులు, నిజాయితీపరులు, త్యాగధనులు, విప్లవోద్యమానికి నేతలు. ఈ కోవకు చెందిన నేతల నాయకత్వంలో, పార్టీ ప్రధాన కార్యదర్శులుగా చంద్ర రాజేశ్వరరావు, ఇంద్రజిత్ గుప్తా, విద్యార్థి రంగానికి పార్టీ బాధ్యులుగా ఏబీ బర్ధన్ ఉన్న కాలంలో ఏఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశాను. నీలం రాజశేఖరరెడ్డి, యన్. గిరిప్రసాద్, వీకే ఆదినారాయణరెడ్డి నాకు ప్రియమైన నేతల జాబితాలో ఉన్నారు. ఇంద్రదీప్ సిన్హా, జగన్నాథ్ సర్కార్, ఫరూకీ, మల్హోత్రా, ఎన్.కె.కృష్ణన్, ఎన్.ఇ. బలరాం, హోమీదాజీ, పార్వతీ కృష్ణన్, గీతా ముఖర్జీ, సత్యపాల్ డాంగ్, ప్రమోద్ గగోయ్, మోహిత్‌సేన్, వీకే వాసుదేవనాయర్, రమేష్ చంద్ర వంటి ఉద్ధండులైన నేతలెందరో సైద్ధాంతికంగా ఎంతో లోతైన, నాణ్యతా ప్రమాణాలతో నివేదికలు తీర్మానాలపై జాతీయ సమితి సమావేశాలు, జాతీయ మహాసభల్లో చర్చలు చేసేవారు. అవి ఎంతో గంభీరంగా, తీవ్రంగా, అర్థవంతంగా, విజ్ఞానదాయకంగా ఉండేవి. బిన్నాభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేసేవారు. అంతర్జాతీయ, జాతీయ పరిణామాలు, అనుసరించాల్సిన పంథా, రాజకీయ ఎత్తుగడలకు సంబంధించిన ప్రతిపాదనలపై భిన్నకోణాల్లో వాదప్రతివాదనలు జరిగేవి, సవరణలు ప్రతిపాదించే వారు, సమిష్టి చర్చ అనంతరం చేసిన నిర్ణయాలకు కట్టుబడి పనిచేసేవారు. ఉమ్మడి పార్టీలో కూడా వీరిలో అత్యధికులు నాయకత్వంలో భాగంగా ఉన్నారు. కానీ, పార్టీలో చీలికను నివారించలేకపోయారు. జీవిత చరమాంకంలో కమ్యూనిస్టు ఐక్యత కోసం, ఉజ్వలమైన కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణం కోసం పరితపించారు. వారి ఆకాంక్షను నేటి తరం నెరవేర్చుతుందా! లేదా! అన్నదే శేషప్రశ్న.

జనం నోటి మాట

-ఏటుకూరి ప్రసాద్

ఇదే మాట ప్రతీచోట
పదేపదే అందాం
కమ్యూనిజం మన
బతుకులు
మార్చేస్తుందందాం
బతుకు బాటలో కార్పొరేట్
శక్తులె అడ్డంకందాం
నడుం కట్టి కలిసెత్తే
పోటీ పనెంతందాం॥
పేర్లు మార్చి ప్రజలనే
మార్చె కథలు విందాం
పాలక వర్గాల ముసుగు
చీల్చి ఎండగడ్దాం॥
ఓట్ల చోరు బడా చోరు
ఖబర్దారనందాం
ప్రజా కోర్టులే మిమ్మిక
శిక్షిస్తాయందాం॥
ఎర్రజెండా జనశక్తికి
మారుపేరు అందాం
శ్రమజీవుల సంతకమే
ఎర్రజెండానందం॥
పోరుబాటలో జనులకు
ఏం పోయేదందాం
పోతే తలరాతల
సంకెళ్లు పోతవందాం॥
చీకటి తెరలను చీల్చే
మార్గమిదేనందాం
నూరేళ్ల బట్టి పోరు చరిత
సాక్ష్యం ఉందందాం॥

విశాలాంధ్ర హైదరాబాద్

ప్రభు జీవనం అందరికీ ఆదర్శప్రాయం

విశాలాంధ్ర-కుత్బుల్లాపూర్: ఏసుప్రభు జీవనం అందరికీ ఆదర్శప్రాయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి నిజాంపేట్ కార్పొరేషన్ లోని వివిధ చర్చ్ ల నందు నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఏసుప్రభును దర్శించుకుని క్రైస్తవ సోదర,సోదరీమణులకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కల్లోజీ రవి కుమార్, సురేష్,కిషోర్,ప్రవీణ్ కుమార్,మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర, జూబ్లీహిల్స్ : జవహర్ నగర్‌వున్న సాయిబాబా దేవాలయం ముద్రిచ్చిన్న 2026 క్యాలెండర్‌ను, గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా షిరిడి సాయి ద్వారకమై ట్రస్ట్ ద్వారా ప్రత్యేక పూజ కార్యక్రమం ఏర్పాటు చేసి, నూతన క్యాలెండర్‌ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించడం ఆనందంగా ఉందని ఆలయ ట్రస్టు బాల ప్రకాష్ అన్నారు. కార్యక్రమంలో గొల్లిమల్లా రెడ్డి, జ్ఞానేశ్వర్, రజిని, కిషోర్, లక్ష్మి ఇంకా భక్తులు పాల్గొన్నారు.

మన సంస్కృతి, సాంప్రదాయాలకు పండుగలు ప్రతీక

విశాలాంధ్ర శేరిలింగంపల్లి: మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ , కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా గురువారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నేతాజీనగర్ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో విజయలక్ష్మి , రమ్య జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో 30 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు కుమారి మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు చీదర్ల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాములకుంట పార్క్ అభివృద్ధికి కృషి చేస్తా : కొలను

విశాలాంధ్ర-కుత్బుల్లాపూర్: శ్రీ రాములకుంట పార్క్ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ జిహెచ్ఎంసి పరిధి శ్రీ రాములకుంట పార్క్‌లో బండారి లే ఔట్ కాలనీ అసోసియేషన్ కమిటీ,వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మార్నింగ్‌వాక్‌కి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి హాజరై పార్క్ లోనీ వాకర్స్ అందరితో ఇష్టా గోష్టి లో పాల్గొని పార్క్ అంతట వారితో కలిసి నడుస్తూ వారు విన్నపించిన పార్క్ లోని అన్ని సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బండారి లే ఔట్ కాలనీ అసోసియేషన్ కమిటీ తరుపున వాకర్స్ యొక్క సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు టేకులు ప్రవీణ్ రెడ్డి,బండారి లే ఔట్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వాసు బాబు,పితాని శ్రీనివాస్,హరి బాబు,బాలాజీ,మాజీ ఎయిర్ ఫోర్స్ అధికారి ప్రసాద్,బండారి లే ఔట్ కాలనీ అసోసియేషన్ కమిటీ సభ్యులు,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

ఉచిత మెగా హెల్త్ క్యాంప్



విశాలాంధ్ర రాజేంద్రనగర్ : శివరాంపల్లి మీనా హాస్పిటల్‌లో25 నుండి ఫిబ్రవరి 20 వరకు ఉచిత మేగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు విలేకరుల సమావేశంలో తెలిపారు. ప్రజలు అందరూ ఈ సదుపాయని వినియోగించుకోవాలని వీటిలో జనరల్ మెడిసిన్ పల్మ్నాలజీ ఆర్థోపెడిక్స్, యురాలజీ, డెంగీ, మలేరియా, వైరల్ ఫీవర్స్, వంటి వ్యాధులను అందుబాటులో ఉంటాయన్నారు. ఈ మేగా హెల్త్ క్యాంపులో ప్రముఖ డాక్టర్స్ మహ్మద్ జావీద్ , ఫహీద్, అబ్దుల్లా మొహమ్మద్, నాకి జైన్, సోహెబ్ షకూర్, హైదయాతుల్లాహ ఖాన్, ఉజైర్ మాసూద్, అజమాత్ మొహమ్మద్, ఓమర్ ఫరూక్ శభానా నాజ్నిన్ మొహమ్మద్ నవాజ్ అందుబాటులో ఉంటారన్నారు.

అన్ని మతాలకు సమాన గౌరవం : మహేష్ కుమార్‌గౌడ్

విశాలాంధ్ర - హైదరాబాద్ : దేశంలో ఉన్న అన్ని మతాలను సమానంగా గౌరవంగా చూసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. మతాలను కించపరిచే చర్యలకు అవకాశం లేకుండా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కఠినమైన చట్టం తీసుకురాబోతున్నారని వెల్లడించారు. గురువారం గచ్చిబౌలి ప్రాంతంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా క్రైస్తవ సోదర సోదరీమణులకు హృదయపూర్వక క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. జీసస్ క్రైస్తవులకు మాత్రమే కాదు, యావత్ ప్రపంచానికి దేవుడన్నారు. దేశంలో ప్రతి పౌరుడికి తన మతాన్ని, తన దేవుడిని ప్రార్థించే సంపూర్ణ స్వేఛ్ఛ ఉందని, యువత చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని సూచిం చారు. జీసస్ జీవితం, ఆయన చరిత్ర మానవాళికి గొప్ప సందేశమని, మానవాళి ఉన్నంతకాలం జీసస్ ప్రజల హృదయాల్లో నిలిచే ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, ఇందిరా, పాస్టర్ బెంజివన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు బోధనలు అనుసరణీయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర, పటాన్ చెరువు : కరుణామయుడు ఏసుక్రీస్తు బోధనలు, జీవితం ప్రతి ఒక్కరికి అనుసరణీయమని పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని. పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని మెథడిస్ట్ చర్చ్, పెంతెకోస్తూ చర్చిలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా అతి పెద్ద పండుగ క్రిస్మస్ అన్నారు. విశ్వ శాంతి దూత, దేవుని కుమారుడు భూమి మీద అడుగు పెట్టిన శుభదినం అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ పరమత సహనం, దైవచింతన అలవాటు చేసుకోవాలని కోరారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ డివిజన్ పరిధిలోని పలు చర్చల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో, శాంతినగర్ లోని మెత్తటి చర్చిలో, జేపీ కాలనీలోని మరనాత చర్చ్, చైతన్య కాలనీ చర్చ్, ఇకముందురు కాలనీలోని పెద్దకొస్తు చర్చిలలో కార్పొరేటర్ క్రిస్మస్ వేడుకలలో పాలుపంచుకున్నారు. ఆయా చర్చలలో మెట్టు కుమార్ యాదవ్ కేకులు కట్ చేసి క్రిస్మస్ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రపంచ శాంతికి ఏసుక్రీస్తు పునాదులు వేశారని ఆయన చూపిన బాటలోనే అహింసా పద్ధతిలో మనమందరం నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, సీనియర్ నాయకులు వెంకటేష్, షకీల్, ఆయా చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.

యేసు క్రీస్తు బోధనలు ఆదర్శనీయంయ: నీలం

శాంతి, సౌభ్రాతృత్వం, కరుణ, క్షమాగుణం నేర్పే క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆదర్శనీయం, అనుసరణీయమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని చిట్కుల్ పరిధిలోని బ్యులా, ఎంవీ చర్చిలలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కట్ చేసి, ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో కలిసి వికలాంగులకు నిత్యావసర సరుకులు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడిగా ప్రజల మధ్యనే నడయాడి సమాజానికిశాంతి సందేశం అందించిన దయామయుడు యేసుక్రీస్తు అని కొనియాడారు. క్రీస్తు చూపిన శాంతి మార్గం సర్వ మానవాళికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ప్రేమ, జాలి, దయా గుణాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో బ్యూలా చర్చి నిర్వాహకులు ప్రకాష్‌రావు, రాజ్యలక్ష్మి, ఎంవీ చర్చి నిర్వాహకులు శ్రీమాన్, వికలాంగుల సంఘం రాష్ట్ర నాయకులు రవి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, రజక సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు గోపాల్, రాజ్ కుమార్, గౌరి శంకర్, అనిల్, నిర్వాహకులు, క్రైస్తవ నాయకులు, సోదర, సోదరీమణులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.న్ తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు జీవితమే ఓ మహోన్నత సందేశం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - హైదరాబాద్ : క్రీస్తు జీవితమే సమాజానికి దిశానిర్దేశం చేసే ఓ మహోన్నత సందేశమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని కల్వరి ఎంబి చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందరర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యేసుక్రీస్తు ప్రభువు బోధించిన ప్రేమ, క్షమ, త్యాగం, సేవ వంటి సార్వత్రిక విలువలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితాల్లో ఆచరించినప్పుడే సమాజంలో నిజమైన శాంతి, ఐక్యత, మానవత్వం నెలకొంటాయని తెలిపారు. తోటి మనుషులనే కాదు, పశుపక్ష్యాదులను సైతం ప్రేమించాలనే ఉన్నత భావనను యేసుక్రీస్తు ప్రపంచానికి అందించారని పేర్కొన్నారు. జ్ఞానాన్ని విస్తరించి అజ్ఞానాన్ని తొలగించాలనే సందేశంతో క్రైస్తవ మిషనరీలు అనేక విద్యాసంస్థలను స్థాపించి ఎందరికో విద్యావకాశాలు కల్పించారని, అలాగే ఆసుపత్రులు నెలకొల్పి పేదల ప్రాణాలను కాపాడుతున్నారని ఆయన గుర్తుచేశారు. ఇవన్నీ క్రీస్తు బోధనల ప్రభావానికి నిదర్శనమని అన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, సిరిసంపదలు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన విందును ఎమ్మెల్యే భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి మిథున్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిజే బెనహర్ , డిసిసి కార్యదర్శి టంకర కృష్ణయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవేజ్, కార్యదర్శి సంజీవరెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, రాషెద్ ఖాన్, అంజద్, షేక్ ఉమర్, నాయకులు అర్షద్, చిన్న రాజు, క్రిష్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు సామ్యెల్ దాసరి, కల్వరి ఎంబి చర్చి చైర్మన్ రెవ వరప్రసాద్, జాకబ్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డీసీసీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ కాలనీలోని తన నివాసంలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ పాల్గొని బెనహర్ కుటుంబ సభ్యులతో కలిసి కేక్‌కట్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ. క్షమ, సేవ, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మతాలకతీతంగా పండుగలను కలిసి జరుపుకోవడమే సమాజంలో ఐక్యతను మరింత బలపరుస్తుందని అన్నారు. పాస్టర్ ఏసుపాదం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, జహీర్ అఖ్తర్. ఏపీ.మిథున్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ, మధుసూదన్ రెడ్డి, శేఖర్ నాయక్, సీబీ శ్రీపూజిత, బి.సన్నీ రాజ్, కవిత , శోభన్, గ్రేస్, ఆనంద్, రామకృష్ణ, వినయ్ పాల్గొన్నారు.

సీఎం భాషతీరుపై ఎమ్మెల్యే కేపీ ఆగ్రహం

విశాలాంధ్ర - హైదరాబాద్ : నూతన సర్పంచులతో పరిచయ కార్యక్రమంలో భాగంగా కొడంగల్ వేదికగా నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై, బీఆర్ఎస్ పార్టీపై, నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతూ సీఎం భాష తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్బిసి, రంగారెడ్డి, కల్వకుర్తి, కొడంగల్ ప్రాజెక్టులపై కేసీఆర్ హయాంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని మాట్లాడే రేవంత్ రెడ్డి, ఎస్ఎల్బీసీ పనులు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే 80- 90శాతం పనులు పూర్తయ్యాయనే దానిపై నోరు మెదపవెందుకు, గత రెండేళ్ల మీ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఎన్ని నిధులు ఇచ్చారో, ఎంత శాతం పనులు పూర్తయ్యాయో కొడంగల్ ప్రజలకు చెప్పాలన్నారు. మర్యాద ఉండదని మాట్లాడతలేము అంటున్న రేవంత్ రెడ్డి, కేసీఆర్ మల్లన్నసాగర్ లో ఉరివేసుకొని చచ్చిపోతావ్ అనడం, బ్రోకర్లనడం అనడం ఇదేనా నీ మర్యాద, ఇదేనా నీ భాష అని నిలదీశారు. నీ మర్యాద, నీ భాషకు తెలంగాణ ప్రజలు ఇలాంటి వ్యక్తి మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి అని సిగ్గుపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. జడ్పిటిసి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీగా గెలిచిన నీకు పాలనలో ఎంత పట్టు ఉందో గత రెండువేల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూస్తేనే తెలుస్తుందన్నారు. నేడు కొడంగల్ ప్రజలపై ఎంతో ప్రేమ ఉన్నట్లు ఆడుతున్న నాటకాలను ప్రజల గమనిస్తున్నారని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ అనేది ఆదాయాన్ని పెంచుతుంది, తెలంగాణ అభివృద్ధిని పెంచుతుంది అని చెప్పే నీకు తెలంగాణలో గత రెండేళ్ల కాలంలో భూముల రేట్లు ఏ విధంగా పడిపోయాయో తెలీదా...? భూములు కొనే నాథుడే లేడని తెలిపారు. గత రెండేళ్ల కాలంలో పడిపోయిన భూముల రేట్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలు తద్వారా ఆత్మహత్యలకు పాల్పడిన రియల్టర్లు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కొడంగల్ ప్రజలు బయటకు వెళ్లి చదువుకోవడం కాదు, బయటి వాళ్ళే కొడంగల్ కు వచ్చి చదువుకునేలా 250 ఎకరాల్లో ఎడ్యుకేషనల్ హబ్‌ను తయారు చేస్తున్నామని చెప్పే నీకు.... ఉపాధి లేక, రాష్ట్రంలో అభివృద్ధి లేక ప్రజలు వలసల బాట పడుతుంది కనబడటం లేదా అంటూ మండిపడ్డారు. 2029 ఎన్నికల్లో 2/3 మెజారిటీ కాదు నువ్వొక్కడివి గెలుస్తావో, లేదో చూసుకో... ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నీకు, నీ పార్టీకి కర్రుకాచి వాత పెట్టడానికి తెలంగాణ ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. కేసీఆర్ కుటుంబం కాల కూట విషం కాదు, తెలంగాణ ప్రజలకు సంజీవనన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న వ్యక్తి మాట్లాడాల్సిన భాషనా ఇదేనా అని ధ్వజమెత్తారు. తెలంగాణలో ప్రతిపక్షం లేదని చింతగా ఉన్న నీకు 2028 ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి వచ్చి నీకు గట్టి బుద్ధి చెప్పి నీ చింతను తీరుస్తామన్నారు.

ప్రేమ, ఐక్యతతో ముందుకు సాగాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర, మల్కాజిగిరి : మల్కాజిగిరి నియోజక వర్గం పరిధిలోని సెయింట్ పీటర్స్ చర్చ్ సఫిల్ గూడ, సీజీఎం చర్చ్, దుర్గ నగర్, ఫెయిత్ చర్చ్, బేతెల్ యాప్రాల్, చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మల్కాజిగిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమించు, ప్రేమను పంచు అనే సందేశంతో క్రైస్తవ ధర్మ సూక్తులను ఉటంకిస్తూ, పరస్పర ప్రేమ, సౌభ్రాతృత్వం, ఐక్యతతో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. అదే విధంగా కార్యక్రమంలో లియోనార్డ్ మీఘర్, పాస్టర్ రెవరెండ్, డాక్టర్ సూర్య ప్రకాష్, రెవరెండ్ జె.పి. నిఖిల్ కుమార్, జాన్ పాల్, బెనేహర్, జాకబ్, నాహామ్‌లతో పాటు బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, జి.కె.హనుమంత్ రావు, మురుగేష్, చిన్నా యాదవ్, కరంచంద్, వంశీ ముదిరాజ్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, హేమంత్ పటేల్, సంపత్ యాదవ్, శివ గౌడ్, సాయి గౌడ్, నవీన్ రాజ్, అరవింద్, రాజేష్ గౌడ్, సుమన్ గౌడ్, సుమన్ సింగ్, కుమార్, నర్సింగ్, అరుణ్, శోభా, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీక

విశాలాంధ్ర శేరిలింగంపల్లి: రాయదుర్గం ప్రాంతంలో క్రిస్మస్ పర్వదినాన్ని హర్షాతిరేకాలతో నిర్వహించిన వేడుకల్లో బీసీ యువగళం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నీరుడి కిరణ్‌కుమార్ ముదిరాజ్‌తో పాటు మాజీ గచ్చిబౌలి కార్పొరేటర్ సాయిబాబా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదర-సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఇద్దరు నాయకులు, చిన్నారులకు చాక్లెట్లు, కేక్స్ పంపిణీ చేస్తూ వారితో ఆనందాన్ని పంచుకున్నారు. క్రిస్మస్ ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని కిరణ్‌కుమార్ పేర్కొనగా, ప్రజలతో కలసి పండుగను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని సాయిబాబా తెలిపారు. స్థానిక క్రిస్టియన్ కమ్యూనిటీ సభ్యులు, మహిళలు, యువత, పిల్లలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

భారత్ క్లీన్ ఎనర్జీ వ్యూహాత్మక భాగస్వామ్యం

విశాలాంధ్ర, బషీర్ బాగ్ : ట్రూజన్ సోలార్ అనే బ్రాండ్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న సన్‌టెక్ ఎనర్జీ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రముఖ క్రికెటర్, ప్రపంచ క్రీడా దిగ్గజం సచిన్ టెండూల్కర్ తో వ్యూహాత్మక దీర్ఘకాలిక పెట్టుబడి భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు ట్రూజన్ సోలార్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ చరుగుండ్ల భవాని సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కీలక భాగస్వామ్యం, ట్రూజన్ సోలార్ అభివృద్ధి ప్రయాణంలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తూ 2030 నాటికి భారతదేశంలోని అగ్ర మూడు సౌర విద్యుత్ నిర్మాణ సంస్థలలో ఒకటిగా అవతరించాలనే సంస్థ లక్ష్యాన్ని మరింత బలపరుస్తోందని అన్నారు. విశ్వాసం, నాణ్యత, జాతీయ గర్వానికి ప్రతీకగా నిలిచిన సచిన్ టెండూల్కర్ తో అనుబంధం, ట్రూజన్ సోలార్ బ్రాండ్ విశ్వసనీయతను గణనీయంగా పెంచి, దేశ వ్యాప్తంగా నిజమైన క్లీన్ ఎనర్జీ సంస్థగా మారే దిశగా దాని ప్రయాణాన్ని వేగవంతం చేస్తోందన్నారు

చిరస్థాయిగా ప్రభువు బోధనలు, ఆశయాలు

విశాలాంధ్ర శేరిలింగంపల్లి: క్రిస్మస్ పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్‌లోని పలు చర్చిల్లో ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఏసు ప్రభువు భౌతికంగా మన మధ్య లేకపోయినా.. సమాజానికి సంబంధించి ఆయన బోధనలు, ఆశయాలు మనందరి హృదయాల్లో చిరస్థాయిగా ఉంటాయని. తోటివారిని ప్రేమించడం మనకున్న దాంట్లో ఇతరులకు సహాయం చేయడం అవసరమైన చోట్ల త్యాగాలకు సిద్ధం కావడం ఇలా బైబిల్ లో అంశాలన్నీ మన కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయని తెలిపారు. మనిషి ప్రతి మాటలో మానవత్వం, ప్రేమ ఉండాలని ప్రతి పనిలో సాయం చేసే గుణం ఉండాలన్నారు. మనందరం సమాజంలో అన్ని మతాలను గౌరవిస్తూ.. అన్ని మతాల మధ్య సమతుల్యత పాటిస్తూ మందుకు సాగాలని సూచించారు. ప్రపంచంలో అత్యధిక మంది ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ డేనియల్, పాస్టర్ అంర్‌స్ట్రాంగ్, పాస్టర్ జ్యోతి ప్రకాష్, పాస్టర్ పాల్, పాస్టర్ శ్రీనివాస్, పాస్టర్ మోషే, పాస్టర్ ప్రభుదాసు, పాస్టర్ మోహన్, మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్ పాల్గొన్నారు శేరిలింగంపల్లి డెవలప్మెంట్ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, వార్డు మెంబెర్ శ్రీకళ, మహిళలు భాగ్యలక్ష్మి, జయ, కుమారి, లక్ష్మి, కళ్యాణి, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం : బొంగునూరి

విశాలాంధ్ర-దుండిగల్: ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ జిహెచ్ఎంసి పరిధి 8 వార్డ్ సాయి పూజ కాలనీలో బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 16వ ఉచిత వైద్య శిబిరం కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యంతో పాటు బస్తీలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడని ఆయన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా త్వరలో బస్తి బాట పేరుతో నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు బస్తీలలో పర్యటించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యంతో పాటు అభివృద్ధి కూడా ఎంతో ముఖ్యమని, బికేఆర్ ఫౌండేషన్‌కు సహకరిస్తున్న హాస్పటల్ యజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కావలి గణేష్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు ఫాతిమా, భాస్కర్ కాసిం,భాయ్ మూసిం భాయి గజేంద్ర, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప శోభాయాత్ర

విశాలాంధ్ర – హైదరాబాద్ : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి కొండపైన మహా పడిపూజ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అయ్యప్పస్వామి శోభాయాత్ర భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణంతో వైభవంగా సాగింది. రాంమందిర్ చౌరస్తా నుంచి పద్మావతి కాలనీలోని అయ్యప్ప కొండ వరకు జరిగిన ఈ శోభాయాత్రలో వేలాది మంది అయ్యప్ప భక్తులు, ప్రజలు పాల్గొన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఈ శోభాయాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొని, అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి మార్గం మనుషుల్లో సహనం, ఆత్మనియంత్రణ, మానవత్వాన్ని పెంపొందిస్తుందని ఆయన అన్నారు. అనంతరం ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గారు ప్రారంభించి, స్వయంగా అయ్యప్ప స్వాములకు భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, రాషెద్ ఖాన్, అంజద్, నాయకులు లీడర్ రఘు, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శివరాజయ్యకు సత్కారం

విశాలాంధ్ర శేరిలింగంపల్లి: మాజీ ప్రధాని వాజపేయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా శేరిలింగంపల్లి బీజేపీ సీనియర్ నాయకులు పెద్దలు, పూజ్యులు శివరాజయ్యని బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చింతకింది గోవర్ధన్ గౌడ్ చందనగర్‌లోని వారి నివాసానికి వెళ్ళి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా శేరిలింగంపల్లి అతల్ బిహారీ వాజపేయిగా పిలుచుకునే శివరాజయ్యని సత్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. శివరాజయ్యతో 1999 లో నేను శేరిలింగంపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా వున్నప్పటినుండి వారితో అనుబంధం ఉన్నదన్నారు . ఆయన ఉపన్యాసాల ద్వార, పార్టీ కిసంబంధించిన దేశ భక్తి పాటల ద్వార కార్యకర్తల్లో ఉత్సాహాన్నింపేవారని అన్నారు. జనసంఘ్ నుంచి పార్టీ పనిచేసిన శివరాజయ్యని సత్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

వాజ్‌పేయి జయంతి

విశాలాంధ్ర శేరిలింగంపల్లి: భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి సందర్భంగా కొత్తగా ఏర్పాటు అవబోతున్న మదీనాగూడ డివిజన్ హుడా కాలనీ సెంటర్ నందు బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు నందనం విష్ణు దత్ హుడా కాలనీ చౌరస్తా నందు ఏర్పాటు చేసిన అల్పాహారం పంపిణి కార్యక్రమంలో సుమారు 600 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిదులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు మహేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ రమణయ్య, సత్యనారాయణ,పాలం శ్రీనివాస్, రాజు యాదవ్, వెంకటేష్ ముదిరాజ్, వినయ్, నర్సింహ యాదవ్, రామ్ మోహన్, శేఖర్,సురేష్ కురుమ, రామ్ చంద్ర యాదవ్,రామ్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, అనీల్ మరియు డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హుస్సేన్‌కు ఉత్తమ రాజకీయ నాయకుడి అవార్డు

విశాలాంధ్ర – కొత్తగూడెం : ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హుస్సేన్‌కు ఉత్తమ రాజకీయ నాయకుడిగా అవార్డు ఇచ్చారు. వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, సంస్కృతిక శ్యాఖ చైర్మన్ వెన్నల గద్దర్ చేతులమీదిగా అవార్డును అందించారు. తెలంగాణ వికలాంగుల హక్కుల సమితి ఆధ్వర్యంలో గురువారం 12వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు వీరయ్య, వెన్నెల మాట్లాడుతూ వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం హుస్సేన్ చేసిన సేవలను గుర్తించి అవార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. అనేక సందర్భాల్లో దివ్యాంగుల సంక్షేమం కోసం హుస్సేన్ చేసిన క ృషి అభినందనీయమన్నారు. సమాజంలో వికలాంగులకు సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించేందుకు ఆయన నిరంతరం పోరాటం చేస్తున్నారని కొనియాడారు. అవార్డు అందుకున్న హుస్సేన్ మాట్లాడుతూ ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. భవిష్యత్తులో కూడా వికలాంగుల హక్కుల సాధనకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా అవార్డు గ్రహీత హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్, మెరుగు శివ, ఉమీర్ ఖాన్, సంగీత రెడ్డి, సంతోష్, రమణ, సంపత్ రెడ్డి, సుధాకర్ నాయక్, మధుసూదన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉచిత స్కిల్ ట్రైనింగ్ : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో – కొత్తగూడెం : జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఎల్ఎస్‌సి (లాజిస్టిక్స్ స్కిల్ కౌన్సిల్), రీడింగ్టన్ ఫౌండేషన్ సహకారంతో జాబ్ గ్యారెంటీతో కూడిన ఉచిత స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా లాజిస్టిక్స్ రంగానికి చెందిన వివిధ విభాగాల్లో నైపుణ్య శిక్షణ అందించి, శిక్షణ పూర్తైన అనంతరం వందశాతం ప్లేస్‌మెంట్‌తో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు బుధవారం ఆయన వెల్లడించారు. ఇప్పటికే 24న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డ్రైవ్‌లో 29 మంది అభ్యర్థులను ఎంపిక చేయగా, మొత్తం 51 మంది యువతి, యువకులు శిక్షణకు హాజరయ్యారని తెలిపారు. మరింత మందికి అవకాశం కల్పించేందుకు 27న ఉదయం 10.30 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మరో ప్రత్యేక ఎంపిక డ్రైవ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. దీంతో అదనంగా 50 మంది యువతను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో వేర్‌హౌస్ స్టోర్ కీపర్, సప్లై చైన్ అసోసియేట్, ఎక్స్‌పోర్ట్–ఇంపోర్ట్ ఎగ్జిక్యూటివ్ వంటి కోర్సులు ఉన్నాయన్నారు. 10వ తరగతి నుంచి గ్రాడ్యుయేషన్ అర్హత కలిగి 18 నుంచి 27 ఏళ్ల వయస్సు ఉన్న యువతి, యువకులు అర్హులన్నారు. శిక్షణ అనంతరం నెలకు రూ.13 వేల నుంచి రూ. 18 వేల వరకు జీతంతో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితమని, స్కిల్ ఇండియా సర్టిఫికేషన్ కలిగి ఉండటారన్నారు. భోజనం, వసతి సౌకర్యాలు కూడా ఉంటాయని, జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

నూతన కార్యవర్గంకు సత్కారం

విశాలాంధ్ర–నేరేడుచర్ల : చిల్లేపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని చిల్లేపల్లి, బోదలదిన్న గ్రామపంచాయతీల్లో ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గాలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిల్లేపల్లి సర్పంచి కొడిదల అపర్ణమనోజ్, వైస్ సర్పంచి అశోక్, వార్డు సభ్యులు, అలాగే బోదలదిన్న గ్రామపంచాయతీ సర్పంచి వంగాల సుజాత జ్ఞానేశ్వర్‌రెడ్డి, వైస్ సర్పంచి వంగాల మట్టారెడ్డి, వార్డు సభ్యులను సంఘం అధ్యక్షులు నల్లమేకల వెంకయ్య, కార్యదర్శులు గోవిందు, నల్లమేకల కృష్ణ, లచ్చయ్య, నాగరాజు, బయ్య నరసమ్మలు సత్కరించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు జల శ్రీను, అంజయ్య, జ్యోతి, వీరబాబు, వెంకయ్య, సురేష్, దామరచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

మనుషులు ప్రేమ, ఆప్యాయతతో జీవించాలి : డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర బ్యూరో ఖమ్మం : చారిత్రాత్మకమైన బయ్యారం చర్చి నిర్మించుకొని 125 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు చర్చ్‌కు వచ్చి సోదర సోదరీమణులందరికీ, స్నేహితులకు, రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం బయ్యారం చర్చ్‌కు రావడం ఫాదర్‌తో ప్రార్థనలు చేయించుకొని కేవలం మధిర నియోజకవర్గంలోని కుటుంబాలకే కాకుండా రాష్ట్రం , దేశంలోని అన్ని కుటుంబాలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రధానంగా మానవ మనుగడకు ప్రపంచవ్యాప్తంగా సహజీవనంతో జీవించేలా తద్వారా మానవ మనుగడకు మనం అంతా ప్రేమతో ఆప్యాయతో బతికేలా ఉండాలని ప్రతి సంవత్సరం ఈ చర్చి నుంచి ప్రభువును ప్రార్థిస్తున్నాం అన్నారు . ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు ప్రభువు ఆశీర్వాదాలు ఉండాలని మంచి జరగాలని, కుటుంబాలు బాగా ఎదిగి పిల్లలు మంచిగా చదువుకొని ఎదగాలని ఫాదర్ తో ప్రార్థన చేయించుకుని ఇక్కడి నుంచి బయలుదేరుతాం. కేవలం ప్రార్థనలు చేయించుకుని బయలుదేయటమే కాదు ప్రభువు ఏ సందేశాన్ని అయితే మానవాళికి అందించారూ ఇతరుల కోసం, వారి ఇబ్బందుల నుంచి బయటపడేయడం కోసం ఎలా జీవించాలో ప్రభువు జీవితం మనకు నేర్పిస్తుందన్నారు. ఒకరికి మరొకరు సహాయ సహకారాలతో జీవించేందుకు ప్రభువు ఆశీస్సులు మనందరిపై ఉండాలని ప్రభువును ప్రార్థిస్తున్నాను అన్నారు. ప్రజలందరి యోగక్షేమాల కోసం ఈ అధికారం ఉపయోగపడే విధంగా మన ఆలోచనలు మనం మార్గం ఉండేటట్టుగా ప్రభువు మనల్ని నడిపించాలని ఆ ప్రభువును కోరుకుంటున్నానని తెలిపారు. మరోసారి ఎంతో చారిత్రాత్మకమైన ఈ బయ్యారం చర్చి నుంచి 125 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎంతో వైభవంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారని తెలుసుకొని ఆ వేడుకలు వైభవంగా జరగాలని ప్రపంచవ్యాప్తంగా శాంతి సందేశం వెళ్లేలా ఉత్సవాలు భారీగా ఉండాలని తాను కోరుకుంటున్నాను. బయ్యారంలో అభివ ృద్ధి కోసం కాకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం భగవంతుడు నిండుగా మనకు శక్తిని ఇవ్వాలని ఆయన శక్తితో వచ్చే అధికారం హోదాతో కూడా ప్రజా సంక్షేమ కోసం ఉపయోగపడేట్టుగా మన ఆలోచనలు మన మార్గాన్ని నడిపించే విధంగా వారు ఆశీర్వదిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ రాబోయే రోజుల్లో మంచి జరగాలని ఈ క్రిస్మస్ సందర్భంగా విస్మస్ శుభాకాంక్షలు తో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందరికి తెలియజేస్తున్నాను.

ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత : మంత్రి గడ్డం

విశాలాంధ్ర ప్రతినిధి – మంచిర్యాల జిల్లా: ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భశాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం రహదారులు, అంతర్గత రహదారులు మురుగు కాలువల నిర్మాణం కొరకు చర్యలు చేపట్టడం జరిగిందని, ప్రతి గ్రామంలో సోలార్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. జైపూర్ మండలంలో బాబు జగ్జీవన్‌రామ్ భవన్ నిర్మాణం కొరకు రూ. 25 లక్షలు మంజూరు చేసి త్వరలో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, షెడ్యూల్డ్ తెగల కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జైపూర్ మండలంలో మూసివేసిన సమగ్ర గిరిజన అభివ ృద్ధి సంస్థ పరిధిలోగల నర్సరీ తిరిగి ప్రారంభించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఆర్థిక అభివ ృద్ధికి అనేక అవకాశాలు కల్పించి మహిళలను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో అవసరం ఉన్న చోట రూ.20 లక్షల వ్యయంతో ఇందిరా మహిళా భవన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నిబద్ధత కలిగిన కమ్యూనిస్టును కోల్పోయాం

విశాలాంధ్ర – కొత్తగూడెం క్రైమ్ : నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు నేత దేవభక్తిని రమేష్‌ను కోల్పోయామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రావు అన్నారు. ఏఐటీయూసీ మాజీ పట్టణ అధ్యక్షులు రమేష్ 28వ వర్ధంతి సందర్భంగా గురువారం పాల్వంచలో సీపీఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత ఆర్డీఓ కార్యాలయం వద్ద ఉన్న రమేష్ స్మారక స్థూపం వద్ద ఎర్రజెండాను ఆవిష్కరించి, పూలమాలలు వేసి నివాలుర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో వారు మాట్లడుతూ పాల్వంచ ప్రాంతంలో పార్టీ, ప్రజాసంఘాలు విస్తరణకు రమేష్ అనలేని కృషి చేస్తూ ఏఐటియుసి పట్టణ అధ్యక్షుడిగా అందించిన సేవలు మరువలేనివన్నారు. సమస్యలపై వెంటనే స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం శ్రమించే వాడన్నారు. పాల్వంచ ప్రాంత ప్రజలను కమ్యూనిస్టు ఉద్యమాల వైపు మళ్లించిన ఆయన సిపిఐ పార్టీ, ఏఐటియుసి విస్తరణలో ప్రముఖ పాత్ర పోషించాడని కొనియాడారు. రమేష్ ఆశయాలను సాధించిన నాడే ఆయనకు ఘనమైన నివాళులర్పించిన వారమౌతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, వీ పద్మజ నాయకులు నరహరి నాగేశ్వరరావు, వల్లపు యాకయ్య, నాగారం ఉప సర్పంచ్ బానోతు రంజిత్, శెట్టి చేరాలు, బిక్కులాల్, రవి, సత్యనారాయణ, శ్రీను, కిరణ్, నాగభూషణం, కృష్ణ రమేష్, రవి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో, మెదక్: ఆసియా ఖండంలో రెండో అతి పెద్ద చర్చిగా పేరొందిన మెదక్ కెథడ్రల్ చర్చిలో క్రిస్మస్ సంబరాలు అంగరంగా వైభవంగా జరిగాయి. ఆనవాయితీ ప్రకారం చర్చి కమిటీ బాధ్యులు శిలువను ఊరేగింపుగా తీసుకువచ్చి చర్చిలోని ప్రధాన వేదిక మీద ప్రతిష్టించారు. తెల్లవారు జామున 4:30 గంటలకు ప్రాతః కాల ఆరాధనతో చర్చిలో క్రిస్మస్ వేడుకలకు శుభారంభం పలికారు. మాడరేటర్, ఇంచార్జి బిషప్ రైట్ రెవరెండ్ డా.రూబెన్ మార్క్ భక్తులకు దైవ వాక్యాన్ని వినిపించారు. భక్తులు అతి ముఖ్యమైనదిగా భావించే ప్రాతః కాల ఆరాధనలో పాల్గొన్నారు. హైదరాబాద్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. క్రిస్మస్ సందర్భంగా ఏసుక్రీస్తు జన్మవృత్తాంతాన్ని తెలియజేసేలా చర్చిలో ప్రధాన వేదిక ముందు సంప్రదాయ పద్ధతిలో పశువుల పాక ఏర్పాటుచేసి దానికి స్టార్ వేలాడ దీశారు. మరో పక్కన పెద్ద సైజు క్రిస్మస్ ట్రీని ఏర్పాటుచేసి దాన్ని బెల్స్, స్టార్స్, గ్రీటింగ్ కార్డ్స్ రంగురంగుల బాల్స్ తో అందంగా అలంకరించారు. సిలువ వద్ద భక్తులు కొబ్బరికాయలు కొట్టి కొవ్వొత్తులు వెలిగించారు. స్థానిక ప్రిసిబిటరీ ఇంచార్జి డా. శాంతయ్య, ట్రెజరర్ గంట సంపత్, గెలన్ తదితరులున్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్చి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. భక్తులు, పర్యాటకుల కోసం పెద్ద ఎత్తున ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.

భారీ పోలీసు బందోబస్తు...

చర్చిలో ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ప్రిసిబిటరీ ఇంచార్జి శాంతయ్య ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. కమిటీ బాధ్యులు సత్కరించారు. అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు, ఏఎస్పీ మహేందర్, డిఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్ పర్యవేక్షణలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూం ఏర్పాటు చేసి తప్పిపోయిన పిల్లలను తల్లి దండ్రులకు అప్పగించారు. జేబు దొంగలను పట్టుకున్నారు.

కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యేలు

చర్చి ఆవరణలో మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిలు వేర్వేరుగా కిస్మస్ కేక్ కట్ చేశారు. అంతకముందు చర్చిలో ప్రార్థనలు చేశారు. చర్చి గురువులు ప్రార్థన చేసి ఆశీర్వదించారు. కమిటీ బాధ్యులు సత్కరించారు.

యేసుక్రీస్తు ప్రేమ,త్యాగం గొప్పది

విశాలాంధ్ర, మంథని: యేసుక్రీస్తు ప్రేమ త్యాగం గొప్పదని ఆయన జన్మ పవిత్రమైనదని హైదరాబాద్ నుంచి వచ్చిన దైవజనులు శ్రీనివాస్ అన్నారు గురువారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన క్రిస్మస్ సందేశం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్నువలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ అనుసరించదగినవని ప్రపంచంలో శాంతిని స్థాపించాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీయోను క్వాయర్ వారు ఆలపించిన క్రిస్మస్ గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ తాత వేషంలో వచ్చిన శాంతా క్లాస్ క్రైస్తవులకు చాక్లెట్లు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సాహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ దూడ మహేష్, అజ్మీరా దయా రాజు, సంఘ పెద్దలు అంకరి కుమార్, ఎంకే జోసఫ్, చింతకుంట్ల ప్రేమ్ కుమార్, మంథని ప్రసాద్, అందే రమేష్, రామగిరి కుమార్, ఈర్ల సదానందం, మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదు ల వెంకన్న, ఎంపీడీసీఎల్ అడ్వైజర్ కాచే శశిభూషణ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, మంథని సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, సర్పంచులు జాడి రామస్వామి, ఆర్ల నాగరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర బ్యూరో నిర్మల్ జిల్లా : ఖానాపూర్ నియోజకవర్గం కడెం మండలం లింగాపూర్ గ్రామంలో క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి పాస్టర్ హానకు రాజ్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు ప్రతి ఒక్కరు ప్రేమ కరుణ శాంతి దయాగుణంతో ఇతరుల పట్ల మెలగాలని ప్రేమను పంచాలని క్రీస్తు సందేశాన్ని తెలియజేశారు ఈ ఆరాధన కార్యక్రమానికి నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్ కుమ్మరి రంజిత్ అలాగే అలాగే వార్డ్ మెంబర్స్ వివిధ పార్టీ నాయకులు విచ్చేశారు. నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ పాలకవర్గానికి చర్చి సభ్యులు సన్మానించారు గ్రామ సర్పంచ్ కేక్‌కట్‌చేసి చిన్నారులకు తినిపించారు. అదేవిధంగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, దూరి జాకబ్ ఆరెల్లి సురేష్ సుమన్ రాజన్న రాజమల్లు అరెల్లి వినయ్, నేదూరి రోహత్, జూనియర్ న్యాయవాదులు లలిత కుమారి, ఆకాష్ కార్ల మార్ఫ్ ఇతర సంఘ పెద్దలు పాల్గొన్నారు.

క్రిస్మస్ బోధనలు ప్రపంచానికి ఆదర్శం

విశాలాంధ్ర–నల్గొండ బ్యూరో: ఏసుక్రీస్తు బోధనలు ప్రేమ, శాంతి, త్యాగం, సేవా భావాన్ని స్ఫూరింపజేస్తా యని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్‌టవర్ వద్ద ఉన్న క్యూ.ఎస్.ఎస్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యేసుక్రీస్తు బోధనలు మానవ సేవ, క్షమాగుణం, దయను గుర్తుచేస్తాయని, క్రైస్తవ మిషనరీలు సేవా భావంతో సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం వంటి పథకాలు ప్రజల మన్ననలు పొందుతున్నాయని తెలిపారు.చర్చి ఫాదర్, క్రిస్టియన్ మత పెద్దలు, అధికారులు పాల్గొన్నారు. మంత్రి వెంట ఆర్డీవో వై. అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

గూడూరు మండలంలో...

విశాలాంధ్ర గూడూరు: గూడూరు మండలం కేంద్రంలో క్రిస్మస్ వేడుకల్లో కుదు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు పాల్గొని అందరి సమక్షంలో కేక్ కట్ చేశారు. సర్పంచ్ సునీత కొమ్మాలు మాట్లాడుతూ ఏసుక్రీస్తు శాంతికి ప్రతిరూపం ఎప్పటిలాగానే ఈ ఏడాది కూడా క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. పలు చర్చిల్లో క్రిస్మస్ ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో మొదలయ్యాయని ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని చర్చి పరిసర ప్రాంతమంతా పండుగ వాతావరణంతో కళకళలాడిందనీ సర్పంచ్ సునీత కొమ్మలు అన్నారు. క్రిస్టియన్స్ మత పెద్దలుసర్పంచ్ సునీత కొమ్మలను శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు,అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్,సింగదాల వీరస్వామి,మందుల శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇస్రో ఉపగ్రహ ప్రత్యక్ష ప్రయోగ వీక్షణ

విశాలాంధ్ర, జూబ్లీహిల్స్ : హైదరాబాద్, వనస్థలిపురంలోని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన 45 మంది విద్యార్థులు, భారతదేశపు మొదటి అతిభారీ వాణిజ్య సమాచార ఉపగ్రహమైన LVM3-M 6 బ్లూబర్డ్ ప్రయోగాన్ని , శ్రీహరికోటలోని ఇస్రోకు చెందిన ప్రతిష్ఠాత్మక సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో ప్రత్యక్షంగా ప్రయోగం అవుతుండగా వీక్షించారు. సాథీ ఆధ్వర్యంలో, హైదరాబాద్ సాథీ కేంద్రం , 9వ, 10వ తరగతులకు చెందిన 45 మంది విద్యార్థుల ఈ విద్యా పర్యటనను సౌకర్యవంతంగా నిర్వహించింది. సాథీ అనేది విద్యా మంత్రిత్వ శాఖ, ఐఐటీ కాన్పూర్ సహకారంతో ప్రారంభించిన కార్యక్రమం. ఇది విద్యార్థులకు పోటీ పరీక్షలు, ఇతర పరీక్షలకు సిద్ధం కావడానికి స్వయంగా నేర్చుకునే ఇంటరాక్టివ్ లెర్నింగ్, అంచనా వేదికను అందిస్తుంది. హైదరాబాద్‌లోని సాథీ కేంద్రం, తెలంగాణలో విద్యార్థులకు ఆఫ్‌లైన్ మద్దతు అందిస్తూ ఈ కార్యక్రమం ప్రయోజనాలు అందేలా సహాయం చేస్తోంది. అంతరిక్ష శాస్త్రం సాంకేతిక రంగంలో విద్యార్థులకు వాస్తవ అనుభవాన్ని అందించాలనే సాథీ నిబద్ధతలో ఈ పర్యటన ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. 6,100 కిలోగ్రాముల బరువున్న బ్లూబర్డ్ బ్లాక్–2 ఉపగ్రహాన్ని లో–ఎర్త్–ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టారు. ఇది LVM3 ద్వారా ప్రయోగించబడిన అత్యంత భారమైన పేలోడ్ , ప్రపంచవ్యాప్తంగా స్మార్ట్‌ఫోన్లకు నేరుగా హై–స్పీడ్ సెల్యులార్ బ్రాడ్‌బ్యాండ్ సేవలను అందించనుంది. ఈ మిషన్, న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్, అమెరికాకు చెందిన స్పేస్‌మొబైల్ మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంలో భాగంగా చేపట్టబడింది. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ అనేది ఇస్రో యొక్క వాణిజ్య విభాగం. ప్రయోగాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన అనంతరం విద్యార్థులు ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ విద్యా పర్యటన విజయవంతంగా పూర్తైన తరువాత, విద్యార్థులందరూ సాథీకి కృతజ్ఞతలు తెలిపారు. చాలా ఉత్సాహంగా ఉన్నాం, ఇది మా కోసం గొప్ప అనుభం, ఇక్కడ అనుభవం ద్వారా నేర్చుకున్నాం, అని విద్యార్థులు చెప్పారు. విద్యార్థులు అంతరిక్ష మ్యూజియాన్ని కూడా సందర్శించారు. అక్కడ శాస్త్రవేత్తలతో పరస్పర చర్య జరిపి, మ్యూజియంలో ఉన్న వివిధ చిన్న పరిమాణ ఉపగ్రహాలు రాకెట్ నమూనాల గురించి వివరాలు తెలుసుకున్నారు. అలాగే, ఇస్రో ప్రయాణం, పూర్తి చేసిన ప్రాజెక్టులు, కొనసాగుతున్న రాబోయే ప్రాజెక్టుల గురించి కూడా వారికి వివరించారు. ఈ సందర్భంగా సాథీ బృందం వ్యాఖ్యానిస్తూ: "నాణ్యమైన విద్యతో విద్యార్థులను శక్తివంతం చేయడం, లోపాలను పూడ్చడం, భవిష్యత్తులను నిర్మించడం. 'నేనూ చేయగలను!' అనే ఆత్మవిశ్వాసాన్ని రగిలిస్తూ ఉత్తమత సాధనలో యువతకు భాగస్వామి సాథీ."

యూడీఎఫ్ కన్వీనర్ ఆదూర్ ప్రకాశ్‌తో డా. వెంకటేష్ చౌహాన్ భేటీ

విశాలాంధ్ర, బషీర్ బాగ్: ఏఐసీసీ ఆదివాసి కాంగ్రెస్ కేరళ ఇన్‌చార్జ్ డాక్టర్ వెంకటేష్ చౌహాన్ మూదావత్ , కేరళ యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ యుడిఎఫ్) కన్వీనర్ ఆదూర్ ప్రకాశ్‌ను కేరళలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేరళతో పాటు దక్షిణ భారత రాష్ట్రాల్లో నివసిస్తున్న ఆదివాసీ–గిరిజన సమాజం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై విస్తృతంగా చర్చించారు. గిరిజన భూ హక్కుల ఉల్లంఘనలు, అడవులపై ఆధారపడి జీవించే కుటుంబాల జీవనోపాధి సమస్యలు, విద్య–వైద్య సదుపాయాల లోపం, సంక్షేమ పథకాలు అర్హులకు సక్రమంగా చేరకపోవడం, రాజకీయ ప్రాతినిధ్యం లోపించడం వంటి అంశాలు ఈ చర్చలో ప్రాధాన్యత పొందాయి. డాక్టర్ వెంకటేష్ చౌహాన్ మాట్లాడుతూ కేరళలో ఆదివాసి కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణాన్ని గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు కాగితాలకే పరిమితం కాకుండా భూమిపై అమలయ్యేలా రాజకీయ సంకల్పం అవసరమని ఆయన పేర్కొన్నారు.ఈ పోరాటంలో యూడీఎఫ్ తరఫున పూర్తి రాజకీయ మద్దతు తమకు ఉంటుంది" అని స్పష్టంగా తెలిపారు. అట్టడుగు వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణ విషయంలో యూడీఎఫ్ ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. ఆదివాసీ సమస్యలను సంక్షేమ పరమైన అంశాలుగా కాకుండా హక్కుల ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రాజేష్ నాయక్ పాల్గొన్నారు.

గ్రామాలు ప్రగతిపథంలో నడపాలి : ఏసీపీ కిరణ్ కుమార్

విశాలాంధ్ర, బషీర్ బాగ్ : గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు మిమ్మలను సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులుగా గెలిపించిన వారి నమ్మకాన్ని ఎప్పుడూ వమ్ము చేయకుండా గ్రామాలను ప్రగతి పథంలో నడిపించాలని ఏసిపి కిరణ్ కుమార్ అన్నారు. గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు గా పోటీ చేసిన, గెలిచిన విశ్వకర్మ అభ్యర్థులకు విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాధుల పుష్పగిరి ఆధ్వర్యంలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏసిపి కిరణ్ కుమార్ మాట్లాడుతూ విశ్వకర్మలు పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి రావాలని, రాజకీయ ప్రాతినిధ్యం లేకపోతే మనం మన వాటాను, హక్కుల్ని కోల్పోతామని అన్నారు. అనంతరం డా. హరికాంత్ ఆచారి, కంజర్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ రాజకీయంగా పట్టు సాధించకపోతే జాతి మరింత పతనమైపోయే ప్రమాదం ఉందని అన్నారు. విశ్వకర్మల్లో చైతన్యం వచ్చిందని, విశ్వకర్మలకు సముచిత ప్రాధాన్యం కల్పించకపోతే అన్ని పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని అన్నారు. సభ నిర్వాహకులు కూరెళ్ళ శివరామ్ మాట్లాడుతూ అభ్యర్థులందరికీ అభినందలు తెలియ జేశారు. ప్రతి ఒక్కరికి విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తోడుగా ఉంటుందని తెలిపారు.విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొండోజు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విశ్వకర్మలు వ ృత్తులుగా విడిపోవడంతో బలహీనపడుతున్నామని, విశ్వకర్మలంతా ఐక్యం కావాల్సిన సమయం ఆసన్నమైనది అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీరామోజు చంద్రమౌళి, గీత రాణి సుధాకర్, వెంకట రమణాచారి, సాయికృష్ణ, ప్రశాంత్‌చారి, మల్లచారి, సునంద శ్రీనివాస్, సంతోష్, శానగొండ మల్లికార్జున, రాజేష్ చారి, యన్మనగండ్ల రమేష్ చారి, ప్రభాకరాచారి, బీబీనగర్ అనురాధ, గంగ భవాని పాల్గొన్నారు.

వాజ్‌పేయి జయంతి

విశాలాంధ్ర–సూర్యాపేట బ్యూరో : సూర్యాపేట పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జుట్టుకొండ సత్యనారాయణ మాట్లాడుతూ వాజ్‌పేయి దేశ అభివృద్ధి, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చలమల్ల నర్సింహ, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎం.డి. అబిద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రిస్మస్

ప్రపంచ వ్యాప్తంగా వేడుకలు

వాటికన్: ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవ సోదరులు క్రిస్మస్ వేడుకలు ఆనందంగా జరుపుకున్నారు. క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని బుధవారం రాత్రి నుంచి అన్ని చర్చిలలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ పండుగ కోసం ప్రార్థనాలయాలను, తమ ఇళ్లను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించుకున్నారు. భారీ క్రిస్మస్ ట్రీలు ఏర్పాటు చేశారు. శాంటా తాతా అవతారంలో కొందరు వీధుల్లో తిరుగుతూ సందడి చేశారు. ఆటపాటలతో ఆహ్లాదకర వాతావరణంలో పండుగ జరుపుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా ఆనవాయితీ ప్రకారం వాటికన్‌లోని సెయింట్ పీటర్స్ బసీలియాలో మాస్ జరిగింది. బెతలెహాం నుంచి బీజింగ్ వరకు క్రైస్తవులు ఘనంగా వేడుకలు చేసుకున్నారు. పండుగ సీజన్ కావడంతో ఇతరులు సైతం సంబరాల్లో మమేకమై క్రిస్మస్ రోజును సరదాగా గడిపారు. ఇండోనేసియాలోని అరినా స్టేడియంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పాటల కచేరి విశేషంగా ఆకట్టుకుంది. నార్తెన్ ఐర్లాండ్‌లో చారిటీ ఈవెంట్ జరిగింది. జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో క్రిస్మల్ బెల్స్ మోగాయి. పెద్ద సంఖ్య భక్తులు అక్కడకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ కోసం బీజింగ్ పోలార్ బేర్ మాస్కాట్ ఆకట్టుకోగా... అర్జెంటైనాలోని బ్యూనో ఎయిర్స్‌లో అవసరార్థుల కోసం కార్మిక నాయకులు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. క్రీస్తు పుట్టిన బెతలెహంలోని వెస్ట్‌బ్యాంక్ నగరంలో సంప్రదాయం ప్రకారం ప్రార్థనలు ఆచరించారు. ఉక్రెయిన్‌లోని లీవ్ పట్టణంలో సైనికులు పరేడ్ నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా యుద్ధంలో దూరమైన తమ వారి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

పోప్ శాంతి సందేశం

పోప్ లియో 14... తన మొదటి క్రిస్మస్ ప్రసంగంలో ప్రపంచ శాంతికి సందేశమిచ్చారు. గజాలో పలస్తీనా ప్రజల దీన పరిస్థితిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తంచేశారు. వర్షం, గాలి, చలి నుంచి రక్షణ కోసం గత్యంతరం లేక వారంతా గుడారాల్లో నివసిస్తున్నారని పోప్ లియో అన్నారు. ఉక్రెయిన్‌లో తుపాకులు మూగబోవాలని ఆకాంక్షించారు.'నిరాయుధులు, బలహీనులు యుద్ధాల మధ్య చిక్కుకుపోయారు. తోడు-నీడ కోల్పోయారు. శిథిలాల మధ్యలో మానని గాయాలను భరిస్తున్నారు. బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు' అని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ప్రపంచ శరణార్థులు దుర్భర జీవితాలు గడుపుతున్నారన్నారు. ఇలాంటి అందరి గురించి ఆలోచించాలని, వారి పట్ల దయతో వ్యవహరించాలని ప్రపంచానికి పోప్ శాంతి సందేశమిచ్చారు. నిబద్ధతతో చర్చలు జరపడం ద్వారా శాంతియుత పరిష్కారం సాధ్యమన్నారు. నాలుగేళ్లుగా సాగుతున్న ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగిసిపోవాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. కాగా, వాటికన్‌లో క్రిస్మస్ మాస్‌కు ఆరువేల మందికిపైగా హాజరైనట్లు సమాచారం.

సీపీఐకి రూ.50 వేల విరాళం

పశ్చిమ గోదావరి జిల్లా సమితి నుంచి అందజేత

విశాలాంధ్ర-ఉండి: భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) పశ్చిమ గోదావరి జిల్లా సమితి నుంచి రూ.50,000 విరాళాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, పార్టీ జిల్లా ఇంఛార్జ్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.దుర్గాభవానికి పార్టీ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, నియోజకవర్గ ఏరియా కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు చేతుల మీదుగా అందజేశారు. ఉండిలో జరిగిన జిల్లా సమితి సర్వసభ్య సమావేశం సందర్భంగా ఈ విరాళం అందజేత జరిగింది. ఈ సందర్భంగా భీమారావు, వెంకట్రావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు చేసేది సీపీఐ అని అన్నారు. పార్టీ శతాబ్ది ఉత్సవాలు ఖమ్మంలో జరగనున్న నేపథ్యంలో రూ.50 వేలు విరాళాలు రావడం హర్షణీయమన్నారు. శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో పార్టీకి విరివిగా విరాళాలు ఇవ్వాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. వాడవాడలా, గ్రామ గ్రామాన శతాబ్ది ఉత్సవాల సూచికగా పార్టీ జెండాలను ఎగరవేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కర్రి సూరిబాబు, బొద్దాని నాగరాజు, నెక్కంటి క్రాంతి కుమార్, నాయుడు శాంతమూర్తి, మండల నాగేశ్వరరావు, చెల్లబోయిన రంగారావు తదితరులు పాల్గొన్నారు.

సైనికులు ఇన్‌స్టాగ్రామ్ వాడొచ్చు కానీ...

న్యూఢిల్లీ: సైనికులు సామాజిక మాధ్యమాలను వినియోగించడంపై కఠిన వైఖరి అవలంభిస్తూ వచ్చిన భారత రక్షణ శాఖ... తాజాగా ఈ నిబంధనలను కాస్త సడలించింది. జవాన్లు, సైనికాధికారులు ఇన్‌స్టాగ్రామ్‌ను వీక్షించేందుకు అనుమతి కల్పించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రక్షణ శాఖ వర్గాలను ఉటంకిస్తూ అనేక ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే ఇందుకు కొన్ని షరతులు కూడా విధించినట్లు సమాచారం. తాజా సవరణలకు సంబంధించి అన్ని సైనిక యూనిట్లకు ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ మార్గదర్శకాలు పంపించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. కేవలం సమాచారం తెలుసుకునేందుకు మాత్రమే సైనికులు ఇన్‌స్టాగ్రామ్‌ను ఉపయోగించాలని అందులో స్పష్టంగా వెల్లడించారు. పోస్టులు చేయడం, కామెంట్లు పెట్టడం, షేరింగ్, మెసేజ్‌లకు రియాక్ట్ అవడం వంటివి చేయకుండా కఠిన ఆంక్షలు అమలులో ఉంటాయని ఆ మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ఇవే నిబంధనలు ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్ వంటి ఇతర మాధ్యమాలకు కూడా ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఇక తమ ఖాతాల్లో తప్పుదోవ పట్టించే పోస్టులు, నకిలీ సమాచారం ఉన్నట్లయితే వాటిని తక్షణమే సీనియర్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆ మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. వీపీఎన్‌లు, నకిలీ వెబ్‌సైట్లు, వెబ్ ప్రాక్సీలు వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోను ఉపయోగించొద్దని సైనికులను మరోసారి హెచ్చరించారు. డిజిటల్ అవగాహన, దేశ భద్రత మధ్య సైనికులు సమతూకంగా ఉండాలని ఈ మార్గదర్శకాలతో గుర్తుచేశారు. అయితే సైనికులు వీటిని వినియోగించడంపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తుంటామని పేర్కొన్నారు. హనీట్రాప్, డబ్బు ఆశ జూపి సున్నితమైన సమాచారాన్ని దొంగలించడం వంటి ఘటనల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల వినియోగంపై భారత సైన్యం కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. 2020లో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సహా 89 మొబైల్ యాప్‌లపై సైన్యం నిషేధం విధించింది. అయితే ఆ తర్వాత ఇందులో కొన్ని సడలింపులు తీసుకొచ్చింది. ఫేస్‌బుక్, యూట్యూబ్, ఎక్స్, లింక్డ్ఇన్, టెలిగ్రామ్, వాట్సప్ వంటి వాటిని పాక్షికంగా వినియోగించేందుకు అనుమతి ఇచ్చింది.

గిగ్ వర్కర్ల దేశ వ్యాప్త సమ్మె

స్విగ్గీ, జొమాటో సేవలపై ప్రభావం

న్యూఢిల్లీ: ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్, ఇ-కామర్స్ విభాగాల్లో సేవలందిస్తున్న గిగ్ వర్కర్లు దేశ వ్యాప్తంగా సమ్మెకు దిగారు. వేతనాలు, పని పరిస్థితులు, ఉద్యోగ, సామాజిక భద్రత వంటి డిమాండ్లతో ఆందోళన చేపట్టారు. డిసెంబరు 25, 31 తేదీల్లో రెండు రోజుల పాటు సమ్మె చేపడుతున్నారు. దీంతో స్విగ్గీ, జొమాటో, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ సేవలపై దీని ప్రభావం కనిపిస్తోంది. ఈ మేరకు ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ యాప్ బేస్డ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్, తెలంగాణ గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్ పిలుపునిచ్చాయి. స్విగ్గీ, జొమాటో, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ఫుడ్ డెలివరీ, క్విక్‌కామర్స్, ఇ-కామర్స్ సేవల విభాగంలో పని చేస్తున్న వర్కర్లు ఈ సమ్మెలో పాల్గొనాలని యూనియన్లు కోరాయి. గిగ్ వర్కర్ల పరిస్థితి రోజురోజుకూ దారుణంగా తయారవుతోందని టీజీపీడబ్ల్యూయూ వ్యవస్థాపకుడు షేక్ సలావుద్దీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్కర్ల ఆదాయాలు పడిపోతున్నాయని, సామాజిక భద్రత ఉండడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయం, గౌరవం, జవాబుదారీతనం కోరుతూ ఈ సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. ఓవైపు గిగ్ వర్కర్ల శ్రమతో కంపెనీలు లాభాలు మూటగట్టుకుంటూ ఉంటే... ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషించడం సరికాదన్నారు. ప్రభుత్వం దీనిపై తక్షణమే స్పందించాలని, అలాగే 10 నిమిషాల్లో డెలివరీ మోడల్‌ను తక్షణమే విత్‌డ్రా చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొత్త లేబర్ కోడ్‌లలో కొన్ని నిబంధనలు పొందుపరిచిన వేళ డెలివరీ వర్కర్లు ఈ సమ్మెకు దిగారు. అగ్రిగేటర్లు తమ వార్షిక టర్నోవర్‌లో 1 నుంచి 2 శాతం (కార్మికులకు చెల్లించే మొత్తంలో 5 శాతం వరకు) సామాజిక భద్రత నిధికి కేటాయించడం తప్పనిసరి చేసింది. దీంతో పాటు వారికి ఆరోగ్య, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించింది. కొత్త లేబర్ కోడ్‌లలో నిబంధనలను తాము అమలు చేస్తామని స్విగ్గీ, జొమాటో పేర్కొన్నాయి. దీనివల్ల తమ వ్యాపారంపై గానీ, ఆర్థికంగా గానీ అంతగా ప్రభావం ఉండబోవని స్పష్టం చేశాయి. ఈ నేపథ్యంలో గిగ్ వర్కర్లు అనేక డిమాండ్లతో సమ్మెకు దిగడం గమనార్హం.

ఇది అన్యాయం, దురదృష్టకరం

సుప్రీం కోర్టు రివ్యూ అవసరం

'ఉన్నావో' తీర్పుపై సంతోశ్ కుమార్

న్యూఢిల్లీ: ఉన్నావో అత్యాచారం కేసులో దోషి, బీజేపీ మాజీ ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సెంగర్‌కు యావజ్జీవ శిక్ష నిలిపివేసి, బెయిల్ మంజూరు చేయడాన్ని సీపీఐ ఎంపీ పి.సంతోశ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. దిల్లీ హైకోర్టు తీర్పు దురదృష్టకం, అన్యాయం అని వ్యాఖ్యానించారు. ఈ తీర్పును రివ్యూ చేయాలని సుప్రీం కోర్టుకు విన్నవించారు. సంతోశ్ కుమార్ గురువారం మీడియాతో మాట్లాడుతూ దోషి కుల్దీప్ సింగ్ బెయిల్ పిటిషన్‌ను వ్యతిరేకించడంలో సీబీఐ ఆసక్తి కనబర్చలేదన్నారు. ఇలాంటి గూండాలను స్వేచ్ఛగా వదలకూడదని, సర్వోన్నత న్యాయస్థానం ఈ తీర్పును తప్పకుండా రివ్యూ చేస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. 'సమాజం చచ్చిపోలేదు. ఇది చావకూడదు. మనం పోరాడదాం. అన్ని చోట్ల అసంతృప్తి కనిపిస్తున్నది... వినిపిస్తున్నది' అని సంతోశ్ కుమార్ అన్నారు. అత్యాచార బాధితురాలి వెన్నులో వణుకు పుట్టించే తీర్పును దిల్లీ హైకోర్టు ఇచ్చిందని జమ్మూకశ్మీర్ మాజీ సీఎం, పీడీపీ అధినేత్రి మెహబూబా ముఫ్తీ వ్యాఖ్యానించారు. నిరసన తెలిపిన బాధితురాలిని బలవంతంగా వ్యాన్‌లోకి ఎక్కించిన వైనాన్ని ఆక్షేపించారు. కిరాతకమైన అత్యాచార కేసుల్లో ఉదారంగా వ్యవహరించడం బీజేపీ పాలనలో ఇదేమీ కొత్త కాదని వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే, దిల్లీ హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టులో సవాల్ చేయాలని కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) నిర్ణయించింది.

సుప్రీంలో పిటిషన్

ఉన్నావో కేసులో దోషి జీవితఖైదు శిక్షను రద్దు చేస్తూ దిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో గురువారం పిటిషన్ దాఖలైంది. హైకోర్టు పెద్ద తప్పు చేసిందని తమ ఫిర్యాదులో న్యాయవాదులు అంజలే పటేల్, పూజా శిల్పకర్ పేర్కొన్నారు. హేయమైన నేరాలకు పాల్పడిన సెంగర్ వంటి వారి శిక్షను నిలుపుదల చేయడం లేదా బెయిల్ మంజూరు చేయడం ఆమోదయోగ్యం కాదన్నారు. దోషి కర్కశత్వానికి తోడు కండబలం, ధన బలాన్ని, నేర ప్రవృత్తిని స్పష్టంచేసే ఆధారాలకు బదులు ప్రాసిక్యూషన్ వాదననే హైకోర్టు పరిగణనలోకి తీసుకున్నదని పేర్కొన్నారు. హైకోర్టు తీర్పును రద్దు చేయాలంటూ సర్వోన్నత న్యాయస్థానానికి విజ్ఞప్తిచేశారు.

దేశ మహనీయులను

కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసింది

ప్రేరణస్థల్ ప్రారంభ సభలో ప్రధాని మోదీ

లక్నో: దేశ మహనీయులను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. మాజీ ప్రధాని వాజ్‌పేయీ 101వ జయంతిని పురస్కరించుకొని లక్నోలో ప్రేరణాస్థల్‌ను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం అందించిన సుపరిపాలన వారసత్వం ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో కొత్త శిఖరాలకు చేరిందన్నారు. స్వాతంత్ర్యం తర్వాత కాంగ్రెస్ అనుసరించిన విధానాలపై ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ మహనీయులను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. స్వాతంత్ర్యం తర్వాత జరిగిన మంచి పనులన్నీ ఒకే కుటుంబానికి ఆపాదించారని విమర్శించారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేకాధికారాలు కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేసే అవకాశం ఎన్డీయే ప్రభుత్వానికి దక్కడం పట్ల బీజేపీ గర్వపడుతోందని తెలిపారు. అతల్‌జీ హయాంలోనే గ్రామగ్రామాన రోడ్ల నిర్మాణానికి బీజం పడిందని మోదీ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. 2000 ఏడాది నుంచి గ్రామీణ సడక్ యోజన ద్వారా గ్రామాల్లో 8 లక్షల కి.మీ మేర రోడ్ల నిర్మాణం జరిగాయని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలోనే దాదాపు 4 లక్షల కి.మీ మేర గ్రామాల్లో రోడ్ల నిర్మాణం జరిగిందని తెలిపారు. దేశంలో ఎక్స్‌ప్రెస్ వేల నిర్మాణం మరింత పుంజుకుందని, అటల్‌జీ హయాంలోనే దిల్లీలో మెట్రో ప్రారంభమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీతో పాటు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఉత్తర్‌ప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ప్రేరణస్థల్‌లో బీజేపీ దిగ్గజ నేతలైన శ్యామ్‌ప్రసాద్, దీన్‌దయాళ్, వాజ్‌పేయీల 65 అడుగుల ఎత్తయిన కాంస్య విగ్రహాలను మోదీ ఆవిష్కరించారు. ప్రేరణస్థల్ 65 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. సుమారు 230 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేశారు. ఇక్కడ తామర పువ్వు ఆకారంలో 98వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక మ్యూజియంను ఏర్పాటు చేశారు. రాష్ట్రీయ ప్రేరణ స్థల్, నాయకత్వ విలువలు, జాతీయ సేవ, సాంస్కృతిక చైతన్యంతో పాటు స్ఫూర్తిని ప్రోత్సహించే ఒక శాశ్వత జాతీయ ఆస్తిగా ప్రజలు పరిగణిస్తారని అధికారులు పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో శ్యామాప్రసాద్, దీన్‌దయాళ్, వాజ్‌పేయీల సహకారాన్ని అన్వేషించడానికి ప్రేరణస్థల్ సందర్శకులకు అవకాశం కల్పిస్తుందని చెప్పారు.

డ్రగ్స్‌కు బానిసై సరిహద్దు దాటి... పాక్‌లో అరెస్ట్

చండీగఢ్: డ్రగ్స్‌కు బానిసైన వ్యక్తి సరిహద్దు దాటాడు. పాకిస్థాన్ రేంజర్లు అతడ్ని అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో తమ కుమారుడి విడుదలకు సహాయం చేయాలని అతడి కుటుంబం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. పంజాబ్‌లోని జలంధర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భోయ్‌పూర్ గ్రామానికి చెందిన శరణ్‌జిత్ సింగ్ పదేళ్లుగా రెజ్లర్‌గా ఉన్నాడు. అయితే 2024 నుంచి మాదకద్రవ్యాలకు బానిస అయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు, ఇతరులతో తరచుగా గొడవ పడేవారు. కాగా నవంబరు 2న సాయంత్రం వేళ శరణ్‌జిత్ సింగ్ ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అయితే పాకిస్థాన్ సరిహద్దు నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖేమ్కరన్ వద్ద స్నేహితుడు మన్దీప్ అతడిని వదిలి వెళ్లాడు.

శరణ్‌జిత్ ఇంటికి తిరిగి రావకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందారు. స్నేహితుడు మన్దీప్‌ను ఆరా తీయగా చాలా రోజులు అతడు అబద్ధం చెప్పాడు. ఈ నేపథ్యంలో నవంబరు 7న మిస్సింగ్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) శరణ్‌జిత్ గురించి పాకిస్థాన్‌ను సమాచారం కోరింది. అతడు సరిహద్దు దాటడంతో పాక్ రేంజర్లు అరెస్ట్ చేసినట్లు తెలిసింది. నవంబరు 21న శరణ్‌జిత్ చేతికి సంకెళ్లు వేసిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఇది తెలుసుకుని అతడి కుటుంబం షాక్ అయ్యింది. తమ కుమారుడిని విడిపించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. అయితే ఒక ఘర్షణకు సంబంధించి శరణ్‌జిత్‌పై తొలి కేసు నమోదయినట్లు పోలీసు అధికారి తెలిపారు. అరెస్టయిన అతడు అక్టోబరు 17న జైలు నుంచి విడుదలైనట్లు వెల్లడించారు.

విశాలాంధ్ర జాతీయ దినపత్రిక

సీనియర్ జర్నలిస్టులు, ట్రైనీ సబ్ ఎడిటర్లు కావలెను

74 సంవత్సరాల చరిత్ర కలిగిన విశాలాంధ్ర జాతీయ దినపత్రికలో పని చేయడానికి సీనియర్ జర్నలిస్టులు, ట్రైనీ సబ్ ఎడిటర్లు కావాలి.

సీనియర్ జర్నలిస్టులు

సీనియర్ జర్నలిస్టులకు అనుభవానికి తగిన వేతనం ఇవ్వబడును. ఆసక్తిగలవారు నేరుగా విశాలాంధ్ర ప్రధాన కార్యాలయం, చంద్రం బిల్డింగ్స్, విజయవాడలో 2025 డిసెంబరు 27వ తేదీ ఉదయం 10 గంటలకు హాజరుకావలెను. వారికి రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఉంటుంది.

ట్రైనీ సబ్ ఎడిటర్లు

అర్హతలు : తెలుగులో రాయగల నేర్పు, ఆంగ్లభాషపై అవగాహన కలిగి ఉండాలి. లోకజ్ఞానం, వర్తమాన వ్యవహారాలపై పట్టు, ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలన్న తపన, పాత్రికేయ రంగం పట్ల ఆసక్తి కలిగి ఉండాలి. జనవరి 1, 2026 నాటికి 30 ఏళ్ళ వయసు మించనివారై, డిగ్రీ ఉత్తీర్ణత కలిగిన వారై ఉండాలి.

ట్రైనీ సబ్‌ఎడిటర్లకు శిక్షణకాలంలో మొదటి సంవత్సరం రూ. 14,000, ఆ తర్వాత ప్రొబేషన్ పీరియడ్‌లో రూ. 15,000 చొప్పన నెలవారీ భృతి ఇవ్వబడును. అనంతరం ప్రతిభ ఆధారంగా వేతనం నిర్ణయించబడును. దరఖాస్తును e-mail : editorvisalaandhra2026@gmail.com మెయిల్‌కు, లేదా ఈ క్రింది చిరునామాకు ఫొటోతో సహా పంపించవలెను.

చిరునామా : ఎడిటర్, విశాలాంధ్ర జాతీయ దినపత్రిక, చంద్రం బిల్డింగ్స్, చంద్ర రాజేశ్వరరావు రోడ్డు, చుట్టుగుంట, విజయవాడ - 520004, వివరాలకు ఫోన్ నెంబర్ : 9590952106, 7997014006

e-mail : editorvisalaandhra2026@gmail.com

Printed & published by Edupuganti Nageswara Rao on behalf of Visalaandhra Vignana Samithi, Printed at Visalaandhra Press, Chandram Buildings, Machavaram, Vijayawada, Andhra Pradesh. Published at Visalaandhra Vignana Samithi, 33-22-2, Visalaandhra Road, Chuttugunta, Vijayawada - 520004, Andhra Pradesh. EDITOR : R.V. RAMARAO. RNI No.148108 (TEL TEL/2017/75553), Phones : Editorial :2430220, Manager : 2431301, Fax No. 0866 2431780, E-Mail : ap.visalaandhra@gmail.com.

ఎన్నికల మేనిఫెస్టో మాట నిలబెట్టుకున్న సర్పంచ్ హీరాలాల్

ముఖ్య అతిథులుగా సీఐ సాగర్,ఎస్సై గోపి

విశాలాంధ్ర -కారేపల్లి : మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామ పంచాయతీలో క్రిస్మస్ పండుగ సందగా క్రిస్టియన్ మహిళలకు రాందాస్అన్న చీరల కానుక పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామ సర్పంచ్ భానోత్ హిరాలాల్ అధ్యక్షతన క్రిస్టియన్ మహిళలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కారేపల్లి సిఐ నూనావత్ సాగర్,ఎస్ ఐ బైరు గోపీలు పాల్గొన్నారు. ఈ సందతరేగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రముఖులు మాట్లాడుతూ గ్రామ ప్రజలను క్రిస్మస్ శు భాకాంక్షలు తెలుపుతూ క్రిస్మస్ పండుగ యొక్క విశిష్టతను తెలియజేశారు. గ్రామ సర్పంచ్ హిరాలాల్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో క్రిస్టియన్ మహిళలకు చీరల పంపిణీ చేస్తానని మాట ఇచ్చానని ఇచ్చిన మాట ప్రకారం హామీని నెరవేర్చానని అలాగే నేను మాటల మనిషి కాదని చేతల మనిషిని భవిష్యత్తులో ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ నెరవేరుస్తానని గ్రామ అభివృద్ధికి నాసహాయ సహకారాలను అందించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అలాగే గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమ అనంతరం పాస్టర్ చే ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలను నిర్వహించి లబ్ధిదారులకు చీరల పంపిణీ మరియుక్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ బిక్కులాల్,వార్డు మెంబర్లు,గ్రామపంచాయతీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ భీముడు,బానోత్ రాంచందర్, గుగులోత్ భగవాన్దాస్, భుక్య సక్రియ,గూగులోత్ బాబు,ధర్మ,రాంబాబు, గుగులోత్ నాగవేణి, మోతిలాల్, నాగేష్, దిలీప్, జరపల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజు రవిచంద్రకు ఘన సన్మానం

విశాలాంధ్ర -ఖమ్మం : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను అయ్యగారి పల్లి ప్రముఖులు ఘనంగా సత్కరించారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం అయ్యగారి పల్లి గ్రామ పంచాయతీకి కొత్తగా ఎన్నికైన సర్పంచ్ మలిశెట్టి శోభన్,ఉప సర్పంచ్ కొణతం జ్యోతి వెంకన్న తదితర ప్రముఖులు గురువారం ఎంపీ రవిచంద్రను బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందతరేగా వారు మాజీ సర్పంచ్ మామిడి శోభన్ బాబు,కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్,మాజీ ఎంపీటీసీ మాలోత్ మంగ్యానాయక్, మున్నూరు కాపు సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు మలిశెట్టి రవి తదితరులతో కలిసి ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు. ఎంపీ రవిచంద్రను కలిసిన ప్రముఖులలో వార్డ్ మెంబర్స్ మామిడి కిరణ్,బానోతు సంజీవ, స్వరూప, మాలోతు జ్యోతి, భద్రు,నూనావత్ యాకూబ్ లతో పాటు బొల్లు సంపత్,మలిశెట్టి శివరాజ్, మామిడి విష్ణుమద్దికుంట్ల సుమన్,గుండ్లశరత్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర అయ్యగారి పల్లి గ్రామ పంచాయతీకి నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు శాలువాలు కప్పి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

జియాన్ చర్చిలో అంబరాన్నంటిన క్రిస్మస్ సంబరాలు

విశాలాంధ్ర ప్రతినిధి - మంచిర్యాల జిల్లా/ రామకృష్ణాపూర్: మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం క్యాతనపల్లి మునిసిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల జియాన్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. లోక రక్షకుడు యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో ఈ వేడుకల్లో పాల్గొన్నారు. చర్చ్ సెక్రటరీ దేవయ్య ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. చర్చిని రంగురంగుల విద్యుత్ దీపాలు, నక్షత్రాలతో అందంగా అలంకరించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో చర్చికి చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చ్ పాస్టర్ రవి రఘు యేలు విశ్వాసులకు దైవ సందేశాన్ని అందిం చారు. యేసుక్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, శాంతి మార్గం లో ప్రతి ఒక్కరూ నడవాలని ఆయన ఆకాంక్షిం చారు. మానవాళి రక్షణ కోసం ధరణికి దిగివచ్చిన దేవుని కృప అందరిపై ఉండాలని ప్రార్థించారు. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృ తిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్ష ణగా నిలిచాయి. చర్చియువతీ యువకులు, చిన్నారులు ఆలపించిన ప్రత్యేకమైన కీర్తనలు భక్తులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. అలాగే యేసుక్రీస్తు జీవిత చరిత్ర ను ప్రతిబింబించేలా ప్రదర్శించిన నాటిక, చిన్న పిల్లల నృత్య ప్రదర్శనలు అందరినీ ఎంతగానో అలరించాయి. వేడుకల అనంతరం చర్చి ప్రాంగణంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్య క్రమంలో చర్చ్ వైస్ ప్రెసిడెంట్ భాస్కర్, కోశాధికారి మిట్టపల్లి సంతోష్ కుమార్, కమిటీ సభ్యులు రసపల్లి కరుణాకర్, గోద దావీదు, ఊట్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న సర్పంచ్

విశాలాంధ్ర- మంథని: రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ రాంనగర్ చర్చిలో గురువారం క్రిస్మస్ వేడుకలకు ఘనంగా జరిగాయి. సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు పాల్గొని, కేక్ కట్ చేశారు. కల్వరి సువార్త సంఘం చర్చిలో పాస్టర్ రవి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, వార్డు సభ్యులు పున్నం మనితేజ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చర్చ్ మెంబర్లు జి ప్రభాకర్, అట్టే జోసెఫ్, కొండ్ర నవీన్, సదానందం తదితరులు పాల్గొన్నారు. 8 వ కాలనీలో రియర్ సభ్యులు స్థానిక లద్నాపూర్ ఫ్లాట్స్ నివాసి ఎక్కడి స్వరూప నరసయ్యలు చర్చిలో ప్రార్థనలు చేశారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు వార్డు సభ్యులు లు బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మణి తేజ లను ఘనంగా సన్మానించారు.

ప్రజల సౌకర్యార్థం రోడ్ల ఏర్పాటుకు చర్యలు

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భశాఖ మంత్రి గడ్డం వివేకానంద

విశాలాంధ్ర ప్రతినిధి - మంచిర్యాల జిల్లా : ప్రజల సౌకర్యార్థం చెన్నూరు నియోజకవర్గంలో అంతర్గత రహదారుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి పట్టణం దీపక్ నగర్ వార్డులో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యార్థం రహదారులు, అంతర్గత రహదారులు మురుగు కాలువల నిర్మాణం చేపట్టి దాదాపు 70 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా మందమర్రి పట్టణంలోని దీపక్ నగర్ లో 12 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. మందమర్రి మున్సిపల్ పరిధిలో రోడ్లు, మురుగు కాలువలు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు కొరకు 18 కోట్ల రూపాయలు మంజూరు చేసి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. స్మశాన వాటిక కొరకు సాంకేతిక అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, అంబేద్కర్ భవన్ నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి గ్రామంలో సోలార్ లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, అమృత్ పథకం లో భాగంగా చెన్నూర్, క్యాతనపల్లి, మందమర్రి మున్సిపాలిటీలలో 100 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, ప్రతి ఇంటికి నిరంతరాయంగా త్రాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు రెండు పడక గదుల ఇండ్లు కేటాయించడం జరిగిందని, అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, మొదటి విడతలో ఇండ్లు రానివారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, మరో విడతలో అర్హులకు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మందమర్రిలో బస్సు సౌకర్యంపై సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. మందమర్రిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, సి ఎస్ ఆర్, డి ఎం ఎఫ్ టి నిధుల ద్వారా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలి పారు. ప్రతి గ్రామంలో సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని, అమృత్ పథకం కింద ప్రతి ఇంటికి త్రాగునీటిని అందిం చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలోరహదా రులు, మురుగుకాలువలు, సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసి ప్రతిగ్రామా న్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

బార్ కౌన్సిల్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలిపించాలని అడ్వకేట్ భాస్కర్ విజ్ఞప్తి

విశాలాంధ్ర - కొత్తగూడెం : రాష్ట్రంలో పనిచేస్తున్న 50 వేల మంది న్యాయవాదుల కోసం రక్షణ చట్టం అమలు చేయాలని సీనియర్ అడ్వకేట్ తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యునిగా పోటీలో ఉన్న రాపోలు భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన జిల్లా కోర్టులో న్యాయవాదులతో సమావేశమై ప్రెస్ మీట్ నిర్వహించారు. కరోనా సమయాలో న్యాయవాదులకు అత్యవసర సరుకులు, బాధితులకు తగిన ఆర్థిక సహాయం కోసం పిల్ వేసి 30 కోట్ల విలువ చేసే నిత్యవసరాలు పంపిణీ అయ్యేలా కృషి చేశామన్నారు. పిల్ వేదన నెం 89/2020 ఆనాడు వేశామని ఈ సందతరేగా మీడియాతో చెప్పారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరగాల్సిన కౌన్సిల్ ఎన్నికలు గత ఏడున్నర సంవత్సరాలుగా జరగకపోవడం విచారకరమన్నారు. 2026 జనవరి 31 లోగా ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశాలతో గత్యంతరంలేక ఎన్నికలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. 25 మంది కౌన్సిల్ సభ్యులు, అందులో నుండి చైర్మన్ ఎన్నుకున్నట్లయితే న్యాయవాదుల సంక్షేమం కోసం దోహదపడుతుందన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న న్యాయవాదులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో అడ్వకేట్లకు రూ. 25 కోట్లు ఇప్పించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలోని జూనియర్ న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారి సంక్షేమం, ఆర్థిక భద్రత కోసం నెలకు రూ. 5 నుండి రూ.10 వేల వరకు స్టైఫెండ్ ఇవ్వాలన్నారు. తనను గెలిపిస్తే దీనికోసం కృషి చేసి ఇప్పిస్తానన్నారు. జూనియర్ న్యాయవాదుల నైపుణ్యాభివృద్ధి కోసం తాను హైదరాబాద్లో సొంత నిధులతో లీగల్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి నిరంతర శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తానన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి, కొత్త చట్టాలు, చట్ట సవరణలు, ముఖ్యమైన కోర్టు తీర్పులపై ప్రముఖ న్యాయవాదులు న్యాయమూర్తులతో సెమినార్లు అన్ని జిల్లాల కోర్టు సముదాయాల్లో నిర్వహించెందుకు కృషి చేస్తానని అడ్వకేట్ భాస్కర్ భరోసానిచ్చారు. న్యాయవాదుల సంక్షేమం, ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్య బీమా పరిమితిని రూ. 2 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచాలని ఈ సందతరేగా ఆయన డిమాండ్ చేశారు. ఇండ్లు లేదా స్థలాలు లేని ఆర్థికంగా వెనుకబడిన న్యాయవాదులకు ఇళ్లు, స్థలాలు ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేసారు. బార్ కౌన్సిల్ పరిపాలన పారదర్శకత కోసం ప్రతి 6 నెలలకు ఒకసారి ఆదాయ, వ్యయాలపై శ్వేతపత్రం విడుదల చేయడానికి కృషి చేస్తానన్నారు. 2019 నుండి నమోదు అయిన న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు, అడ్వకేట్ వెలోర్ ఫండ్ రాని న్యాయవాదులు కూడా స్టాండింగ్ నిబంధన లేకుండా తగిన ఫీజుతో లబ్ధి పొందేలా కృషి చేస్తానన్నారు. 41ఏ లేదా బీ ఎన్ఎస్ఎస్ 35 యొక్క దుర్వినియోగం నియంత్రించేందుకు కృషి చేస్తానని కూడా ఆయన హామీ ఇచ్చారు. నోటరీ నోటిఫికేషన్ విడుదల, నోటరీ అపాయింట్ మెంట్ కోసం కృషి చేస్తానని చెప్పారు. 60 ఏళ్ళు దాటిన సీనియర్ అడ్వకేట్ కు పెన్షన్ లేదా రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని, న్యాయవాదులందరికీ మరణానంతరం రూ. 20 లక్షలకు పెంపుతోపాటు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో న్యాయవాదులకు ఇచ్చిన హామీలను త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఇంటి నెంబర్లు కోసం డబ్బులు డిమాండ్ చేస్తున్నారు

తుమ్మల యుగంధర్‌తో బాధితుల గోడు

విశాలాంధ్ర -ఖమ్మం : మాకు స్థలాలు చూపించారు....పట్టాలు ఇచ్చారు.... ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఇంటి నెంబర్లు మాత్రం కేటాయించడం లేదు, డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. అంటూ పువ్వాడ ఉదయ్ నగర్ కాలని బాధితులు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు , యువ నేత తుమ్మల యుగంధర్ ను కలిసి, తమ గోడు వెల బుచ్చుకున్నారు. ఈ సందతరేగా వీరనారి మహిళల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి మాట్లాడుతూ 2004 , 2009 లో పువ్వాడ ఉదయ్ కాలని లో పేదలకు , ప్రభుత్వ భూమిగా గుర్తించి192 సర్వే లో ఇళ్ల స్థలాలు వాటితో పాటు పట్టాలు కూడా కేటాయించారని తెలిపారు. 58 జీ వో కింద క్రమ బద్ధకరించారని , ఈ నిరుపేద లు ఇళ్లు నిర్మించు కోవడం తో పాటు నివసించడం ప్రారంభించారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇంటి నెంబర్లకు గాను పలు దఫాలుగా పంచాయితీ కార్య దర్శి కి దరఖాస్తులు చేసు కొన్నా ఫలితం కన్పించ లేదు. కార్య దర్శి డబ్బులు డిమాండ్ చేయడం , నిరుపేదల దగ్గర డబ్బులు లేకపోవడం మూలాన ఇప్పటి వరకూ ఇంటి నెంబరు రాలేదని వివరించారు. పేదలము మేమూ డబ్బులు చెల్లించ లేము అని చెప్పినా, వినకుండా ఇప్పటి వరకూ ఇంటి నెంబర్లు కేటాయించ లేదని చెప్పారు. ఖమ్మం నగరం లో నివాసం ఉంటున్న రత్న కుమారి అనే మహిళ పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీలో సర్పంచ్, కార్య దర్శి అండ దండలతో 192 సర్వే నెంబర్ లోగల ప్రభుత్వానికి చెందిన 300 గజాల స్థలాన్ని ఆక్రమించుకున్నదని భూక్యా ఉపేంద్ర బాయి ఆరోపించారు. పైగా ఆ ఖాళీ స్థలానికి (ఎటు వంటి నిర్మాణం జరుగక పోయిన) ఇంటి నెంబర్ 4బి 155 ను (అసెస్ మెంట్ నెంబర్ 601) ఈ సంవత్సరం (2025) సెప్టెంబర్ 4 వ తేదీన మంజూరు చేశారని విమర్శించారు. కావునా దయతలచి ఈ విషయం లో తగిన న్యాయం చేకూర్చాలని కోరారు. సదరు మహిళ ఈ నిరుపేద లబ్ధిదారులకు ఈ స్థలం తనదేనంటూ నోటీసులు పంపుతూ భ్రాంతులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమెపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు . అదేవిధంగా సర్పంచ్, కార్య దర్శి ల పై చర్యలు తీసుకొనే అంశంలో ప్రభుత్వం కు నివేదించాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే కబ్జా అయిన ఆ స్థలాన్ని ప్రభుత్వం స్వాధీన పరుచుకునేలా చూడాలని , అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని కోరారు.

ఈ కార్యక్రమం లో బాధితులు జోగు భాగ్యమ్మ , బత్తుల సుభద్ర , ఓర్సు రంగమ్మ , కాస బోయిన అలి వేలు మంగమ్మ , బత్తుల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

సర్వ మానవాళి కోసమే ఏసుక్రీస్తు జననం

ఏజీ సీఎం చర్చిలో గాండ్ క్రిస్మస్ వేడుకలు

ప్రేమ శాంతియే ఏసుక్రీస్తు బోధనల సారాంశం..

పాస్టర్ ఎం ఏలియా

విశాలాంధ్ర- కారేపల్లి : సర్వ మానవాళి కోసం జన్మించిన ఏసుక్రీస్తు ప్రపంచానికి చెప్పిన వాక్యం సజీవమైనదని ప్రముఖ వ్యాకోపదేశకులు ఏజీ సీఎం వైస్ ప్రెసిడెంట్ ఎం ఏలియా అన్నారు. గురువారం సింగరేణి మండల పరిధిలోని మాదారం ఏజీ సీఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలు నిర్వాహకులు ఎం ఏలియా పర్యవేక్షణలో కేక్ కట్ చేసి క్రీస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ను స్థానిక విలేకరులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్ ఎం ఏలియా మాట్లాడుతూ నూతన సంవత్సరంలో జనులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రభు యేసు ప్రవచనాలు నేటి మానవాళికి మార్గదర్శకులుగా నిలుస్తున్నాయన్నారు. ప్రేమ దయ కరుణతోప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని సార్థకం చేసుకోవాలని కోరారు. దేవుడుపై ప్రేమ నమ్మకం కలిగి ఉండాలని,దేవుని వాక్యం సజీవమైనదని,దేవుని మాటలే బైబిల్ లో రాసిన వచనాల వలే ప్రజలకు చేరుతాయన్నారు. ప్రజల మాటల్లో ఆదరణ ఉండదని దేవుని మాటలు వినడం వలన అది మన మనసు లోతుల్లోకి వెళ్లి పరిశీలనా, పరిశోధన చేసి సత్యశీలున్ని చేస్తుందన్నారు. మంచి మాటలు వినకుండా దుష్టుడు నిరంతరం అడ్డుపడుతూనే ఉంటాడని ఏసుక్రీస్తు నమ్ముకున్న వారు ఆ దుష్టుడికి సైతం లొంగకుండా సద్గుణాలు కలిగి ఉంటారన్నారు. ఏసుక్రీస్తు జన్మ కేవలం ఒక్క మతానికి సంబంధించింది కాదని, యావత్ విశ్వానికి ఏసుక్రీస్తు జననం ఆదర్శంగా ఉంటుందన్నారు. ఈ విశ్వాన్ని రక్షించేందుకు రక్షకుడిగా ఏసుక్రీస్తు జన్మించాడన్నారు.

ప్రజలందరూ ఏసుక్రీస్తు పట్ల నమ్మకంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఈసాల సత్యపాల్ జాన్ వెల్స్లి ఏ సైమన్ బి సైమన్ ఐజాక్ జమ్మి కొత్త తండా గ్రామ సర్పంచ్ ధారావత్ మంగీలాల్,టి రాంబాబు,కాసాని లక్ష్మీ నారాయణచారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర -సత్తుపల్లి : సత్తుపల్లి పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ రాగమయి దయానంద్ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు . రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ నియోజక వర్గ క్రైస్తవ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటుగా క్యాంపు కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. బి వెంగలరావు నగర్ చర్చ్ లో క్రిస్మస్ వేడుకలో మరియు ప్రార్థన లో దయానంద్ పాల్గొన్నారు . అదేవిధంగా సిద్ధారం రోడ్డు లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్ చర్చిలో జరిగిన ప్రార్థన లో కూడా పాల్గొన్నారు.

ఎన్నికల హామీలమేరకు సొంత ఖర్చులతో రోడ్డు నిర్మాణం

మాట నిలుపుకున్న రఘునాథ పాలెం సర్పంచ్ రాణి, ఉప సర్పంచ్ కొప్పు క్రాంతి

విశాలాంధ్ర, కరకగూడెం : ఇటీవలే జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తమను గెలిపిస్తే సొంత ఖర్చులతో రోడ్డు నిర్మిస్తామని రఘునాథ పాలెం సర్పంచ్, ఉప సర్పంచ్ లు ఇచ్చి ఇచ్చిన హామీ ప్రకారం నేడు రోడ్డు పనులు నిర్వహిస్తున్నారు. మాట నిలుపుకున్న ప్రజాప్రతినిధులను గ్రామస్తులు అభినందిస్తున్నారు. కరకగూడెం మండల పరిధిలో గల రఘునాథ పాలెం పంచాయతీ కి చెందిన సర్పంచ్ పోలెబోయిన రాణి, ఉప సర్పంచ్ కొప్పు క్రాంతి లు ఎన్నికల్లో ఇచ్చిన హామీల నేపథ్యంలో సొంత ఖర్చులతో వెంకట్రాంపురం నుండి పద్మాపురం వెళ్లే రహదారి పూన:నిర్మాణం కోసం శ్రీకారం చుట్టారు. పంచాయతీ నిధుల కోసం ఎదురు చూడకుండా సుమారుగా 2 కిలోమీటర్లు మేరకు రహదారి తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నారు. ఈ కార్యంతో గ్రామస్తులు సర్పంచ్ పోలేబోయిన రాణి, కొప్పు క్రాంతి ల నిజాయితీని కొని ఆడుతున్నారు. రాబోయే ఐదేళ్లలో కూడా ఇలాగే పారదర్శకంగా ప్రజల కోసం పనిచేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి.. ?

ముగ్గురు అరెస్టు..నగదు, బైక్‌ల స్వాధీనం

విశాలాంధ్ర- దమ్మపేట : మండల పరిధిలోని నాగుపల్లి గ్రామ శివారులో నిర్వహిస్తున్న ఒక పేకాట స్థావరంపై పోలీసులు పక్క సమాచారంతో దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా, పోలీసులను చూసి మరో నలుగురు పారిపోయారని పోలీసులు తెలిపారు. పట్టుబడిన వారి నుంచి రూ. 4,900 నగదు, రెండు ద్విచక్ర వాహనాలు, పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.రానున్న నూతన సంవత్సర వేడుకలు, సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని మండలంలో ఎక్కడైనా కోడి పందేలు, జూద శిబిరాలు నిర్వహిస్తే సహించేది లేదని ఎస్సై హెచ్చరించారు. ముఖ్యంగా పేకాట, కోడిపందాల వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గత మూడేళ్లలో జూదం కేసుల్లో పట్టుబడిన సుమారు 80 మందిపై ఇప్పటికే ముందస్తు బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. మండల ప్రజలు ఇలాంటి వ్యసనాలకు దూరంగా ఉండి, పోలీసులకు సహకరించాలని ఈ సందతరేగా కోరారు.

మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర- దమ్మపేట : మండల పరిధిలో క్రిస్టమస్ పర్వ దినం సందతరేగా గ్రామ గ్రామాన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొమ్ముగూడెం కాలనీ గ్రామం లో క్రిస్మస్ పర్వదిన వేడుకలు వైభ వంగా జరిగాయి. ఈ వేడుకల్లో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం, సర్పంచ్ సోయం సత్యవతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్థానిక చర్చిల్లో దైవసేవకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం అతిథులు కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందతరేగా సోయం వీరభద్రం మాట్లాడుతూ యేసు ప్రభువు చూపిన ప్రేమ, దయ, శాంతి మార్గాలు మానవాళికి ఆచరణీయమన్నారు. ప్రజల ఆశీస్సులతో సర్పంచ్‌గా గెలిచిన సత్యవతి నేతృత్వంలో రాబోయే ఐదేళ్లలో పంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సోయం రాజుబాబు, వైస్ సర్పంచ్ బుద్దుల శ్రీను, వార్డు సభ్యులు సోయం మేరి, సత్యనారాయణ, కృష?, సుబ్బారావు, మల్లి కార్జునరావు, పాస్టర్లు ఆదినారాయణ, నరసింహారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో సిపిఎం నేతలు

విశాలాంధ్ర,బోనకల్ : మండల పరిధిలోని చొప్పకట్ల పాలెం గ్రామంలో క్రిస్మస్ పండు గ సందతరేగా సిపిఎం గ్రామ నాయకులు శుభాకాంక్షలు తెలి పారు. గురువారం ఉదయం సిపిఎం గ్రామ కన్వీనర్ చలమల అజెయ్ కుమార్ నాయకత్వంలో క్రిస్టియన్ సోదరులను కలిసి ఇటీవలి పంచాయతీ ఎన్నికల్లో దళితవాడలో ఉన్న 2,3 వార్డుల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సిపిఎం తరపున ఉప సర్పంచ్ గా గెలిచిన పల్లా కొండలరావుకు వార్డు లోని బూసి వినీత ఫోటోను బహికరించారు. గ్రామంలో అసంపూర్తిగా మిగిలిన అంబేద్కర్ విగ్రహం నిర్మాణం పూర్తి చేయాలని కోరగా ఆ బాధ్యత తీసుకుని రాజకీయాలకతీతంగా గ్రామస్థులందరి సహకారంతో పూర్తి చేయిస్తామని ఉప సర్పంచ్ పల్లా కొండల రావు హామీ ఇచ్చారు. బాలయేసు యూత్ కమిటీ వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూసి వెంకటేశ్వర్లు, మూడో వార్డు సభ్యులు, మాజీ ఉప సర్పంచ్ బోయినపల్లి పున్నయ్య, చలమల హరికిషన్ రావు, ఉన్నం వెంకటేశ్వర్లు, ఆదిమళ్ళ ప్రవీణ్, బూసి వినీత, శ్రీను, ధనమ్మ , దారెల్లి వెంకటేశ్వర్లు, బాలయేసు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు సిపిఐ శతవసంతోత్సవాలు

జనవరి 18 న జాతీయ స్థాయి ముగింపు ఉత్సవాలు :సాబీర్ పాషా



విశాలాంధ్ర - కొత్తగూడెం : భారత గడ్డపై సిపిఐకి వందేళ్లు నిండిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఉత్సావాలు నిర్వహిస్తు న్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా తెలిపారు. గురువారం అయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంతోపాటు, మండల, పట్టణ కేంద్రాల్లో పెద్దఎత్తుని ఉత్సావాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సావాల సందర్భంగా ర్యాలీలు, సదస్సులు, జెండావిష్కరణలు వుంటాయన్నారు. జిల్లా స్థాయిలో కొత్తగూడెం పట్టణంలో ఓల్డ్ డిపో సెంటర్ నుంచి పోస్టాఫీసు సెంటరు వరకు భారీ ర్యాలీ, రెడ్ షర్ట్ వాలంటీర్లతో కవాతు నిర్వహి స్తున్నట్లు సాబీర్ వివరించారు. ఉత్సావాల సందర్భంగా పార్టీ కార్యాలయాలను విద్యుత్ దీపాలు, పార్టీ తోరణాలతో సుందరంగా అలంకరించామన్నారు. జాతీయ స్థాయి ముగింపు ఉత్సావాలు ఖమ్మం నగరంలో జనవరి 18న పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు, ఐదు లక్షల మందితో భారీ బహిరంగసభ, పెద్దఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. మండల, పట్టణ కేంద్రాలతోపాటు గ్రామాలు, బస్తీల్లో జెండావిష్కరణలు జరపాలని, అమరవీరుల స్తూపాలను అలంకరించి ఉత్సా వాలు నిర్వహించి వారి త్యాగాలను స్మరించు కోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో కార్మికులు, రైతులు, ప్రజలను భాగస్వాములుగా చేయాలని కోరారు.